జనరాజకీయం కోసం...

రూ|| 10/-

# లోక్‌సత్తా టైమ్స్

సంపుటి-1 సంచిక - 7 పక్షపత్రిక ఏప్రిల్ 1-15, 2010



## ఎదిగే అవకాశం నా జన్మహక్కు
## చదువు నా ప్రాథమిక హక్కు



అరోరా కాలేజీ వార్షికోత్సవంలో విద్యార్థులనుద్దేశించి ప్రసంగిస్తున్న డా॥ జేపీ



డిఆర్‌కె కాలేజీ
విద్యార్థులు,
తల్లిదండ్రులతో
తన అనుభవాలను
పంచుకుంటున్న
డా॥ జేపీ



కూకట్‌పల్లి పరిసరాలను
పరిశీలిస్తున్న డా॥ జేపీ




పిఒడి సెంటర్‌లో సమస్యలను
అడిగి తెలుసుకుంటున్న డా॥ జేపీ

# విద్యాహక్కు చట్టం అమలులో పౌరసమాజం బాధ్యతను గుర్తించాలి

ఎంతో దూరదృష్టితో విజ్ఞులు రూపొందించిన గొప్ప చట్టాలు మనదేశంలో చాలానే వున్నాయి. కానీ దురదృష్టవశాత్తూ మనం అనుకోవడంలో ముందుంటాం, ఆచరించడంలో చాలా వెనుకబడివుంటాం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బీదరికం నిర్మూలన కోసం వేలాది కోట్ల రూపాయల్ని వెచ్చిస్తున్నాయి. ఫలితంగా వారు ప్రభుత్వంమీద ఆధారపడేవాళ్ళుగా మారిపోతున్నారు. అలాకాకుండా విద్యమీద ఖర్చుచేస్తే వారి సొంతకాళ్ళమీద వారు నిలబడగలుగుతారు. సమాజంలో హుందాగా జీవించగలుగుతారు. విద్య పూర్తిగా ప్రభుత్వం చేతిలోనే వుండిపోవడంవల్ల సరైన ఫలితాలు రావు. పౌరసమాజంలో పనిచేస్తున్న సంస్థలు, వ్యక్తులు, పారిశ్రామిక సంస్థలు, వాణిజ్యవర్గాలు కూడా విద్యారంగంలో భాగం తీసుకుంటే 21వ శతాబ్దంలో భారత్ కూడా సూపర్‌పవర్‌గా మారగలుగుతుంది.

**సంపాదకీయం**

విద్యాహక్కు చట్టాన్ని అమలుచేసేప్పుడు పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కల్పనను కూడా ప్రాథమ్యంగా తీసుకోవాలి. అనువైన సదుపాయాల్ని అందించగలిగితే మన పిల్లలు అంబరాన్నంటే ఫలితాలు చూపించగలుగుతారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కేవలం 50 కోట్ల రూపాయల ఖర్చుతో పాఠశాలల్లో మంచినీరు, మరుగుదొడ్ల సదుపాయాన్ని కల్పించలేకపోతోంది. వనరుల కేటాయింపు, సదుపాయాల కల్పనతోపాటు వాటిని సవ్యంగా వినియోగించేలా చేయడం మరింత ముఖ్యం.

విద్యాహక్కు చట్టం ద్వారా పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యను పెంచినంత మాత్రాన ప్రయోజనం వుండబోదు. జిల్లా, పట్టణాల స్థాయిలో ప్రత్యేక బోర్డులను ఏర్పాటు చేయడం ద్వారా బోధనా పద్ధతుల అమలుతీరును పరిశీలించడం, వాటిని మరింత మెరుగుపరచడం కోసం సంస్థాగత ఏర్పాట్లు తప్పనిసరి. పాఠశాలలకు ప్రోత్సాహకాలు ఇవ్వడం ద్వారా ఈ బోర్డులు పాఠశాలలమధ్య పోటీతత్వాన్ని పెంచుతాయి. బోర్డులో సగంమంది సభ్యులు విద్యారంగంలో నిపుణులు వుండాలి. పుట్టుకతో సంబంధం లేకుండా ప్రతిబిడ్డకూ తన కాళ్ళమీద తాను నిలబడేందుకు అవకాశాల్ని కల్పించినప్పుడే మనది నాగరిక, ఆధునిక సమాజం అని చెప్పుకోగలుగుతాము. ఓటుబ్యాంకు రాజకీయాలతో ప్రభుత్వాలు, రాజకీయపార్టీలు తమ ప్రాథమ్యాల్ని మర్చిపోయినట్లయితే జాతికి తీరని ద్రోహం చేసినవారమవుతాం. విద్యాహక్కు చట్టాన్ని అమలుపరచడంలో పార్టీలు, రాజకీయాలకు అతీతంగా జాతీయతా స్ఫూర్తితో వ్యవహరించాలి. ❑

## విలువలే జీవనసారం



చరిత్ర తొలినాళ్ల నుండి భారతదేశం తన నిరంతర శోధనను కొనసాగిస్తూనే ఉంది. లెక్కలేనన్ని శతాబ్దాలు ఆమె పోరాటంలో, విజయావజయాల వెలుగు నీడల్లో నిండి పోయాయి. బలీయమైన ఆటుపోట్లలో కూడా ఒకేరకంగా స్పందిస్తూ తన శోధనాదృక్పథాన్ని కోల్పోలేదు. తనకు తరతరాలుగా శక్తినిచ్చిన విలువలను మరచిపోలేదు.

– జవహర్‌లాల్ నెహ్రూ

## లోపలి పేజీల్లో...

చర్చకు నోచుకోని బడ్జెట్.................5
వరి రైతును ఆదుకోవాలి.................6
విదేశీ విశ్వవిద్యాలయాలు ప్రత్యామ్నాయం కాదు....................7
లోహియాకు నివాళి.......................9
మహిళా నిరక్షరాస్యత.................... 14
సర్వజన సత్తా నివేదిక.................... 16
సర్వజన సత్తా జిల్లాల సమాచారం....... 20
మహిళాసత్తా............................ 21
భారతదేశం లో వృత్తి విద్యా నిపుణులు.... 22
సమాచార హక్కు....................... 24
బాల కార్మికులు......................... 26
జేపీ స్పీచ్.............................. 28
లోక్‌సత్తా పార్టీ జిల్లాల సమాచారం....... 29

**విద్యకు మించిన శక్తివంతమైనదేది లేదు అందుకే విద్యావంతుడు అజేయుడు**

– మాక్సింగోర్కీ

## లోక్‌సత్తా టైమ్స్ - కొత్త రాజకీయ పక్షపత్రిక

ఏప్రిల్1-15, 2010 సంపుటి - 1 సంచిక - 7

ప్రధాన సంపాదకులు : డా॥ జయప్రకాష్ నారాయణ

సంపాదకవర్గం : జి. రాజారెడ్డి
సి.హెచ్. మాధవరావు
గరిమెళ్ళ నారాయణ
కె.వి. కుటుంబరావు

వర్కింగ్ ఎడిటర్ : కొంగర గంగాధర రావు

ప్రచురణ కర్త : డా॥ జయప్రకాష్ నారాయణ్
ఫౌండేషన్ ఫర్ డెమొక్రటిక్ రిఫార్మ్స్ తరఫున,
ఫ్లాట్ నం. బి 504, పాషాకోర్టు, సోమాజిగూడ, హైదరాబాద్ - 500 082

ముద్రణ : కళాజ్యోతి ప్రాసెస్ ప్రై. లి., 1-1-60/5, ఆర్‌టిసి క్రాస్‌రోడ్స్, హైదరాబాద్

**పోస్ట్ బాక్స్ నెంబర్ 100, హైదరాబాద్ - 500 004**


# మన రాజ్యాంగం

## విద్యాహక్కు

- 100 సంవత్సరాల క్రితం జాతీయోద్యమ నాయకుడు గోపాలకృష్ణగోఖలే భారతీయులందరికీ విద్యాహక్కు కల్పించమని నాటి ఇంపీరియల్ లెజిస్లేటివ్ అసెంబ్లీని కోరారు.
- భారతరాజ్యాంగం ఆదేశిక సూత్రాలలోని 41వ అధికరణం విద్యాహక్కు కల్పించాలని పేర్కొంది.
- 2002 సంవత్సరంలో విద్యను ప్రాథమిక హక్కు చేస్తూ 86వ రాజ్యాంగ సవరణను పార్లమెంటు ఆమోదించింది.
- 2009 ఆగస్టులో "The Right of Children to free and Compulsory Education Bill 2008" ను పార్లమెంటు ఆమోదించింది.
- 2010 ఏప్రిల్ 1 నుండి ఈ చట్టం అమలులోకి తెస్తున్నట్లు కేంద్రప్రభుత్వం ప్రకటించింది.
- కొత్తచట్టం ప్రకారం విధిగా పాఠశాలలకు హాజరుకావల్సిన 6-14 సంవత్సరాల వయస్సు పిల్లలు దేశంలో 22 కోట్ల మంది పిల్లలు వున్నారు. అందులో 7 కోట్ల మంది బడికి దూరంగా వున్నారు.
- విద్యాహక్కు చట్టం అమలుకు ప్రస్తుతం ఉన్న 50 లక్షల మంది టీచర్లు కాక మరో 5 లక్షల మంది ఉపాధ్యాయులు అవసరం అవుతారు.

**మీరూ రాయండి :** లోక్‌సత్తా టైమ్స్ మీ పత్రిక. పత్రికలో మీకు నచ్చినవీ, నచ్చనివీ, కోరుకుంటున్నవీ... ఏవైనా మాకు ప్రతినెలా 10వ, 25వ తేదీల్లోగా తెలియజేయండి. కొత్త రాజకీయానికి ప్రజల్ని కేంద్రబిందువుగా తీర్చిదిద్దేందుకు ఈ పత్రికను ఉపయోగించుకోండి.

**మంచితనమే హుందాతనానికి నిదర్శనం** - టెన్నిసన్

## రచనలు పంపండి

'లోక్‌సత్తా టైమ్స్' పక్షపత్రిక ఎటువంటి భావజాలంతో వెలువడుతుందో మీ అందరికీ తెలుసు, ఇందుకు అనుగుణమైన రచనల్ని ఎవరైనా నేరుగా పత్రిక చిరునామాకు పంపవచ్చు.


### లోక్‌సత్తా ప్రకటన రేట్లు

| | బ్లాక్ & వైట్ | కలర్ |
|---|---|---|
| 1/8 పేజీ (వి కార్డు) | రూ॥ 1000 | రూ॥ 1500 |
| 1/4 పేజీ | రూ॥ 2000 | రూ॥ 3000 |
| సగం పేజీ | రూ॥ 4000 | రూ॥ 6000 |
| పూర్తి పేజీ | రూ॥ 8000 | రూ॥ 12000 |
| సెంటర్ స్ప్రెడ్ | రూ॥ 12000 | రూ॥ 18000 |
| బ్యాక్‌పేజి | - | రూ॥ 20,000 |
| ఫ్రంట్ ఇన్‌సైడ్ | - | రూ॥ 15000 |
| బ్యాక్ ఇన్‌సైడ్ | - | రూ॥ 12000 |
| ఫ్రంట్‌పేజి 1/4 | - | రూ॥ 10,000 |

- ప్రకటన రుసుము Loksatta Times పేరిట హైదరాబాద్‌లో చెల్లుబాటు అయ్యే విధంగా చెక్/డిడి రూపంలో పంపగలరు.
- దయచేసి మీ ప్రకటనలు ప్రతినెలా 10వ, 25వ తేదీల్లోగా పంపించగలరు.
- ప్రకటన రుసుము ముందుగానే చెల్లించగలరు


### మీ ఫీడ్‌బ్యాక్ పంపవలసిన చిరునామా


ఎడిటర్, లోక్‌సత్తా టైమ్స్,
ఫ్లాట్ నం. బి 504, పాషాకోర్టు, సోమాజిగూడ,
హైదరాబాద్ - 500 082
ఫోన్: 040-2323 1818
loksattatimeslsp@gmail.com


### లోక్‌సత్తా టైమ్స్ చందా వివరాలు

జన రాజకీయ వాణి 'లోక్‌సత్తా టైమ్స్' పత్రిక చందాదారులుగా చేరండి... చేర్పించండి. లోక్‌సత్తా టైమ్స్ అభిమానులకు, పార్టీ సభ్యులకు ఎప్పటికప్పుడు తాజా సమాచారాన్ని అందిస్తుంది. మీ దగ్గరలోని లోక్‌సత్తా పార్టీ జిల్లా కార్యాలయాలను గాని, హైదరాబాద్‌లోని పార్టీ కేంద్ర కార్యాలయాన్ని గాని సంప్రదించగలరు. ఫోన్: 040-2323 1818.

చందా రుసుమును "లోక్‌సత్తా టైమ్స్" ఎకౌంట్ నం: 62007167836 ఎస్.బి.హెచ్., పంజాగుట్ట బ్రాంచ్, హైదరాబాద్ పేరిట ఆన్‌లైన్ క్రెడిట్ చేసి వివరాలను ఇ- మెయిల్ చెయ్యవచ్చు.

విడి ప్రతి : రు. 10
ఏడాది చందా : రు. 200
మూడేళ్ళ చందా : రు. 500


బుక్ & కవర్ డిజైన్ : **సునీత ఆరిమిల్లి**
డి.టి.పి : **టి. జ్యోతి**



### చర్చ లేకుండా బడ్జెట్‌ను అనుమతించడం

# ప్రజల ఆశలపై నీళ్ళుపోయడమే

**- లోక్‌సత్తా**

**జ**నం సంక్షేమం కోసం రోజుకు 312 కోట్ల రూపాయల చొప్పున ఒక లక్షా 13 వేల కోట్ల రూపాయల బడ్జెట్‌ను ప్రతిపాదిస్తున్నప్పుడు అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో ఎలాంటి చర్చా లేకుండా దానిని ఆమోదించడం అభ్యంతరకరం. జనం ఆశలకు అనుగుణంగా వ్యవహరించడంలో నేతలు పూర్తిగా విఫలమయ్యారు.

ఎప్పట్లాగే ఈ సమావేశాల్లో కూడా అధికార, ప్రధాన ప్రతిపక్ష పార్టీలు ప్రజాసంక్షేమానికి సంబంధించిన ఏ అంశాన్నీ చర్చకు రానివ్వకుండా చేయడంలో సఫలమయ్యారు. ప్రజలిచ్చిన విలువైన సమయాన్ని ఉద్దేశపూర్వకంగా దుర్వినియోగం చేశారు. జనం అభివృద్ధి కోసం జరగాల్సిన చర్చలో స్ఫూర్తి పూర్తిగా కొరవడింది. పరిపాలనను పునర్నిర్మించేందుకు బడ్జెట్‌ను ఒక ఆయుధంగా ఉపయోగించుకోవడంలో ప్రభుత్వం విఫలమైంది.

ప్రజావసరాల్ని దృష్టిలో వుంచుకోవడం, అందరికీ సమన్యాయం అందించడం ప్రభుత్వ ప్రధాన ప్రాథమ్యాలుగా వుండాలి. కానీ వీటి అమలులో ఆంధ్రప్రదేశ్‌ను ఇప్పటిదాకా పాలించిన ప్రభుత్వాలన్నీ విఫలమయ్యాయి. జనజీవితాన్ని అవి ఎంత సంక్షోభితం చేశాయో ప్రస్తుతం హైదరాబాద్‌లో జరుగుతున్న మతఘర్షణలే సాక్ష్యం.

ప్రభుత్వం వున్నది ప్రజల సంక్షేమం కోసం కానేకాదని ఈ బడ్జెట్ సమావేశాలు మరోసారి వెల్లడిచేశాయి. ఒక లక్షా 13 వేల కోట్ల రూపాయల జనం డబ్బును ఒక ఏడాదిపాటు ఎలా ఖర్చుచేయాలో చర్చిస్తున్నప్పుడు నేతలు ఎంత పారదర్శకంగా, హేతుబద్ధంగా, అభివృద్ధి పంథాలో ఆలోచించి వ్యవహరించాలో... అందుకు పూర్తి విరుద్ధంగా వ్యవహరించారు. అవినీతి నిర్మూలనపై చర్చను విస్మరించడం శోచనీయం. నేరదర్యాప్తు కోసం స్వతంత్రప్రతిపత్తిగల సంస్థను ప్రారంభించడంపై ప్రస్తావనే లేదు. స్థానిక న్యాయాలయాలను ప్రారంభించుకోవడానికి రాష్ట్రాలు తక్షణమే ఏర్పాట్లు ప్రారంభించాలని సాక్షాత్తూ ప్రధానమంత్రే సూచించినా వాటిపై ప్రతిపాదనలు కూడా చేయలేకపోయారు. మరో ప్రాథమ్యమైన దారిద్ర్య నిర్మూలనను ప్రభుత్వం మర్చిపోయింది. ఇందుకోసం చేసిన స్వల్ప కేటాయింపులు, ఆచరణ సాధ్యం కాని విధానాలవల్ల ఉపయోగం వుండబోదు. ఆరోగ్యశ్రీ లాంటి పథకాలకు అనవసరంగా కోట్లాది రూపాయల్ని కేటాయించడం, కార్పొరేట్ విద్యాసంస్థల్ని ప్రోత్సహించేలా వ్యవహరించడం చూస్తుంటే ప్రభుత్వం సంక్షేమబాధ్యతను కార్పొరేటీకరించే దిశగా ముందుకు వెళ్తోందని స్పష్టమౌతుంది.

మునుపెన్నడూ లేని విధంగా పరిశ్రమలకు పవర్ హాలీడే ఇవ్వడం వల్ల, విద్యుత్‌కోతలు మరింత తీవ్రం కావడంతో పరిశ్రమలు గడ్డు స్థితిని ఎదుర్కొంటున్నాయి. గత ఏడాది వరదలు రాష్ట్రంలోని పలు జిల్లాల్ని అతలాకుతలం చేస్తే బాధితులకు అది చేస్తాం, ఇది చేస్తామని ఓదార్పునిచ్చారే తప్ప .. మళ్ళీ వరదలు సంభవించకుండా చేయాల్సిన దానిపై ప్రభుత్వం కనీసదృష్టి పెట్టలేదు. కేంద్ర పన్నుల్లో 32 శాతం, మరికొన్ని రూపాల్లో అదనంగా మరికొన్ని నిధులు రాష్ట్రానికి వస్తుండగా వాటిని వినియోగించడానికి కావల్సిన స్థానిక ప్రభుత్వాల గురించిన ఊసే ఎత్తకపోవడం సిగ్గుపడాల్సిన విషయం. ప్రభుత్వం, రాజకీయపార్టీలు ప్రజల్ని ఒక పద్ధతి ప్రకారం మోసం చేస్తున్నాయి. ఓటుబ్యాంకు రాజకీయాలకు దారిద్ర్యం ఆదాయవనరుగా మారింది.

చట్టసభలు ఇదేవిధంగా కొనసాగితే ప్రజల్లో ఖచ్చితంగా ఆగ్రహావేశాలు పెల్లుబుకుతాయి. జనం నమ్మి ఓట్లువేస్తే వారి నిజమైన ప్రతినిధులుగా వ్యవహరించడంలో విఫలమౌతున్నందుకు ఒక శాసనసభ్యునిగా ప్రజలకు లోక్‌సత్తా అధ్యక్షుడు డాక్టర్ జయప్రకాష్ నారాయణ్ క్షమాపణలు చెప్పారు. ❑

ఓపెన్ స్టోరేజీల్ని ఏర్పాటు చేయాలి... పంట తనఖా రుణాలిప్పించాలి

# "గోదాములు, విద్యుత్ కొరత తాకిడి నుంచి వరిరైతును ఆదుకోవాలి"

## లోక్‌సత్తా డిమాండ్

వరికి కనీస మద్దతుధరే అంతంతమాత్రం అనుకుంటే, రాష్ట్ర ప్రభుత్వ ఉదాసీనత, అసమర్థత వల్ల ఆ కనీస ధర కూడా దక్కటంలేదు. గోదాములు ఖాళీ లేకపోవటం, విద్యుత్ కొరతతో రైస్ మిల్లుల పనితీరు కుంటుబడటం వల్ల ధాన్యం సేకరణ సన్నగిల్లి వరిరైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. రైతుల్ని దళారులు, మిల్లర్లు దోచుకునేందుకు స్వయంగా ప్రభుత్వమే అవకాశం కలిగించింది. వరికి క్వింటాలుకు రూ.1030 వరకు ఉంటే, ప్రస్తుతం మార్కెట్లో రూ.800లోపే రైతుకు అందుతోంది. అది కూడా రైతును దయదలిచి కొనుగోలు చేస్తున్నట్టు మిల్లర్లు చెబుతుండటం సిగ్గుచేటు. ప్రభుత్వం తక్షణం జోక్యం చేసుకుని రైతుకు కనీస మద్దతు ధర లభించేలా ఓపెన్ స్టోరేజీలు (బహిరంగ నిల్వలు) వంటి పత్యామ్నాయ మార్గాలను చేపటాలి. బ్యాంకర్ల నుంచి పంట తనఖారుణాలు ఇప్పించాలి.

"గోదాముల్లో బియ్యం నిల్వలకు అవకాశం లేని ప్రస్తుత తరుణంలో దళారుల, మిల్లర్ల బారినపడి రైతులు నష్టపోకుండా తాత్కాలికంగా ఓపెన్ స్టోరేజీలను గ్రామసముదాయాలవారీగా



ఏర్పాటు చేయాలి. ఈ ఏర్పాటు ఉంటే, రబీ సీజన్‌లోనైనా ధాన్యం కొనుగోళ్లు పెరిగి రైతుకు కొంత వెసులుబాటు దొరుకుతుంది. ఒకవేళ మద్దతుధరకు తక్షణావకాశం లేకపోతే పంటను తనఖా పెట్టుకుని బ్యాంకర్లు రుణమిచ్చే ఏర్పాట్లు చేయాలి. ఆ రుణం వల్ల రైతులకు తక్షణావసరాలు తీరతాయి. పంటకు గిట్టుబాటు ధర వచ్చాక అమ్ముకుని బ్యాంకుల రుణం చెల్లించే ఏర్పాటు చేయాలి. దాంతోపాటు... విద్యుత్ కోత వల్ల వారానికి రెండురోజులపాటు రైసుమిల్లుల్ని పూర్తిగా మూసివేస్తున్నారు.



మిగిలిన ఐదురోజుల్లో కూడా పాక్షిక విద్యుత్‌కోత వల్ల కొన్నిగంటలు మిల్లులు ఆడటంలేదు. పరిశ్రమలకు విద్యుత్ కొరత లేకుండా యుద్ధప్రాతిపదికన చర్యలు తీసుకుని రైస్‌మిల్లులు నిరంతరాయంగా పనిచేసే ఏర్పాటుచేయాలి" ఈ ఏర్పాట్లు చేయటంతోపాటు కనీస మద్దతు ధర చెల్లించకుండా కొనుగోలు చేస్తున్న దళారులు, మిల్లర్ల మీద కఠిన చర్యలు తీసుకోవాలి.

మరోవైపు, ఆహారోత్పత్తుల నిల్వలకు ప్రస్తుతం అనుసరిస్తున్న విధానం చాలా లోపభూయిష్టంగా ఉండటం వల్ల అటు రైతుకు, ఇటు వినియోగదారునికీ నష్టం వాటిల్లుతోంది. దీన్ని సమూలంగా ప్రక్షాళన చేసే దిశగా చర్యలు ప్రారంభించాల్సి వుంది. భారత ఆహార సంస్థ గోడౌన్లు పట్టణ ప్రాంతాలలో కేంద్రీకృతం కావటం వల్ల సరకు సేకరణ, రవాణాతో పాటు నిల్వల్లో వృధా జరుగుతోంది. తిరిగి ప్రజాపంపిణీ వ్యవస్థ ద్వారా బియ్యాన్ని సరఫరా చేయాలంటే అవే నిల్వల్ని ఎక్కడ పండించారో అక్కడికే తీసుకురావాల్సి వస్తోంది. ఈ తరహాలో క్వింటాలు బియ్యం నిల్వ కోసం ఏటా 760 రూపాయలదాకా ప్రజాధనం వృధా అవుతోందని అంచనాలు చెబుతున్నాయి. దాంతోపాటు ఆ కేంద్రీకృత విధానం యధేచ్ఛగా అవినీతికి ఆస్కారమిస్తోంది. ఈ పరిస్థితిని మార్చేందుకు స్థానిక ప్రభుత్వాల ఆధ్వర్యంలో గ్రామాలలోనే 'గ్రెయిన్ బ్యాంకుల్ని' ఏర్పాటుచేసి ధాన్యాన్ని అక్కడే నిల్వ చేసి, ప్రజాపంపిణీ వ్యవస్థకు అనుసంధానం చేయాలి. దానివల్ల ఇప్పటివరకూ వృధా అవుతున్న డబ్బు రైతుకు, వినియోగదారునికి లాభం చేకూర్చటంతోపాటు, గ్రామీణ ప్రాంతాలలో ఉపాధి అవకాశాలు లభిస్తాయి. రైతుల ప్రయోజనాల్ని పరిరక్షించాలని ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్నా తక్షణం ప్రభుత్వం ఈ చర్యలు చేపట్టాలి. ❑

# ఉన్నత విద్యలో విదేశీ విశ్వవిద్యాలయాలు ఉపశమనమే గాని ప్రత్యామ్నాయం కాదు

- డి.వి.వి.యస్. వర్మ

మన ఉన్నతవిద్యలో విదేశీ విశ్వవిద్యాలయాలను అనుమతించే బిల్లును కేంద్ర మంత్రివర్గం ఇటీవల ఆమోదించింది. ప్రస్తుత పార్లమెంటు సమావేశాలలోనే ఈ బిల్లును ప్రవేశపెట్టి ఆమోదం పొందాలన్నది కేంద్రమానవ వనరులశాఖ ప్రయత్నంగా కనిపిస్తున్నది. ఈ బిల్లు మీద మిశ్రమ స్పందనలు వినిపిస్తున్నాయి. ఇది గ్లోబలైజేషన్‌లో భాగంగా జరుగుతున్న కుట్రగా వామపక్షాలు తమ పిడివాద సిద్ధాంతంతో విమర్శిస్తున్నాయి. కేంద్ర మానవ వనరుల మంత్రి కపిల్ సిబాల్ ఈ బిల్లు ఆమోదంతో ఉన్నత విద్యా రంగంలో విప్లవం వస్తుందని అత్యుత్సాహాన్ని ప్రదర్శిస్తున్నారు. ఈ బిల్లుని ఆహ్వానిస్తూనే ఎలాంటి యూనివర్శిటీలు వస్తాయి, వాటి వల్ల జరిగే మార్పులు ఎలా వుంటాయి అనే అంశాల మీద కొందరు సందేహాలను, సంశయాలను వెలిబుచ్చుతున్నారు. మన దేశంలో ఉన్నతవిద్య ఇటు పరిమాణంలోనూ, అటు గుణంలోనూ తక్షణ మార్పులకు ఎదురు చూస్తున్నది. ఇలాంటి అవసరాల నేపథ్యంలో విదేశీ విశ్వవిద్యాలయాలకు అనుమతించడం ఇటు పరిమాణ విస్తృతికీ, అటు కొంత గుణాత్మక మార్పుకీ దోహదం చేస్తుంది. అందుచేత ఆహ్వానించదగినదే అయినా ఇది ఉపశమనమే గాని పరిష్కారం మాత్రం కాదనేది స్పష్టం అవుతున్నది.



### 1. ఉన్నతవిద్య అవసరాలు

మన దేశం యువతరం దేశంగా వుంది. దేశ జనాభాలో 25 సంవత్సరాలలోపు వున్నవారు 60 శాతంగా వున్నారు. ప్రస్తుతం 17-23 సంవత్సరాల వయస్సు వున్న వారిలో కేవలం 11 శాతం మంది అంటే కేవలం 15 లక్షల మంది మాత్రమే ఉన్నత విద్యలో ప్రవేశిస్తున్నారు. అభివృద్ధి చెందుతున్న ఇతర దేశాలతో పోల్చినప్పుడు మన దేశంలో ఉన్నత విద్యావకాశాలు స్వల్పంగానే వున్నాయి. 17-23 సంవత్సరాల వయస్సు గల వారిలో ఫిలిప్పిన్స్‌లో 31 శాతం, మలేషియాలో 27 శాతం, థాయ్‌లాండ్‌లో 19 శాతం ఉన్నత విద్యను పొందుతున్నారు. కేంద్ర మానవ వనరుల మంత్రి కపిల్ సిబాల్ ఇటీవల మాట్లాడుతూ ఈ వయోగ్రూపులో వున్న 30 శాతం మంది ఉన్నత విద్యలో ప్రవేశింపజెయ్యడం రాబోయే దశాబ్దంలో లక్ష్యంగా చెప్పుకున్నారు. ఇది జరగాలంటే ప్రస్తుతం వున్న 415 యూనివర్శిటీలతో పాటు మరో 860 యూనివర్శిటీలు, 16,000 కళాశాలలతో పాటు మరో 35,000 కళాశాలలు అవసరం అని పేర్కొన్నారు. ఉన్నతవిద్యని అమాంతం రెండు రెట్లు పెంచాలని ఆశించడంలో తప్పు లేదు కాని సాధిస్తామనడం బుకాయింపు అవుతుంది. ఇది డిగ్రీలు అమ్ముకునే అధమశ్రేణి డీమ్డ్ యూనివర్శిటీలు పుట్టగొడుగుల్లా పుట్టడానికి దోహదం చేస్తుంది. ఏమైనా మన దేశంలో 11 శాతం మందికి మాత్రమే ఉన్నత విద్యావకాశాలున్నాయన్న వాస్తవాల్ని మనం మర్చిపోకూడదు. దీనిని సాధ్యమైనంత విస్తృతపర్చకపోతే అది దేశం అభివృద్ధి క్రమం మీద తీవ్ర ప్రభావాన్ని చూపిస్తుంది. పరిమాణానికి సంబంధించిన ఈ అగాధాన్ని తక్షణం పూరించాల్సి వుంది.

### 2. నైపుణ్యాన్ని పెంచడం

మన దేశంలో ఇటీవల విద్యాదీవులుగా వెలసిన ఐఐటి, ఐఐయం, ఐఐయస్‌సిల వంటి జాతీయ సంస్థలు నైపుణ్యం గల విద్యార్థుల్ని తయారుచేస్తున్నాయి. ప్రపంచస్థాయి పోటీలో నిలబడగలుగుతున్నాయి. మిగిలిన సుమారు 400 యూనివర్శిటీలున్నా ఏ ఒక్కటీ ప్రపంచస్థాయి పోటీలో నిలబడగలిగేవిగా లేవు. కేవలం విజ్ఞానాన్ని ట్రాన్స్‌మిట్ చేసే ట్రాన్స్‌ఫార్మర్లుగానే యూనివర్శిటీలు వుంటున్నాయి. అందులో కూడా ట్రాన్స్‌మిషన్ లాసెస్‌తో నైపుణ్యం లేని విద్యార్థుల్ని బైటకి పంపేవిగా, డిగ్రీలని పొదిగేవిగా వున్నాయి. అందుచేత ఈ యూనివర్శిటీల ప్రయోజనం ప్రశ్నార్థకంగా మారింది.

### 3. పరిశోధన

అన్ని రంగాలలో స్వతంత్రమైన పరిశోధన విద్యా సముపార్జనలో కీలకమైంది. ఎక్కడ అలాంటి పరిశోధనలు విస్తారంగా జరుగుతాయో అక్కడకి ప్రపంచంలోని ఉత్తమమైన ఆలోచనాపరులు పరుగులు తీస్తారు. కొత్త నైపుణ్యాల ఉత్పత్తి జరుగుతుంది.

స్థూలంగా మన విశ్వవిద్యాలయాలు దేశంలో ఉన్నతవిద్య అవసరాలను సీట్లపరంగా తీర్చేవిగా లేవు. మంచి నైపుణ్యం గల విద్యార్థుల్ని ఉత్పత్తి చేసేవిగా లేవు. గొప్ప పరిశోధనాగారాలుగా ప్రపంచంలో ఆలోచనాపరుల్ని ఆకర్షించేవిగానూ లేవు.

**4. ఉన్నత విద్యకు వలస :**

మన యూనివర్శిటీలలో ఇలాంటి పరిస్థితులు వుండడం వల్ల, ప్రపంచస్థాయి పోటీకి తగిన అవకాశాలు లేకపోవడం వల్ల ప్రతి సంవత్సరం కనీసం 1,00,000 మంది విద్యార్థులు అమెరికా, బ్రిటన్, ఆస్ట్రేలియా తదితర దేశాలకు పోతున్నారు. వేలకోట్ల రూపాయలు చదువు కోసం ఖర్చు చేస్తున్నారు. ఆపైన వారి నైపుణ్యాలు దేశానికి అందుబాటు కాకుండా పోతున్నాయి. వృత్తిపరంగా, పరిశోధనాపరంగా విదేశాలలో వున్న అవకాశాల రీత్యా చాలా మంది అక్కడే స్థిరపడుతున్నారు. అందుచేత భారతదేశంలో మంచి ప్రమాణాల ఉన్నత విద్యకు అవకాశాలు పెంచడం, వృత్తిపరంగా పరిశోధనాపరంగా అవకాశాలను పెంచడం అవసరం.

**4. విదేశీ విశ్వవిద్యాలయాలు :**

ఈ నేపథ్యంలో విదేశీ విశ్వవిద్యాలయాల ప్రవేశాన్ని చాలా మంది ఆహ్వానిస్తున్నారు. వీటి ప్రవేశం వల్ల దేశంలోపలే తక్కువ ఖర్చుతో నాణ్యమైన విద్య లభిస్తుందని ఆశిస్తున్నారు. ఇప్పటికే 50 యూనివర్శిటీలు ఆసక్తి చూపుతున్నాయని కపిల్ సిబాల్ వెల్లడించారు.

తక్కువ పెట్టుబడితో సత్వరం కొంతలాభాలనిచ్చే కోర్సులకే ఈ యూనివర్శిటీలు సుముఖంగా వుంటాయి. ఎం.బి.ఎ., మేనేజ్‌మెంట్, ఇంజనీరింగ్ కోర్సులకు చూపినంత శ్రద్ధ మనకి అవసరంగా వున్న బయోటెక్నాలజీ, మౌలిక శాస్త్రాలు, సామాజిక శాస్త్రాల మీద చూపించే అవకాశాలు తక్కువగా కనిపిస్తున్నాయి. కొన్ని తక్షణ అవసర రంగాలలోనే విదేశీ యూనివర్శిటీలు వస్తే పోటీలు, ఫలితాలు పరిమితంగా వుంటాయి. పైగా డిగ్రీలు అమ్ముకునే అధమశ్రేణి విదేశీ బ్రాండ్ యూనివర్శిటీలు వస్తే మరింత నష్టం జరుగుతుంది.

అందుచేత విదేశీ యూనివర్శిటీలను అనుమతించేటప్పుడు యశ్‌పాల్ కమిటీ చేసిన సూచనలను పాటించడం అవసరం. ప్రపంచస్థాయి గుర్తింపు పొందిన 200 యూనివర్శిటీలను ఎంచుకుని వాటికి మాత్రమే అనుమతించాలి. ఏమైనా విదేశీ విశ్వవిద్యాలయాలను అనుమతించడం వల్ల ప్రస్తుతం వున్న 400 యూనివర్శిటీలు1200 యూనివర్శిటీలు కావు. అలాగే 11 శాతానికి మాత్రమే అందుతున్న విద్య 30 శాతానికి చేరదు. తాత్కాలికంగా దేశ తక్షణావసర రంగాలకు ఇది ఉపశమనం కలిగిస్తుంది. అందుచేత మన ఉన్నత విద్యకు ఇది పరిష్కారం కాదు. కాని ఆదానప్రదానానికి మాత్రమే ఆహ్వానించదగింది.

**6. అంతర్గత పోటీకి ద్వారాలు తెరవండి :**

ప్రస్తుతం అటు కేంద్ర ప్రభుత్వం కింద, ఇటు రాష్ట్రప్రభుత్వాల కింద వున్న సుమారు 300 యూనివర్శిటీలను సరళీకృతం చెయ్యడం వల్ల మరిన్ని ఫలితాలు వచ్చే వీలుంది. ఈ యూనివర్శిటీలలో కనీసం 50 యూనివర్శిటీలలో ప్రభుత్వ పెట్టుబడుల ఉపసంహరణ ద్వారా ప్రయివేటు యాజమాన్యానికి వీలు కల్పించి కొత్త యాజమాన్య పద్ధతులకీ, యూనివర్శిటీల మధ్య పోటీకి వీలు కల్పిస్తే సానుకూల ఫలితాలు వచ్చే అవకాశం ఉంది.

దేశీయంగా అంతర్గత పోటీని ప్రోత్సహించడానికి వీలుగా చట్టబద్ధమైన ఏర్పాట్లుచెయ్యాలి. ఫీజులు, కోర్సులు, ప్రొఫెసర్ల ఎంపిక వగైరాలపై ఈ యూనివర్శిటీలకు సాధ్యమైనంత స్వేచ్ఛనీ, స్వయం ప్రతిపత్తినీ కల్పించాలి. ప్రభుత్వం ప్రత్యేకంగా బడుగు బలహీన వర్గాల ప్రవేశానికి ఏర్పాట్లు చేయాలి. మొత్తం మీద మన యూనివర్శిటీలలో జడత్వం చోటు చేసుకుంది. యధాస్థితివాదం సాగుతున్నది. జవాబుదారీతనం మృగ్యం అవుతున్నది. దీనిని ఛేదించడానికి తప్పనిసరిగా బయట నుండి ఏదో ఒక చొరబాటు అవసరం. పోటీ అవసరం. దానికి తగిన చర్యలు తీసుకోకపోతే ప్రభుత్వ యూనివర్శిటీల వ్యవస్థ నిరుపయోగంగా మిగిలిపోతుంది. ❑

## జాతీయ సేవాపథకంలో విద్యాబోధన

కళాశాల విద్యార్థులు తమకు సమీపంలో వున్న ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల్ని దత్తత తీసుకోవాలి. ఫలితంగా కళాశాలలు, పాఠశాలల విద్యార్థులిద్దరికీ ప్రయోజనం కలుగుతుంది. కళాశాల విద్యార్థులు ఈ కార్యక్రమాల్ని జాతీయసేవా పథకం (ఎన్ఎస్ఎస్) కింద అమలు చేయగలిగితే విద్యార్థులకు క్రెడిట్స్ కూడా లభిస్తాయి. ఉన్నత విద్యాసంస్థల్లో ప్రవేశాల కోసం ఇవి ఎంతో ఉపయోగపడతాయి.

## విద్యకు నిధుల కేటాయింపు పెంచాలి

విద్యాహక్కు చట్టాన్ని ఖచ్చితంగా అమలు చేయాలనే దృఢ సంకల్పం, చిత్తశుద్ధి ప్రభుత్వానికి వుంటే ఇందుకోసం కేటాయించిన 25 వేల కోట్ల రూపాయల మొత్తాన్ని మరింత పెంచి మరో కోటిమంది పిల్లలు పాఠశాలకు హాజరయ్యేలా చేయాలి.

## విద్యాహక్కు చట్టం – నిధుల కేటాయింపు

- విద్యాహక్కు చట్టం అమలు కోసం కేంద్ర ఆర్థికసంఘం 25,000 కోట్ల రూపాయలను రాష్ట్రప్రభుత్వాలకు కేటాయించింది.
- 5 సంవత్సరాలకు మొత్తం మీద 1లక్షా 71వేల కోట్ల రూపాయలు అవసరం అవుతాయని అంచనా వేశారు.

## అధికార వికేంద్రీకరణతో రాజ్యవ్యవస్థను, దామాషా పద్ధతితో ఎన్నికల వ్యవస్థను...

# ప్రక్షాళన చేయటమే లోహియాకు శతజయంతి నివాళి

కేంద్రీకృత పాలన, కులవ్యవస్థ... భారతదేశాన్ని పీడించే అతిపెద్ద జబ్బులని స్వాతంత్ర్యం వచ్చిన తొలినాళ్లలోనే గుర్తించిన సామాజిక-రాజకీయ వైద్యుడు డా॥ రామ్‌మనోహర్ లోహియా. ఆ జబ్బుల్ని నయం చేసి అందరికీ ఎదిగే అవకాశాలున్న సమాజాన్ని సృష్టించకపోతే తెల్లదొరలు పోయి నల్లదొరలు రావటం మినహా స్వాతంత్ర్యం వల్ల ప్రయోజనం ఉండదని ఆయన స్పష్టంచేశారు. అధికార వికేంద్రీకరణను, కులనిర్మూలనను సాధించేందుకు కాంగ్రెస్‌ను, తానెంతో ఇష్టపడే జవహర్‌లాల్ నెహ్రూను చీల్చి చెండాడటానికి ఏమాత్రం సంకోచించలేదు. తన విద్వత్తును, మేధస్సును, ఉద్వేగభరిత శక్తిని ఆ దిశగా అంకితభావంతో ఉపయోగించారు.



మార్క్సిజం నుంచి ఎంతో నేర్చుకున్న లోహియా... అందులోని కేంద్రీకృత లక్షణాన్ని గుర్తించాక, మార్క్సిజం కూడా పెట్టుబడిదారీ విధానంలాగే ప్రజల్ని పాలనలో భాగస్వాములుగా కాకుండా, పరికరాలుగా, కీలుబొమ్మలుగా చేస్తుందని అర్థం చేసుకుని తిరస్కరించారు. ప్రజల విజ్ఞత పట్ల అపార విశ్వాసాన్ని, గౌరవాన్ని ప్రదర్శిస్తూ, ప్రజల చేతుల్లో అధికారం ఉంటేనే అత్యుత్తమ పాలన సాధ్యం అని ఘోషించారు. అలాంటి పాలనను అందించకుండా ప్రజలకు తాయిలాలిచ్చి తాత్కాలిక అవసరాల్ని తీరుస్తూ జేజేలు కొట్టించుకునే వ్యక్తిఆరాధన ధోరణి వేళ్లూనుకోవటాన్ని తీవ్రంగా నిరసించారు. నెహ్రూను చాలా సందర్భాలలో నిలదీయటానికి అదే ప్రధాన కారణం. సగటు భారతీయుడు రోజుకు 3 అణాలు (25 పైసల లోపు)తో గడుపుతుంటే, ప్రధానమంత్రి నెహ్రూ రూ.25,000 ఖర్చుచేస్తున్నారని నిండుసభలో నిలదీశారు లోహియా. ప్రజలను పాలనలో భాగస్వాముల్ని చేయాలనే స్పృహ లేకుండా అధికారం తమ గుత్తసొత్తు, తమ కుటుంబ ఆస్తి అన్నట్టు వ్యవహరించటం వల్ల భవిష్యత్తులో చాలా ప్రమాదకర పరిణామాలు ఎదురవుతాయని లోహియా హెచ్చరించారు. నెహ్రూ కేంద్రీకృత, ఆధిపత్య, ఆడంబర వ్యవహారశైలినే దేశజనాభాలో సుమారు 50లక్షల వరకూ ఉన్న సంపన్నులు అనుసరిస్తున్నారని, మిగిలిన 36కోట్ల ప్రజలకు వారితో సంబంధంలేకుండా పోతోందని లోహియా ఆవేదన వ్యక్తం చేశారు. అల్పసంఖ్యలో ఉన్నవారి చేతిలో ఉన్న మూడొంతుల సంపదను, మిగిలినవారి సంపదతో కలిపి తలసరి ఆదాయంగా పేర్కొనే మోసపూరిత విధానాన్ని లోహియా తీవ్రంగా ప్రశ్నించారు.

లోహియా నిజాయతీని, స్పష్టతను, తపనను గుర్తించిన నెహ్రూ ఆయనతో ఎలాగైనా కలిసి పనిచేయాలని ప్రయత్నించారు. కానీ మౌలిక అంశాల వద్ద రాజీపడటం సాధ్యం కాదని తెగేసి చెప్తూ లోహియా కొన్ని షరతులు విధించారు. పార్టీ అధ్యక్షునిగా, ప్రధానమంత్రిగా రెండు పదవుల్లోనూ నెహ్రూ కొనసాగకూడదని స్పష్టంచేశారు. రెంటిలో ఏదోకదానినే ఎంచుకోవాలన్నారు. అలాగే ప్రభుత్వ పనితీరును నిశితంగా విమర్శించే అధికారం పార్టీ వర్కింగ్ కమిటీకి ఉండాలని, అందులో కేబినెట్ మంత్రులెవరికీ చోటు ఉండకూడదని డిమాండ్ చేశారు. రాజీలేని ఆ ప్రతిపాదనలు అప్పటి రాజకీయ పరిస్థితుల్లో ఆచరణ సాధ్యం కాదని నెహ్రూ నిస్సహాయత వ్యక్తం చేయటంతో తిరిగి లోహియా ఒంటరి పోరాటం మొదలైంది.

కాంగ్రెస్ పార్టీని రద్దు చేసి స్వచ్ఛందసంస్థగా మార్చాలని, పగ్గాలు లోహియా వంటి సోషలిస్టుల చేతిలో ఉంచాలని గాంధీజీ చివరి రోజుల్లో భావించారు. ఆ అంశం మీద చర్చించి తుదినిర్ణయం తీసుకునేందుకే 1948, జనవరి 29న లోహియాను పిలిపించినట్టు చెబుతారు. కానీ ఆ రాత్రి ఇద్దరూ ఒకేచోట ఉన్నా చర్చించటం సాధ్యంకాకపోవటం, ఆ మరుసటిరోజు గాంధీజీ హత్యకు గురికావటంతో రాజకీయాల్లో ఒక కీలక మలుపు మనదేశంలో వాయిదా పడింది. గాంధీజీ లేకుండా కాంగ్రెస్‌లో మార్పు సాధ్యంకాదని భావించిన లోహియా తనదైన మార్గంలో పోరాటం ప్రారంభించారు.

గాంధీజీ విధానాలు, ఆచరణ పట్ల లోహియాకు చివరివరకూ చెక్కుచెదరని గురి ఉండటానికి మార్క్సిజం, పెట్టుబడిదారీ విధానాల్లోని కేంద్రీకృత స్వభావం పట్ల ఉన్న రాజీలేని వ్యతిరేకతను ప్రధాన కారణంగా చెప్పుకోవచ్చు. ఉప్పు సత్యాగ్రహంపై జర్మనీలో చేసిన పరిశోధన లోహియా అవగాహనను మరింత స్థిరీకరించి గాంధీజీకి సన్నిహితం చేసింది. అధికారానికి అసలైన వారసులైన

ప్రజలకు అది బదిలీకాకుండా అడ్డుకునే ఏ ధోరణినీ లోహియా సహించలేదు. అందుకే అధికారబదిలీకి ఓ ప్రధాన ఆటంకంగా ఉన్న కులవ్యవస్థను తొలగించేందుకు మౌలికస్థాయిలో కృషి చేశారు.

గాంధీజీ కూడా కులనిర్మూలనకు లోతైన కృషి చేసినా, లోహియా దాన్నే రాజకీయ ఎజెండాగా తెచ్చి శాశ్వత పరిష్కారానికి ప్రయత్నించారు. రాజకీయపార్టీలు తమ అంతర్గత పదవుల్లో, ఎన్నికల టికెట్లు కేటాయింపులో వెనకబడిన వర్గాలకు, ఎస్సీ,ఎస్టీలకు, మైనారిటీలకు, మహిళలకు 60శాతం టికెట్లు కేటాయించాలని డిమాండ్ చేశారు. తాను నడిపిన సోషలిస్టు పార్టీల్లో ఆ విధమైన ఏర్పాటు చేయటం వల్లే కర్పూరీ ఠాకూర్, రాజ్‌నారాయణ్, జార్జి ఫెర్నాండెజ్, లాలూప్రసాద్, ములాయం సింగ్ యాదవ్ వంటి నేతలు అట్టడుగు స్థాయి నుంచి ప్రధానమంత్రి స్థాయి వరకూ ఎదగగలిగారు. వారిలో లోహియా విలువలు ఏమేరకు మిగిలాయన్నది వేరే అంశం. జనాభా నిష్పత్తిని బట్టి అన్ని వర్గాలకూ ప్రాతినిధ్యం లభించాలని, అందరి గొంతూ చట్టసభల్లో విన్పించాలని లోహియా తన వంతు తీవ్ర కృషి చేశారు.

అణగారిన వర్గాలను రాజకీయ వ్యవస్థలో భాగస్వాములను చేసేందుకు ఎంతో ఆరాటపడ్డ లోహియా ఏరోజూ కులతత్వవాదిగా మారలేదు. అడ్డదారుల్లో గెలిచేందుకు విద్వేషాలను రెచ్చగొట్టే ప్రయత్నం చేయలేదు. అందరి ప్రయోజనాలనూ సమన్వయం చేస్తూ అందరికీ ఎదిగే అవకాశాలు కల్పించేందుకు అహింసా మార్గంలో పూర్తిగా సాధ్యం అని గుర్తించి కృషి చేశారు. ఎంత భావోద్వేగం ఉన్నా ఏరోజూ ఆయన చెలియల కట్టలు దాటలేదు. అప్పుడప్పుడూ ఉప్పెనలా ముందుకెళ్లినా సర్దుకుని నిగ్రహాన్ని పాటించేవారు. ఉద్వేగాలు ఉద్రేకాలుగా, విద్వేషాలుగా మారకుండా సంయమనంతో వ్యవహరించేవారు. వ్యతిరేకులను మెప్పించేందుకు, ఆలోచనాపరుల్ని ఆకట్టుకునేందుకు ఎప్పటికప్పుడు సృజనాత్మక పరిష్కారాలను చూపుతూ ముందుకెళ్తుండేవారు. చెప్పే విషయంలో నిజాయతీ, పస ఉంటే దూషణలు, ద్వేషాలు అక్కర్లేదని లోహియా ఆచరణాత్మకంగా చూపారు. అలాగే ఎంతటి జాతీయవాది అయినా, హిందీ భాషాభిమాని అయినా సంకుచితత్వంతో ఆలోచించలేదు. విశ్వమానవుడు కాబట్టే తాను ప్రారంభించిన పత్రిక పేరును 'మ్యాన్‌కైండ్' అని పెట్టారు.

**భారతదేశ అసలైన విముక్తి కోసం లోహియా లేవనెత్తిన రెండు మౌలిక మార్పులు అధికార వికేంద్రీకరణ, కులవ్యవస్థ నిర్మూలన ఈనాటికీ ఆచరణ లోకి రాలేదు**

గ్రామం యూనిట్‌గా మొదలై ప్రపంచస్థాయి వరకూ సమన్వయం చేసుకుంటూ విశ్వమానవునిగా జీవించే ఆరోగ్యకరమైన రాజకీయాన్ని ప్రతిపాదించారు. గ్రామం-జిల్లా-రాష్ట్రం-దేశం-ప్రపంచం... ఇలా సమతుల్యతతో అధికార విభజన జరిగి చిట్టచివరి పౌరునికి కూడా పాలనలో భాగస్వామ్యం అందాలని, ప్రపంచస్థాయికి ఎదిగే అవకాశాలు ఉండాలని ఆశించారు. కేంద్రీకృత అధికార వ్యవస్థను బద్దలు కొడితే తప్ప స్వాతంత్ర్యానికి అర్థం లేదని నెహ్రూతో పోరాడారు. భారతదేశం అంటే కాంగ్రెస్ పార్టీ, కాంగ్రెస్ అంటే నెహ్రూ కుటుంబం అనే పరిస్థితి రావటం లోహియాను ఎంతో కలవరపెట్టింది. కేంద్రీకృత పాలన, వారసత్వ రాజకీయాలు ప్రజాస్వామ్యానికి ఎంత ప్రమాదకరమో గుర్తించాడు కాబట్టే ఆయన ప్రయత్నపూర్వకంగా కాంగ్రెసేతర ప్రభుత్వాల ఏర్పాటునకు తీవ్ర కృషి చేశారు. కాంగ్రెస్ పేరు వినపడకుండా ప్రత్యామ్నాయం సృష్టించేందుకు ప్రయత్నించారు. అయితే ఎంత వ్యతిరేకత ఉన్నా ఏనాడూ నెహ్రూనో, మరో నేతనో వ్యక్తిగత స్థాయిలో విమర్శించలేదు. రాజకీయ విమర్శల్లో సైతం హుందాతనాన్ని, సృజనాత్మకతని ప్రదర్శించారు.

భారతదేశ అసలైన విముక్తి కోసం లోహియా లేవనెత్తిన రెండు మౌలికమార్పులూ ఈనాటికీ ఆచరణలోకి రాలేదు. అధికార వికేంద్రీకరణ, కులవ్యవస్థ నిర్మూలన జరగలేదు. కనీసం ఆ దిశగా కూడా వెళ్లకపోవటం చాలా ఆందోళనకర విషయం. రిజర్వేషన్లపై స్పష్టత జాతీయపార్టీలుగా చెప్పుకుంటున్న వాటికే లేదు. ఇక ప్రాంతీయపార్టీల సంగతి చెప్పనక్కర్లేదు. రిజర్వేషన్ల పేరుతో ప్రజల మధ్య చిచ్చుపెట్టి కుల వ్యవస్థను ఘనీభవింప చేసేందుకే అవి ప్రయత్నిస్తున్నాయి. ఓట్ల కోసం దేశాన్ని మానసికంగా ముక్కలు చేసి సమగ్రతను దెబ్బతీసే ప్రయత్నం చేస్తున్నాయి. మనదేశం ఏరోజూ ఒక జాతిగా ఆలోచించలేదని, కులంగానో, ఒక వర్గంగానో వ్యవహరిస్తూ పరాయి పాలకులకు దాసోహమన్నాయని లోహియా అనేక సందర్భాలలో ఆవేదన వ్యక్తం చేశారు. సంకుచిత లక్ష్యాల కోసం జీవిస్తూ, ఓటమిలో, బలిదానంలో ఆత్మానందాన్ని పొందటాన్ని ఓ సంస్కృతిగా అలవర్చుకున్నామని బాధపడతారు. వాటినే అమరత్వం అనుకుంటూ మభ్యపెట్టుకుంటూ వస్తున్నామని హెచ్చరిస్తారు. ఆ ధోరణిని మార్చుకుని మనందరం ఒకే దేశంగా, ఒకే ప్రజగా ఏకోన్ముఖమై స్పష్టమైన లక్ష్యాలతో విజయాలు సాధించాలని లోహియా ఆకాంక్షించారు. బ్రిటీషువారి తరహాలోనే ప్రజలలో ఇంకా, ఇంకా వైషమ్యాలను పెంచి ఇప్పటి స్వదేశీపాలకులు చేస్తున్న ఓటు బ్యాంకు రాజకీయాలను అడ్డుకునేందుకు ఆయన శాయశక్తులా ప్రయత్నించారు. నేతల అవగాహనారాహిత్యం దేశానికి ఎంత శాపమవుతోందో పదేపదే హెచ్చరించారు. తమ అజ్ఞానాన్ని ఒప్పుకోవటానికి, నేర్చుకోవటానికి మనదేశంలో నేతలు ఇష్టపడరని, అన్నీ తెలిసినట్టు నటిస్తూ జాతికి తీరని ద్రోహం

చేస్తున్నారని లోహియా పేర్కొన్నారు. నేతల అవగాహనా రాహిత్యానికి భావితరాలు భారీమూల్యం చెల్లించాల్సి వస్తుందని హెచ్చరించారు. అవినీతిపరుడైన నేతకన్నా అవగాహనలేని నేత చాలా ప్రమాదకరమని తెలియజేసారు. ఈనాటి నేతల్ని చూసుంటే లోహియా ఎంత విలవిలలాడిపోయేవారో! చట్టాలు చేయటానికి ఉన్న చట్టసభలకు వచ్చే నేతలకు అసలు చట్టం ఎలా చేస్తారో కూడా తెలీని విషాదదశలో 21వ శతాబ్దంలో మన రాజకీయం నడుస్తోంది. మరోవైపు, ఆలోచించగలిగి, విషయపరిజ్ఞానంతో నిర్ణయాలు చేయగలిగిన విద్యావంతులు రాజకీయాలను అసహ్యించుకుంటూ దూరంగా ఉంటున్నారు. ఆలోచనాపరులు బాధ్యత తీసుకోకపోవటం వల్లే ఈవేళ రాజకీయం అపసవ్య దిశలో వెళ్తూ దేశభవిష్యత్తు పట్ల మనకు ఆందోళనను పెంచుతోంది. 'మంచివారు మౌనం వహించటమంటే చెడ్డవారిని ప్రోత్సహించటమే'.

లోహియాది అందమైన కల మాత్రమే, వినటానికి, చదవటానికి, ఊహించుకోవటానికి మాత్రమే ఇంపుగా ఉంటుంది తప్ప ఆచరణ సాధ్యంకాదు అనే విమర్శలు పలాయనవాదంలో భాగమే. లేదా అవగాహనాలేమితో చేసేవే. ఈ దేశంలో ఆ విధమైన మార్పు రావాలని ఓ పక్క అంగీకరిస్తూ, మరోపక్క అది సాధ్యం కాదు అనటం మనల్ని మనం మోసం చేసుకోవటమే. మార్పు కోసం కృషి చేసే ఉద్దేశం లేకుండా ఒళ్లుదాచుకునే సోమరిపోతులే అలాంటి విమర్శలు చేస్తారు. లోహియా చెప్పేది నిజమేకానీ, ప్రజల్ని సమీకరించకపోవటం వల్లే అది ఆచరణసాధ్యం కాలేదని పెదవివిరిచే మరికొందరిదీ అదే అవగాహనారాహిత్యం. ప్రజల్ని భాగస్వాములుగా కాకుండా వస్తువుల్లా, ఇసుకరేణువుల్లా చూసే ఆధిపత్య, కేంద్రీకృత వ్యవహారశైలే అది కూడా. భావసమీకరణతో ఎందుకు కార్యాచరణ జరగటం లేదు? అర్థమైనవాళ్లు ఎందుకు రాజకీయాల్లో బాధ్యత తీసుకోవటం లేదు? కనీసం ఓ పౌరునిగా ఎందుకు తమ వంతు బాధ్యతను పోషించటంలేదు? ప్రజల్ని మభ్యపెడుతూ మందలా పోగుచేసి కృత్రిమంగా హడావుడి చేస్తూ ఉద్రేకాలను రెచ్చగొడుతుంటే అది నాయకత్వమా? అదే విజయమైతే లోహియా శిష్యులు లాలూప్రసాద్, ములాయం సింగ్ వంటివారిని మనం లోహియా కంటే గొప్పవారిగా కీర్తించాలి. లోహియా విజయం సాధించలేదు అంటే లాలూ, ములాయం డబ్బు, మద్యం తదితర ప్రలోభాలతో గెలిచిన ఇతరులు విజయం సాధించారు అని మనం సూత్రీకరించినట్టే. కేవలం ఎన్నికల్లో గెలిచినవారంతా రాజకీయాల్లో గెలిచినట్టవుతుందా? వ్యవస్థలో మార్పునకు ఆటనియమాల్ని మార్చకుండా వ్యవస్థతో రాజీపడి సమస్యలో భాగంగా మారేవారిని మనం విజేతలుగా అనుకుంటే మనం కూడా సమస్యలో భాగంగా మారినట్టే. నిజమైన విజేతలు ఈ దేశ రాజకీయాల్లో ఇంకా రాలేదు. వ్యక్తులుగా కొందరు నిజాయతీపరులు అన్నిపార్టీల్లో ఉన్నా వ్యవస్థీకృత మార్పులను సాధించే దిశగా వారు గెలవటం లేదు. ఉన్నవ్యవస్థతో రాజీపడుతూనే అంతరాత్మతో సంబంధంలేకుండా గెలుస్తున్నారు. మనదేశంలో ప్రజాస్వామ్యం, రాజకీయం ఇంకా అపరిపక్వ స్థితిలోనే సాగుతోంది. క్రమంగా వికసిస్తోంది. లోహియా వంటి వారి కృషి విజయం సాధించటం వల్లే ఆ వికాసం సాధ్యమవుతోంది. సాంప్రదాయ రాజకీయం ద్వారా ఎన్నికల్లో గెలుపు కేవలం సాంకేతికాంశమే తప్ప విజయంగా చెప్పుకోనక్కర్లేదు. ప్రజల్ని ఓడించే నాయకులు ఎన్నడూ గెల్చినట్టు కాదు. అధికారం మార్గమే తప్ప దానంతటది లక్ష్యం కాదు.

> **లోహియాది అందమైన కల మాత్రమే, వినటానికి, చదవటానికి, ఊహించు కోవటానికి మాత్రమే ఇంపుగా ఉంటుంది తప్ప ఆచరణ సాధ్యంకాదు అనే విమర్శలు పలాయనవాదంలో భాగమే.**

లోహియా సోషలిజం కావచ్చు, లోక్‌నాయక్ జయప్రకాష్ నారాయణ్ పార్టీ రహిత ప్రజాస్వామ్యం కావొచ్చు... పూర్తిస్థాయి ఆచరణలోకి రాకపోవటం ఓ అసంపూర్ణతే తప్ప వైఫల్యం కాదు. వాటిని పరిపూర్ణం చేసే ప్రయత్నం ఈవేళ కావాలి. అందుకు వ్యవస్థీకృత మార్పులు తప్పనిసరి. రాజ్యవ్యవస్థను, ఎన్నికల వ్యవస్థను ప్రక్షాళన చేయకుండా ఆ మార్పుల్ని సాధించాలనుకుంటే మరో 60ఏళ్లు గడిచినా అసంభవమే అవుతుంది. మహాఅయితే మరికొన్ని పాక్షిక విజయాల్ని చూడవచ్చు. కానీ దేశం మాత్రం భారీ మూల్యం చెల్లించాల్సి ఉంటుంది. ఆలోచనల్లో ఎంత స్పష్టత, నిజాయతీ ఉన్నా వ్యవస్థీకృత మార్పుల్ని తేకుండా ఫలితాలు సాధ్యంకావు. వ్యవస్థీకృత మార్పులకు ఇప్పటి వరకూ నిర్దిష్ట ప్రయత్నం, రాజకీయ పోరాటం కరువవటం వల్లే లోహియా వంటి అసాధారణ యోధుల కృషి కూడా కళ్లకు కన్పించటం లేదు. ఆ మార్పుల్ని తేవటమే ఈవేళ మనం చేయవలసింది. ఇప్పటివరకూ జాతీయ ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వాలకే పరిమితమైన అధికారాల్ని, జిల్లాలకు, పట్టణాలకు, వార్డులకు, పంచాయతీలకు తీసుకెళ్లాలి. మూడో అంచె పాలనావ్యవస్థ ఈవేళ్టి తక్షణావసరం. పాలన కేంద్రీకృతంగానో, లేదా ఒక వ్యక్తి చేతిలోనో ఉంటే అధికార దుర్వినియోగానికి, సేవల్లో ఆలస్యానికి అన్నిరకాలుగా అవకాశముంటుంది. స్థానిక ప్రభుత్వాలకు నేరుగా నిధుల్ని కేటాయించటంతోపాటు తలసరి ప్రతి పౌరునికీ కనీసం రూ. 1000 కేటాయించి, వాటి వినియోగాన్ని అక్కడ ప్రజలు ఎన్నుకున్న కమిటీల చేతిలో పెట్టాలి. స్థానికంగా పాఠశాలల, ఆసుపత్రుల, రోడ్ల నిర్వహణ, పారిశుద్ధ్యం, వీధిదీపాలు, కమ్యూనిటీ పోలీసింగ్ వంటి అంశాల్ని ఆ కమిటీలు నిర్వహిస్తాయి. ప్రజల భాగస్వామ్యంతో, వారి కళ్లెదుటే జరుగుతుండటం వల్ల అవినీతి అదుపులోనికి వచ్చి, జవాబుదారీతనం పెరుగుతుంది. పాలన పౌరుని చుట్టూ తిరగటం

మొదలవుతుంది. స్థానిక ప్రభుత్వాల్లో అవినీతి జరిగితే చర్యలు తీసుకోవటానికి అంబుడ్స్‌మన్ వంటి ఏర్పాట్లను చేయవచ్చు. అధికారం పూర్తిగా ప్రజల చేతుల్లోకి వెళ్తే తెల్లారేసరికల్లా మార్పు వస్తుందని కాదు, అయితే మార్పు రావటానికి సరైన దిశలో, సమగ్రరీతిలో ప్రయత్నం ప్రారంభమవుతుంది.

భారత రాజ్యాంగం మూడో అంచె పాలనావ్యవస్థను సూచించినా అది తప్పనిసరి చేయకపోవటం వల్ల ఆ మార్పు ఇంత ఆలస్యమైంది. స్వాతంత్ర్యం వచ్చిన తొలినాళ్లలో వివిధ సంస్థానాలను విలీనం చేసిన నేపథ్యంలో దేశాన్ని కలిపిఉంచాలనే ఆతృతలో రాజ్యాంగ నిర్మాతలు కొంత కేంద్రీకృత పాలనావ్యవస్థవైపు మొగ్గు చూపినట్టు కన్పిస్తుంది. పెద్దగా రక్తపాతం లేకుండా కేవలం కొన్ని నెలల వ్యవధిలో అన్ని సంస్థానాలను వల్లభాయ్ పటేల్ విలీనం చేసిన తీరు ప్రపంచంలోనే ఒక అపూర్వఘట్టం. ఆ కృషిని పరిరక్షించుకోవటం మీదే రాజ్యాంగ నిర్మాతలు ఎక్కువ దృష్టి పెట్టారు. కానీ అది ఎంత తప్పిదమో కాలక్రమంలో రుజువవుతూ వచ్చింది. కులం, మతం, ప్రాంతం, భాష, ఆర్థికస్తోమతు వివక్షలేకుండా అందరికీ ఎదిగే అవకాశాల్ని కల్పించిన దార్శనిక పత్రం మన రాజ్యాంగం అయినప్పటికీ, అది విఫలమైందన్న భావన విస్తృతంగా వెళ్లింది. అల్పసంఖ్యాకులు అంతకంతకూ ఎదుగుతూ పెత్తనం చెలాయిస్తుంటే, మెజారిటీ సామాన్య, మధ్యతరగతి ప్రజలు బిచ్చగాళ్లలా ప్రభుత్వం ఇచ్చే రాయితీల కోసం అర్రులుజాస్తూ బతికే పరిస్థితి నెలకొంది. కానీ కాస్త పరిస్థితులు కుదుటపడ్డాకైనా క్రమంగా మన పాలకులు మూడో అంచె పాలనావ్యవస్థను అమలు చేస్తారని, ప్రజలకు అధికారాన్ని బదిలీ చేసి సుపరిపాలనను అందిస్తారని రాజ్యాంగ నిర్మాతలు భ్రమపడ్డారు. స్థానిక ప్రభుత్వాలకు నిధులు, విధులు ఇవ్వాలని 73, 74వ రాజ్యాంగ సవరణలు చేసి పదహారేళ్లు దాటినా ఇప్పటికీ అధికారాలు బదిలీ కాలేదంటే, మన రాజకీయం ఎంత కుళ్లిపోయిందో అర్థమవుతుంది. భారత ప్రభుత్వానికి సమాఖ్య ప్రభుత్వం అనికాకుండా, కేంద్ర ప్రభుత్వం అని పేరు స్థిరపడిపోవటం కేంద్రీకృత పాలన పరాకాష్ఠను తెలియచేస్తుంది.

ఎన్నో కులాలు, మతాలు, సంస్కృతులు, 22 అధికార భాషలు ఉన్నా మనదేశాన్ని కలిపిఉంచటంలో, జాతీయ భావనను పెంపొందించటంలో తొలి ప్రధానిగా జవహర్‌లాల్ నెహ్రూ గణనీయ కృషి చేశారనటంలో సందేహం లేదు. 16ఏళ్ల ఆయన పాలన మన దేశాన్ని సుస్థిరపరిచేందుకు దోహదం చేసిందనటంలో సందేహం లేదు. మిగిలిన రాజ్యాంగ నిర్మాతలలాగే ఆయన కూడా దేశసమగ్రత పట్ల ఉన్న ఆందోళనతోనే కొంత కేంద్రీకృత ధోరణులవైపు మొగ్గు చూపి ఉండవచ్చు. కానీ రాజీలేని పోరాటవాదిగా లోహియా వ్యవహరించటం, నెహ్రూ తన సుదీర్ఘపాలన తర్వాత వారసత్వం దిశగా వెళ్తున్న పార్టీని అడ్డుకోలేకపోవటం మార్పును మరో శతాబ్దానికి వాయిదా వేసింది. అవినీతి, ఓట్ల కొనుగోలు, అణచివేత వంటి జాడ్యాలన్నీ కాంగ్రెస్‌లో ప్రవేశించి రాజకీయాన్ని భ్రష్టు పట్టించనారంభించాయి. ఆ తర్వాత వచ్చిన నేతలు అడపాదడపా ప్రయత్నించినా బురదలో కూరుకుపోయిన వ్యవస్థను మార్చలేక నిస్సహాయులుగా అందులో కొనసాగారు. ఆర్థిక వ్యవస్థ విస్తరిస్తున్నకొద్దీ కేంద్రీకృత వ్యవస్థ, అవినీతి, పేద- ధనిక అంతరం, కుల, మత, ప్రాంత, భాష విద్వేషాలు పెరుగుతున్నాయి తప్ప తగ్గటం లేదు. ఈరోజు మనం స్వాతంత్ర్యం గురించి కంటే, ప్రజల్ని ప్రభువులుగా నిలిపే మూడో అంచె పాలనావ్యవస్థను ఎలా ఏర్పాటుచేయాలి అనే అంశం మీదే ఎక్కువ దృష్టిని కేంద్రీకరించాలి. రాజకీయం వల్ల రాజ్యాంగం విఫలమయ్యే పరిస్థితి మున్ముందు తలెత్తకుండా, అది అవాంఛనీయ విపరీత పరిణామాలకు దారితీయకుండా చేయాలి.

**రాజీలేని పోరాటవాదిగా లోహియా వ్యవహరించటం, నెహ్రూ తన సుదీర్ఘ పాలన తర్వాత వారసత్వం దిశగా వెళ్తున్న పార్టీని అడ్డుకోలేకపోవటం మార్పును మరో శతాబ్దానికి వాయిదా వేసింది.**

వ్యవస్థలో ప్రజలు ప్రభువులుగా 'స్వయందిద్దుబాటు' చేసుకోగలిగిన వ్యవస్థల్ని నిర్మించాల్సి ఉంది. మూడో అంచె పాలనావ్యవస్థను సాధించుకోవాలి. పరస్పరం ఘర్షణ పడుతున్న భిన్నవర్గాల ప్రయోజనాలను సమన్వయం చేయటం రాజకీయం ప్రధాన కర్తవ్యం అని ఇప్పటివరకూ అధికారంలో ఉన్న పార్టీలు విస్మరించాయి. ఓటు బ్యాంకు రాజకీయాల కోసం కులాన్ని, మతాన్ని ఘనీభవింప చేసే వ్యూహాన్ని అనుసరిస్తూ దేశప్రయోజనాలకు తూట్లు పొడుస్తున్నాయి. పుట్టుకతోనే ఓ బిడ్డ భవిష్యత్తు నిర్ణయమైపోయే అనాగరిక, రాచరిక సంస్కృతులను పెంచి పోషిస్తున్నాయి. కేవలం కొద్దిమందికి మాత్రమే ప్రయోజనం చేకూర్చే రిజర్వేషన్లను గొప్ప సామాజిక మార్పుగా చూపిస్తూ మభ్యపెడుతున్నాయి. టికెట్ల కేటాయింపులో సైతం అణగారిన వర్గాలకు, మహిళలకు నామమాత్రంగా తప్ప అవకాశం ఇవ్వటంలేదు. అవకాశాలున్నవారికే అవకాశాలు దక్కే ఆధిపత్య వ్యవస్థను పెంచుతున్నారు. సామాన్యులెవరూ ఎన్నికల్లో గెలిచే అవకాశం లేకుండా మద్యం, డబ్బు వెదజల్లే రాజకీయ వాతావరణాన్ని పాదుకొల్పారు. ఎన్నికల్లో భారీగా డబ్బు వెదజల్లి గెలవటం, ఆ తర్వాత కేంద్రీకృత అధికార వ్యవస్థ ద్వారా తెగబడి దోచుకోవటం, తిరిగి వారసులను తీసుకురావటం ఓ విషవలయంలా మనదేశాన్ని నాశనం చేస్తున్నాయి. దీన్ని మార్చి ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, మహిళలకు పూర్తిస్థాయి అవకాశాలు రావాలంటే, ఎన్నికల వ్యవస్థను సమూలంగా ప్రక్షాళన చేయాలి. అందరి ఓటుకూ విలువ ఉండేలా, ఓట్ల శాతాన్ని బట్టి సీట్లు లభించేలా దామాషా విధానాన్ని ప్రవేశపెట్టాలి. అప్పుడే లోహియా కల నెరవేరుతుంది. ఎంత నిజాయతీపరులైనా రాజకీయాల్ని వ్యవస్థీకృతంగా మార్చకుండా

మార్పులు సాధించలేరనటానికి ఈ 62ఏళ్లలో మనకు ఎన్నో నిదర్శనాలు కన్పించాయి, కన్పిస్తాయి.

తన పొరపాట్లను హుందాగా ఒప్పుకోవటానికి కూడా లోహియా ఎన్నడూ వెనుకంజ వేయలేదు. దేశవిభజన సమయంలో గాంధీజీ బాటలో తాను కూడా తటస్థవైఖరి తీసుకోవటం తప్పిదమని లోహియా అంగీకరిస్తారు. ఏ స్వార్థంలేని తనలాంటి నిజాయతీపరులే నిజాలు చెప్పలేకపోతే అది దేశానికి క్షేమకరం కాదంటారాయన. నాయకుడు గాలిమరలా కాకుండా దిక్సూచిలా వ్యవహరించాలని లోహియా చాటిచెబుతారు. ప్రజాస్వామ్యంలో ప్రజాభిప్రాయమే అంతిమమైనప్పటికీ, మభ్యపెట్టటం లేదా ఉద్రేకాలను రెచ్చగొట్టటం వంటి సందర్భాలలో ప్రజాభిప్రాయం హేతుబద్ధంగా లేదనుకుంటే, విభేదించైనా దిశానిర్దేశం చేయాల్సిన బాధ్యత నాయకులది, పార్టీలది అని లోహియా జీవితం స్పష్టంచేస్తుంది. పార్టీల్లో, నాయకుల్లో అలాంటి విలువల్ని ప్రోత్సహించాల్సిన బాధ్యత తమకు కూడా ఉందని పౌరులు గుర్తించాలి. తాత్కాలిక ఉద్రేకాలతో, అవసరాలతో పార్టీల్ని, నేతల్ని గాలిమరలుగా మార్చాలనుకుంటే అంతిమంగా ప్రజాస్వామ్య వ్యవస్థను మనమే నాశనం చేసుకున్నవారమవుతాం. విలువల పట్ల రాజీపడని లోహియా వంటి నేతల్ని పెంపొందించుకోవటం, ప్రోత్సహించటం, అలా రూపుదిద్దుకోవటం పౌరసమాజం ఓ బాధ్యతగా తీసుకోవాలి.

లోహియా నాణ్యమైన విద్య, ఆరోగ్యం, ఉపాధి అవకాశాల గురించి పెద్ద ప్రస్ఫుటంగా చెప్పలేదు. రాజకీయాలకు కేంద్రబిందువుగా విద్య ఉండాలని, నాణ్యమైన విద్య, ఆరోగ్యం వంటి మెరిట్ సేవల్ని ఉచితంగా అందించాలని నిర్దిష్టంగా దృష్టిపెట్టినట్టు కన్పించదు. కూడు, గుడ్డ, నివాసం ఇవ్వటం త్వరితగతిన పూర్తయ్యాక బహుశా స్వదేశీ ప్రభుత్వాలు విద్య, ఆరోగ్యం ఇస్తాయని, ఆ మాత్రం కూడా చేయలేవా అని భావించి ఉంటారు. కానీ మన పాలకులు అది మాత్రం చేయరని ఊహించి ఉండరు. చివరికి అవిద్య, అనారోగ్యం కూడా ఈవేళ మనదేశానికి పెనుసవాళ్లుగా మారాయి. మన జనాభాలో ఈరోజు దాదాపు 73శాతం వరకూ యువత ఉన్నా, 2039నాటికి అగ్రరాజ్యంగా రూపుదిద్దుకునే అవకాశాలు పుష్కలంగా ఉన్నా అవిద్య, అనారోగ్యం మనదేశ శక్తిని హరిస్తూ ఆందోళన కలిగిస్తున్నాయి. దీన్ని సరిచేసే దిశగా పటిష్ట చర్యలు చేపట్టటం అత్యవసరం. విద్య, ఆరోగ్యం, ఉపాధి అవకాశాల కల్పనకు పెద్దఎత్తున నిధుల కేటాయింపు, వాటి అమలుకు యుద్ధప్రాతిపదికన సంస్థాగత ఏర్పాట్లు కావాలి. రాజకీయం, పాలన మారాలంటే ప్రజలు ఆరోగ్యంగా, సృజనాత్మక చైతన్యవంతులుగా ఉండటం ఎంతో అవసరం.

జాతిహితం కోసం శ్రమించినవారిని, జాతి గతిని ప్రభావితం చేసిన అంశాలను స్మరించుకోకపోతే ఆ జాతి పేదదైపోతుంది. భారత రాజ్యాంగం వజ్రోత్సవాన్నయినా, లోహియా శతజయంతినైనా విధిగా జరుపుకోవాలి. అలాగే భరతమాత, జాతీయ జెండా, లోహియా, భగత్‌సింగ్, అంబేద్కర్, గాంధీ, ఫూలే తదితరుల్ని ఆరాధించటం మినహా వారి విలువలను ఆచరించకపోతే జాతి నిస్తేజంగా మిగిలిపోతుంది. అధికారాన్ని ప్రజలకు బదిలీ చేసి, పుట్టుకతో వివక్షలేకుండా అందరికీ ఎదిగే అవకాశాలున్న వ్యవస్థను సాధించుకునేందుకు మనుపెన్నడూలేనన్ని మానవ,శాస్త్రసాంకేతిక వనరులు మనకు ఈవేళ ఉన్నాయి. "ఇప్పుడు కాకపోతే ఇంకెప్పుడు? మనం కాకపోతే ఇంకెవరు?" అని ప్రశ్నించుకుని ముందుకొచ్చి రాజకీయాన్ని మార్చుకోవటమే లోహియాకు సిసలైన శతజయంతి నివాళి.

(మార్చి 23, 2010- లోహియా శతజయంతి సంవత్సరం ముగింపు సందర్భంగా) ❑

## 14 (ఎఫ్) తొలగించాలని అసెంబ్లీలో తీర్మానాన్ని స్వాగతించిన లోక్‌సత్తా

### పార్టీలు విద్వేషాల్ని రెచ్చగొట్టకుండా అందరికీ న్యాయం జరిగేలా వ్యవహరించాలని విజ్ఞప్తి

1975, రాష్ట్రపతి ఉత్తర్వుల్లోని 14 (ఎఫ్) నిబంధనను తొలగించాలని కోరుతూ అసెంబ్లీ తీర్మానం చేయటాన్ని లోక్‌సత్తా పార్టీ స్వాగతిస్తోంది. ఇదే అంశంపై లోక్‌సత్తా తరుపున తీర్మానం ప్రవేశపెట్టటానికి అనుమతినివ్వాలని ఫిబ్రవరి 17, 2010న లోక్‌సత్తా ఎమ్మెల్యే జేపీ స్పీకర్‌కు నోటీసును కూడా ఇచ్చారు.

హైదరాబాద్‌లో జరిగే పోలీసు నియామకాలు జోనలైజేషన్ పరిధిలోకి వచ్చేందుకు వీలుగా 14 (ఎఫ్)ను తొలగించటం వల్ల ఇతర ప్రాంతాలకు అన్యాయం జరుగుతుందని విద్వేషపూరిత ప్రచారం చేయటం తగదు. హైకోర్టు ఉత్తర్వుల వల్ల 2001-08 సంవత్సరాల మధ్య స్థానిక క్యాడర్లుగానే పోలీసు అధికారుల నియామకం జరుగుతున్నప్పటికీ ఎటువంటి సమస్యా తలెత్తలేదు. కాబట్టి 14 (ఎఫ్)ను తొలగించటమే అవసరం. పార్టీలు ప్రాంతాలవారీగా పరస్పర విరుద్ధమైన రీతిలో వ్యవహరించటం తగదు. ఒక స్పష్టమైన వైఖరితో ప్రాంతాలకతీతంగా అందరికీ న్యాయం జరిగే రీతిలో వ్యవహరించాలి. ❑

# మహిళా నిరక్షరాస్యత

స్వాతి మరియు అనితలది మహారాష్ట్రలోని ఒక గ్రామీణ ప్రాంతం. వీళ్ళిద్దరికి ఒక విషయంలో సారూప్యత ఉంది. అది ఏంటంటే ఇద్దరు 8వ తరగతి తరువాత చదువు మానేశారు వాళ్ళకు చదువుకోవాలనే కోరిక చాలా బాగా ఉంది. ఇంకా చదువుకోవాలనే కోరిక గురించి వారితో మాట్లాడినపుడు వారిద్దరు చాలా ఆసక్తిగా మాట్లాడారు. వారి తల్లిదండ్రులకు కూడా వారిద్దరిని చదివించాలని ఉంది. కాని పరిస్థితులు దీనికి అనుకూలించడం లేదు.

ఇద్దరు అమ్మాయిలు కూడా ఒకే రకమైన ఇబ్బందిలో ఉన్నారు. ఇద్దరికీ 8వ తరగతి వరకు పాఠశాల వారి ఊరిలో కానీ దగ్గరలో కానీ ఉంది. ఉన్నత పాఠశాల మాత్రం కొంచెం దూరంగా ఉంది. వారికి పాఠశాలకు వెళ్ళెందుకు ఉన్న ఒకే ఒక ఆధారం రాష్ట్ర ప్రభుత్వంచే నడపబడే బస్. ఉదయం పాఠశాలకు వెళ్ళేటప్పుడు అంత ఇబ్బంది ఉండదు కానీ సాయంత్రం పాఠశాల నుంచి ఇంటికి వచ్చేటప్పుడు వారు బస్ కోసం కొన్ని గంటలు ఎదురు చూడవలసి ఉంటుంది. ఏదైనా కారణం చేత బస్ రాకపోతే, (ఇది చాలా సార్లు జరుగుతుంది) వారు చీకటిలో ఇంటికి నడిచి రావలసి ఉంటుంది. దీనికి వారి తల్లిదండ్రులు భయపడుతున్నారు. అందువలన వారికి ఉన్న ఒకే ఒక అవకాశం ఏంటంటే చదువు మానేయటం.



దీనికంతటికి విరుద్ధంగా, ఒక అమ్మాయి వాళ్ళ అన్నయ్య/తమ్ముడికి ఈ కష్టం లేదు. అతను పాఠశాల అయిపోయిన వెంటనే ఏదో ఒక ట్రక్కు ఎక్కి ఇంటికి వచ్చేస్తాడు. కానీ ఈ అవకాశం అమ్మాయిలకు లేదు.

### బాధాకరమైన పరిస్థితి

బాధాకరమైన విషయం ఏంటంటే, ముంబైలాంటి నగరంలో ఎంత తెలివైన వాళ్ళను కలుస్తారో ఈ ఇద్దరు అమ్మాయిలు కూడా అంత తెలివైన వారు. వీరు భవిష్యత్‌లో డాక్టర్‌లు, ఇంజనీర్‌లు ఎందుకు కాలేక పోతున్నారు అంటే వీరికి వారి గ్రామం నుండి పాఠశాలకు వెళ్ళటానికి సరైన రవాణా సదుపాయాలు లేకపోవటం వలన ఇంకా విషయం ఏంటంటే వీరు ఉండే గ్రామాలు మాహరాష్ట్రలోని మరీ మారుమూల గ్రామాలు కావు. స్వాతి ఉండే గ్రామం నుండి పుణేకు గంట ప్రయాణం. స్వాతి మరియు అనితల పరిస్థితే ఇలా ఉంటే ఇంకా ఎన్ని లక్షల మంది సరైన రవాణా సదుపాయం లేక ఇబ్బంది పడుతున్నారో ఆలోచించండి.

మనకు తెలిసిన ఇంకో విషయం ఏంటంటే 8వ తరగతి కంటే ముందే చాలా మంది ఆడపిల్లలు పాఠశాలలో సరైన మల, మూత్ర విసర్జనశాలలు లేక చదువు మానేస్తారు. అసర్ (సంవత్సరపు చదువు నివేదిక - ఎ.ఎస్.ఇ.అర్) కొత్త నివేదిక ప్రకారం మనదేశంలో దాదాపు 50 శాతం ప్రభుత్వ పాఠశాలల్లో మాత్రమే టాయిలెట్స్ ఉన్నాయి. అందులో 40 శాతం పాఠశాలలో అమ్మాయిలకు విడిగా టాయిలెట్స్ లేవు. అమ్మాయిలకు విడిగా టాయిలెట్స్ ఉన్న పాఠశాలల్లో 12 నుంచి 15 శాతం వరకు తాళం వేసి ఉన్నవి. మరియు కేవలం 30 నుంచి 40 శాతం వరకు మాత్రమే ఉపయోగించుటకు అనువుగా ఉన్నాయి. బీహర్ లోని టాయిలెట్స్ ఉన్న పాఠశాలల్లో కొద్ది రోజులలోనే వాటి తలుపులు దొంగిలించారు. లేదా వాటిని ఉపయోగించడానికి అనువుగా లేకుండా పగులకొట్టారు.

అమ్మాయిలు పెద్ద అయ్యేసరికి చదువు మానేయటానికి ఒకానొక ముఖ్య కారణం ఏంటంటే పాఠశాలలో టాయిలెట్స్ లేకపోవటం టాయిలెట్స్ లేకపోవడం వలన ముంబై నగరంలో కూడా నగరపాఠశాలలో చదువుతున్న అబ్బాయిల కంటే అమ్మాయిలు ఎక్కువగా చదువు మానేస్తున్నారు.

అసర్ నివేదిక దేశంలోని చదువు యొక్క స్థితిని ఎప్పటికప్పుడు గుర్తు చేస్తుంది. 2009వ సంవత్సరంలో అసర్ 16 వేల గ్రామాలు, 3 లక్షల కుటుంబాలు మరియు 7లక్షల పిల్లలను సర్వే చేసింది. ఇంత పెద్ద ఎత్తున ప్రభుత్వేతర సంస్థ ఏది

చేయలేదు. అందువలన ఈ నివేదికకి అంత ప్రాముఖ్యత. ప్రతి సంవత్సరం అసర్ నివేదిక మనకు ఒక విషయం గుర్తు చేస్తుంది. అది ఏంటంటే చదువు "సంఖ్యలకు" లేక "ఎంత మంది పిల్లలు పాఠశాలలో చేరుతున్నారు" అని కాదు "ఎంత బాగా చదువు నేర్చుకుంటున్నారు" అన్నది ముఖ్యం, కొన్ని రాష్ట్రాలలో పరిస్థితి మెరుగవుతున్నా కానీ, చదువు పరిస్థితి భయంకరంగా వెనుకబడి ఉంది.

పాఠశాలలో చదువు మరియు లెక్కల గురించి ఇచ్చిన నివేదిక ప్రకారం ప్రభుత్వ పాఠశాలలో 5వ తరగతి చదువుతున్న విద్యార్థులలో సగంకన్నా ఎక్కువ మంది 2వ తరగతి పుస్తకం చదవలేరు. దీని అర్థం ఏంటంటే 10 సంవత్సరాల పిల్లవాడు 7 సంవత్సరాల పిల్లవాడు చదవవలసిన పుస్తకం చదవలేడు. ఈ విద్యార్థులు ఏమి నేర్చుకుంటున్నారు? లెక్కల ప్రకారం పాఠశాలలో చేరుతున్న విద్యార్థుల సంఖ్య పెరగటం మరియు విద్యార్థుల హాజరు పెరగటం వలన ఉపయోగం ఏమిటి?

### కలవర పెడుతున్న ధోరణి

పిల్లలు – చాలా అపురూపమైన వారు పాఠశాలలో నేర్చుకోనివి డబ్బులు కట్టి ప్రైవేటు ట్యూషన్‌లో నేర్చుకుంటున్నారు. ఇంకా బాగా కలవరపెడుతున్న విషయం ఏంటంటే ప్రైవేట్ పాఠశాలలో 1వ తరగతి చదువుతున్న నలుగురిలో ఒక విద్యార్థి ప్రైవేట్ ట్యూషన్‌కి పంపబడుతున్నారు. అదే ప్రభుత్వ పాఠశాలలకు వచ్చేసరికి ఇది 17 శాతంగా ఉంది. దీనిని మీరు ఊహించగలరా? 6 సంవత్సరాల పిల్లలను ప్రైవేట్ ట్యూషన్స్‌కి పంపుతున్నారు. అదే 8వ తరగతికి వచ్చే సరికి మూడింతల ఒక వంతు కంటే ఎక్కువ మంది పాఠశాలలో నేర్పనివి ప్రైవేట్ ట్యూషన్స్‌లో నేర్చుకొంటున్నారు. ఒకసారి పేదప్రజల యొక్క ఖర్చు చూస్తే వారి సంపాదనలో కొంత పెద్ద మొత్తం ఈ ప్రైవేట్ ట్యూషన్స్‌కు వెళుతుంది అని మనకు అర్థమవుతుంది. వారు చదువు ఉంటే బీదరికం నుండి బయటపడవచ్చు అనే అభిప్రాయంలో ఉన్నారు. కానీ చదువు సరిగా లేని పిల్లలు చదువు సరిగా ఉన్న పిల్లలతో ఎప్పటికి పోటీ పడలేరు.

అదృష్టవశాత్తు మొత్తం అసర్ నివేదిక నిరాశగా లేదు. ఒక మంచి విషయం ఏంటంటే బీహర్‌లో 11నుంచి 14 సంవత్సరాల వయస్సు గల అమ్మాయిలలో చదువు మానేసేవారి శాతం 2006లో 17.6 శాతం ఉంటే అది 2009కి వచ్చే సరికి 6శాతంకి పడిపోయింది. కాబట్టి బీహర్ ఏదో కొంచెం బాగా చేస్తోంది. బీహర్‌లో మనం ఇప్పుడు గమనించేది ఏంటంటే అమ్మాయిలు సైకిల్ మీద ఉన్నత పాఠశాలకు వెళుతున్నారు, 8వ తరగతి ఉత్తీర్ణత అయిన వాళ్ళకు ప్రభుత్వం సైకిళ్ళను అందిస్తుంది.

పిల్లలను బాగా చదివించాలనే కోరిక చాలా మంది భారతీయ కుటుంబాలలో కనపడుతుంది. తల్లిదండ్రులు కొన్ని త్యాగాలు చేసి వారి పిల్లల భవిష్యత్ కోసం ఆదా చేసి ఖర్చు చేస్తారు. బాగా బీదవాళ్ళు, ఇంకా ఉండటానికి సరైనటువంటి ఇల్లు లేని వారు కూడా వారి పిల్లలను పాఠశాలకు పంపించటానికి ప్రయత్నిస్తారు. పాఠశాలలో చేరుతున్న విద్యార్థుల సంఖ్యే దీనికి నిదర్శనం.

ఇప్పుడు ముఖ్యంగా ఆడపిల్లల చదువుకు కావలసినవి ఏంటంటే మంచి చదువు, టాయిలెట్స్, మంచి నీరు మరియు రవాణా సదుపాయం, ఉపాధ్యాయులలో విద్యార్థులు ఏమి నేర్చుకోవాలో బాగా తెలిసిన వారు, గమనించదగినటు వంటి మార్పులు రాకపోతే పైన చెప్పినవి ఉన్నా సరిపోవు.

భారతదేశంలో భారతీయుల చదువుకు, పై చదువులకు పెడుతున్న సొమ్ము లేక చదువుల కోసం ధనవంతుల పిల్లలను విదేశాలకు తీసుకువెళ్ళే ప్రైవేట్ సంస్థల కంటే, చాలా తేలికైన సామాన్యమైనటువంటి పనులు చాలా చేయవలసి ఉంది. ❑

## నేరస్తుల్ని నిరోధించే చట్టం పట్ల హర్షం

నేరస్తులు, సంఘవిద్రోహులు, మతతత్వ శక్తులు పోటీచేయకుండా చట్టం తెస్తామని భారత న్యాయమంత్రి చేసిన ప్రకటనను లోక్‌సత్తా స్వాగతిస్తోంది. జాతీయ సలహామండలి సభ్యులుగా తమ పార్టీ అధ్యక్షుడు డా॥ జయప్రకాష్ నారాయణ్ చేసిన కీలక సిఫార్సుల్లో ఇదొకటి. లోక్‌సత్తా కృషి వల్ల అభ్యర్థులు తమ నేరచరిత్ర వివరాల్ని చెప్పటం ఈవేళ తప్పనిసరి అయింది. నేరచరితులెవరికీ ఎన్నికల్లో లోక్‌సత్తా పార్టీ టికెట్టునివ్వలేదు.

## సూచన

**మీ జిల్లాలో లోక్‌సత్తా పార్టీ నిర్వహించిన కార్యక్రమాలు, సాధించిన విజయాలు తదితర సమాచారాన్ని తప్పనిసరిగా ఫొటోలతో పాటు ప్రతినెలా 10వ, 25వ తేదీల్లోగా పంపించండి. వీలువెంబడి వాటిని వరుసగా ప్రచురిస్తాం. స్థానికంగా మీ కార్యక్రమాల్ని రాష్ట్రవ్యాప్తంగా అందరికీ తెలియజేసేందుకు ఈ అవకాశాన్ని వినియోగించుకోండి.**

**వివిధ అంశాలపై మీరడిగే ప్రశ్నలకు డా॥ జేపీ సమాధానాలిస్తారు. ప్రచురించబడిన ప్రతి ప్రశ్నకు రూ॥ 100/- పారితోషికం ఇవ్వబడును**

# సర్వజనసత్తా

**ఫిబ్రవరి 7, 2010 తేది నుండి ఏప్రిల్ 1వ తేదీ వరకు ఉత్తరాంధ్ర, కోస్తాంధ్ర, రాయలసీమ జిల్లాలలో**

**సర్వజనసత్తా పర్యటనలు తదితర అంశాలు: మొదటి నివేదిక**

## లోక్‌సత్తాపార్టీకి స్ఫూర్తి : గాంధీ, అంబేద్కర్‌ల రాజకీయం

గాంధీజీ మన జాతిపిత. స్వాతంత్ర్యోద్యమ సారథి. రాజకీయ, సామాజిక రంగాలలో విలువలకి ప్రతీక. ఈ స్ఫూర్తిని మనం అందిపుచ్చుకోవాలి, కొనసాగించాలి. గాంధీజీ రాజకీయ కార్యకలాపాలకి ఒక పవిత్రతనీ, ఒక గౌరవాన్ని కల్పించారు. రాజకీయాన్ని సమాజహితం కోసం చేసే పవిత్ర కార్యకలాపంగా నిర్వహించారు. అదే మనకు బాట కావాలి. పలు మతాలు, కులాలు, భాషలు, ప్రాంతాలుగా ఉన్న ప్రజల్ని ఒక జాతిగా సమీకరించి స్వతంత్రపోరాటాన్ని ఒక జాతీయోద్యమంగా నిర్వహించారు. మనమంతా భారతీయులం అన్న భావనని పాదుకొల్పారు. ఈ జాతీయ దృక్పథాన్ని మనం కోల్పోతే దేశం ఒకటిగా ఉండదు. మనకు దేశం ముఖ్యం కావాలి. పార్టీ ప్రయోజనాలకంటే దేశ ప్రయోజనాలు మిన్న కావాలి.

> **రాజకీయపార్టీలు కొందరు వ్యక్తుల ప్రయివేటు ఆస్తి కాకూడదు. సమాజహితం కోసం చేసే రాజకీయంలో, పార్టీల అభ్యర్థుల ఎంపికలో ప్రజల పాత్ర ఉండాలి. పార్టీల అభ్యర్థుల ఎంపికలో ప్రజలకు భాగస్వామ్యం కల్పించాలని మన దేశంలో తొలిసారి సూచించింది అంబేద్కర్. అది మనకు స్ఫూర్తి కావాలి.**

అంబేద్కర్ మన రాజ్యాంగ నిర్మాత. రాజ్యాంగ రచనకు సారథి. పుట్టుకతో వివక్షపై అవిశ్రాంతంగా పోరాడిన యోధుడు. జాతీయోద్యమ విలువలకి, ఆకాంక్షలకి రాజ్యాంగంలో వ్యవస్థాగత రూపం ఇచ్చారు. పుట్టుకతో వివక్ష ప్రజాస్వామ్యానికి మాయనిమచ్చ. దీనిని తొలగించడానికి ఆయన జీవితం అంతా పోరాడారు. కులనిర్మూలన కోసం, పుట్టుకతో వివక్ష తొలగింపు కోసం, మంచి ప్రజాస్వామ్య వ్యవస్థల కోసం సాగించే పోరాటానికి అంబేద్కర్ మనకు స్ఫూర్తినిస్తారు. ప్రజాస్వామ్యం మంచి ఫలితాలను ఇవ్వాలంటే తగిన రాజ్యాంగ వ్యవస్థలు, పాలనా వ్యవస్థలు, సేవలను అందించే వ్యవస్థలు ఉండాలి. మన దేశంలో ప్రజాస్వామ్యం నిలదొక్కుకోగలిగిందంటే మన రాజ్యాంగంలో అందుకు తగిన వ్యవస్థలను రూపొందించినందువల్లనే. మంచి ప్రజాస్వామ్యానికి మనం చేసే కృషికి, మంచి పాలనా వ్యవస్థలు, సేవలు అందించే వ్యవస్థల రూపకల్పనకు అదే మనకు స్ఫూర్తినిస్తున్నది.

రాజకీయపార్టీలు కొందరు వ్యక్తుల ప్రయివేటు ఆస్తి కాకూడదు. సమాజహితం కోసం చేసే రాజకీయంలో, పార్టీల అభ్యర్థుల ఎంపికలో ప్రజల పాత్ర ఉండాలి. పార్టీల అభ్యర్థుల ఎంపికలో ప్రజలకు భాగస్వామ్యం కల్పించాలని మన దేశంలో తొలిసారి సూచించింది అంబేద్కర్. అది మనకు స్ఫూర్తి కావాలి. మంచి ప్రజాస్వామ్యానికి మంచి రాజకీయం, వివక్షతకు తావులేని వ్యవస్థాగత ఏర్పాట్లు అవసరం. ఇందులో ఒకటి లేకుండా మరొకటి కొనసాగదు. మంచి రాజకీయ వ్యవస్థ ఉన్నా తగిన వ్యవస్థాగత ఏర్పాట్లు లేకపోతే ఫలితాలు ప్రజలకు అందవు. మంచి వ్యవస్థాగత ఏర్పాట్లు ఉన్నా మంచి రాజకీయం లేకపోతే అది నిరుపయోగం అవుతుంది. అందుచేత ఈ రెండింటినీ మనం అనుసంధానం చేయాలి. అందుకు గాంధీజీ, అంబేద్కర్‌లు మనకు స్ఫూర్తి కావాలి.

## ప్రధాన ఉద్ధేశ్యం :

లోక్‌సత్తా పార్టీ భారతదేశ ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగాన్ని విశ్వసిస్తూ జాతీయ సమగ్రతకు లౌకికవాదానికి, నూతన రాజకీయ సంస్కృతిని, నైతిక విలువలతో కూడిన నాయకత్వాన్ని దేశానికి అందించాలని సంకల్పించింది. భావవాదానికి, స్వేచ్ఛకు, సమానత్వం కొరకు మన పార్టీ నిబంధనావళిలో పార్టీ సంస్థాగత నిర్మాణంలో, స్థానిక సంస్థల చట్టసభల ఎన్నికలలో పోటీచేయు అభ్యర్థుల ఎంపిక వంటి విషయాలలో ఎస్.సి.,ఎస్.టి., బి.సి., మైనారిటీలకు అన్ని స్థాయిలలో సమాన అవకాశాలు కల్పించి ప్రజాస్వామిక రాజకీయ పార్టీగా రూపుదిద్దుకున్నాం. మన సమాజంలో పుట్టుకతో వివక్ష ఇంకా కొనసాగుతోంది. ఇది అంతరాలకు, అంతర్గత విభేదాలకు కారణంగా వుంది. ప్రస్తుత రాజకీయం దీన్ని తన స్వప్రయోజనాలకు ఉపయోగించుకుంటూ తాత్కాలిక ఉపశమన చర్యలతో, ప్రలోభాలతో నరిపెట్టుకుంటున్నది. పుట్టుకతో వివక్ష అనాగరికమైనది. ప్రజాస్వామ్య విరుద్ధమైనది. మానవ హకుల్ని ఉల్లంగించేది. కులవివక్షలు లేని సమాజాన్ని సాధించేందుకు, ఏక సమాజంగా పునర్వ్యవస్థీకరించేందుకు, లోక్‌సత్తా సంస్కరణోద్యమాన్ని చేపడుతుంది. లోక్‌సత్తా పార్టీ ప్రధానంగా పుట్టుకతో వివక్షతకు తావులేకుండా అందరికీ ఎదిగే అవకాశాల రూపకల్పనలో విద్య, ఉపాధి, ఆరోగ్యం, సంపద సృష్టించుకునే

స్వేచ్ఛను కల్పించి ఒక రాజకీయ పరిష్కారాన్ని సూచించింది. 60 ఏళ్ళ మన భారత రాజ్యాంగ వ్యవస్థలో ఎస్.సి.,ఎస్.టి., బి.సి., మైనారిటీలు సామాజిక, ఆర్థిక, రాజకీయ, సాంస్కృతిక సమానత్వం సాధించుటకు రాజ్యాంగం కల్పించిన హక్కుల సాధనకు, ఆదేశిక సూత్రాల అమలుకు ఎన్నో ఉద్యమాలు, పోరాటాలు ప్రత్యక్షంగా, పరోక్షంగా చేసారు. అనేక రాజకీయ పార్టీలలో భాగాస్వాములైనారు. మార్క్సువాద పార్టీలలో ముఖ్యంగా నక్సలైట్ ఉద్యమాలలో కూడా పాల్గొని ఎందరో జీవితాలను పణంగా పెట్టి త్యాగాలు చేసారు, ప్రాణాలను పోగొట్టుకున్నారు. సంప్రదాయ రాజకీయ పార్టీలలో ఆయా సామాజిక వర్గ నాయకులు ఆ పార్టీల ప్రతినిధులుగా చెంచాలుగా, దోపిడీదారులుగా మారి కేవలం ఓటుబ్యాంకు రాజకీయాలనే కొనసాగించేలా చేసారు. స్వాతంత్ర్యానంతరం ఎక్కువ కాలం పరిపాలించిన కాంగ్రెస్ పార్టీ బ్రిటీష్‌తరహా పాలనను మాత్రమే కొనసాగించింది. కాని ఈ వర్గాలకు చేసింది ఏమి లేదు.

నేటికి రాజ్యాంగ హక్కుల అమలు పూర్తిస్థాయిలో జరగలేదు. రిజర్వేషన్లు ఒక ప్రహసనంగా మారిపోయాయి. బి.సి.లకు మండల కమీషన్ ద్వారా విద్య, ఉద్యోగాలలో రిజర్వేషన్లు కల్పించినప్పటికీ రాజకీయ రిజర్వేషన్లు ఇవ్వడానికి మాత్రం నిరాకరిస్తున్నారు. సామాజిక వెనుకబాటు తనం కారణంగా వీరికి తాత్కలిక పరిష్కారాలు చూపించి బిచ్చగాళ్ళుగా, బానిసలుగా తయారు చేసారు. అందుకే 60 ఏళ్ళ తరువాత కూడా ఎన్ని ప్రత్యేక ప్యాకేజీలు, సదుపాయాలు నేటి నిర్బంధ విద్యాహక్కు చట్టం కల్పించినప్పటికీ దారిద్ర్యరేఖకు దిగువన విద్య, అవకాశాలు, భూమి లేని వ్యవసాయ కూలీలుగా, అసంఘటిత రంగంలో కార్మికులుగా తరతరాల వారసత్వం అదే దుర్భర జీవితాలను కొనసాగిస్తున్నారు. ముస్లిం మైనారిటీలు సచార్ కమిటీ నివేదిక ఆధారంగా రానున్న పదేళ్లలో ఎస్.సి.,ఎస్.టి.ల కంటే హీనమైన స్థితికి చేరుకుంటారని మరియు ఆర్థిక అసమానతలలో, విభిన్నవృత్తులలో, విద్యలో వెనుకబడి వున్నారని, బి.సి. లు మైనారిటీలు కూడా తాము సామాజికంగా వెనుకబడి వున్నామని మాకు ఎస్.సి స్టేటస్ కల్పించాలని అలాగే అగ్రవర్ణ పేదలు కూడా రిజర్వేషన్లు కావాలని డిమాండ్ చేస్తున్నారు. దళితుల, ఆదివాసీల, మైనారిటీల అభ్యున్నతి కోసం పిల్లల భవిష్యత్తు కోసం రాజ్యాంగ హక్కుల కోసం రక్షణ కోసం ఉద్యమిస్తున్నారు.

దశాబ్దాలుగా హక్కుల సాధనకు, ఆత్మగౌరవం కొరకు, రాజ్యాధికారం కోసం డా॥ బి.ఆర్ అంబేద్కర్ ఆలోచనా విధానాన్ని, రాజకీయ సిద్ధాంతాన్ని పుణికి పుచ్చుకుని ప్రజాస్వామిక పద్ధతులలో ఏకమొత్తు ఒక మేధావి వర్గాన్ని, పోరాట పంథాలను దళిత వర్గం తయారు చేసుకుంటోంది. అందుకే సంప్రదాయ రాజకీయ పార్టీలు ఎప్పటికప్పుడు రాజకీయ ఎత్తుగడలు వేస్తూ వీరిని ఓట్లకు అమ్ముడుపోయేలా ధన రాజకీయాలు, కుల, వర్గ రాజకీయాలు చేస్తున్నారు. పవిత్ర వ్యాసాంగంగా సాగాల్సిన రాజకీయం పూర్తిగా సంక్షోభంలో పడింది. కులసంఘాలలో విద్యావంతులు, మేధావులు తమ వెనుకబాటు తనానికి కారణాలు వెతుకుతూ వారి సమాజాన్ని జాగృతం చేస్తున్నారు. కుల సంఘాల ఉద్యమాలు ఆత్మగౌరవం కోసమే అయినా దిశ- దశ లేని సిద్ధాంతం, నాయకత్వ లోపం, ఆర్థిక తదితర ఇబ్బందుల వలన ముందుకు సాగలేకపోతున్నారు. దురదృష్టం కొలది రాజకీయ పార్టీల ఉచ్చులోపడి మోసపోతు మరోవైపున కొందరు నాయకులు రాజకీయ పార్టీల దళారులుగా మారిపోతున్నారు. ఈ పరిణామం వారి ఆత్మగౌరవాన్ని కించపర్చడమే కాకుండా యావత్ సమాజం కలుషితమైనట్లు భావించేలా చేస్తున్నారు. ఎస్.సి.,ఎస్.టి., బి.సి., మైనారిటీలు ఒక వేదికగా సంఘటితం కావల్సినది పోయి తలో దారి వెతుక్కుంటూ గమ్యాన్ని చేరుకోలేకపోతున్నారు. మరికొందరు నిరాశానిస్పృహలకు లోనై సంప్రదాయ రాజకీయ పార్టీలలో అధికారం, పదవుల కోసం ప్రాకులాడుతున్నారు.

> **నేడు కొత్త తరానికి సంప్రదాయ రాజకీయ పార్టీలపైన, నాయకత్వంపైన నమ్మకం పోయింది. పాతతరం సంప్రదాయ రాజకీయాలనే కొన సాగించాలనే అనుకుంటున్నది. అందుకు లోక్‌సత్తా పార్టీ విభిన్నమైన రాజకీయ నూతన సంస్కృతిని తీసుకువచ్చింది.**

నేడు దేశంలో ఉత్తర దక్షిణాది రాష్ట్రాలలో ఏకమొత్తం, వీడిపోతు ప్రాంతీయ వాదనలతో ప్రాంతీయ పార్టీలుగా రూపాంతరం చెందాయి. ఉత్తరప్రదేశ్‌లో మాన్యశ్రీ కాన్షీరాం, మయావతి, ములాయంసింగ్ యాదవ్, లాలుప్రసాద్ యాదవ్, రాంవిలాస్ పాశ్వాన్‌లు జనతాదళ్ నుండి విడిపోయి ప్రాంతీయ పార్టీలకు పరిమితమైనారు. దక్షిణాదిన తమిళనాడులో ద్రవిడ పార్టీలు, కర్నాటకలో దేవగౌడ, ఆంధ్రప్రదేశ్‌లో తెలుగుదేశం పార్టీలు పెట్టడానికి ఈ పెత్తందారీ, దోపిడీ అవినీతి రాజకీయాలే కారణం. తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు కీర్తిశేషులు శ్రీ యన్.టి. రామారావు ఎస్.సి.,ఎస్.టి., బి.సి., మైనారిటీ మరియు మహిళలకు పెద్ద పీట వేసి సామాజిక న్యాయాన్ని అందించి రాజకీయానికి ఒక అర్థం తీసుకువచ్చారు. కాలక్రమేణ ఎస్.సి.,ఎస్.టి., బి.సి., మైనారిటీలలో మేధావి వర్గం వాదనలను బలపర్చుకున్నాయి. బి.సి.లు రాజకీయరంగంలో ఎదుగుచున్నారు. ఎస్.సి.,ఎస్.టి., ముందుగానే చైతన్యమైన సమాజం కనుక వెరసి ఒక రాజకీయ వేదికను ఏర్పాటు చేసుకుంటున్నారు. మళ్ళీ విడిపోతున్నారు. ఎందుకంటే వీరిలో సమర్ధవంతమైన నాయకత్వం లేదు. ఇటీవల నటుడు డా॥ చిరంజీవి ఇమేజ్‌ను వాడుకుని

సామాజిక న్యాయం పేరుతో అధికారాన్ని కైవసం చేసుకోవాలని అనుకున్నారు కాని సామాజిక న్యాయం అంటే అర్థం వేరుగా ధ్వనించింది. కేవలం ఎమ్మెల్యే, ఎం.పి., కేటాయిస్తే సరిపోతుందని ఆయా కులాలలో వున్న ధనవంతులకు టికెట్లు ఇచ్చి ధనరాజకీయం చేయడం వలన విఫలమయ్యారు. చిరంజీవి నాయకుడే కాదని అది కుటుంబ పాలన మాత్రమే అని తెలుసుకుని ఆ పార్టీకి దూరమైనారు.

నేడు కొత్త తరానికి సంప్రదాయ రాజకీయ పార్టీలపైన, నాయకత్వంపైన నమ్మకం పోయింది. పాతతరం సంప్రదాయ రాజకీయాలనే కొనసాగించాలనే అనుకుంటున్నది. అందుకు లోక్‌సత్తా పార్టీ విభిన్నమైన రాజకీయ నూతన సంస్కృతిని తీసుకువచ్చింది. ఇకనుండి పోరాటాలు పరిష్కారం కాదు. ప్రజల చైతన్యమే లక్ష్యంగా లోక్‌సత్తా పార్టీ మాత్రమే రాజకీయ పరిష్కారాన్ని చూపగలదు. ఓటు తద్వారా అధికారం పార్టీ ఆలోచనా విధానం. ఒక కలం పోటుతో మన వ్యవస్థలను సమూలంగా మార్చుకోవచ్చు. పదేళ్ళ కాలంలో అందరికీ సామాజిక న్యాయం, సమాన అవకాశాలు జీవన భద్రత కల్పించవచ్చనే ప్రధాన ఉద్దేశ్యం ప్రపంచ మొట్టమొదటి సామాజిక విప్లవకారుడు గౌతమబుద్ధుని స్ఫూర్తితో బహుజనహితాయా సర్వజనసుఖాయా అను సూక్తితో లోక్‌సత్తా పార్టీలో సర్వజన సత్తా ఏర్పాటు చేయడమైనది. కుల నిర్మూలనకు, అభివృద్ధికి దేశవ్యాప్తంగా ఎస్.సి., ఎస్.టి., బి.సి, మైనారిటీలను ఒక గొడుగు కిందికి రావలసిన చారిత్రక అవసరాన్ని ఆయా సామాజిక వర్గాలలో చైతన్యం తీసుకురావడం కోసం ముఖ్యంగా అధినేత డా॥ జయప్రకాష్ నారాయణ్ యొక్క త్యాగం అపారమైన మేధా సంపత్తి ఉన్నత విలువలతో కూడిన నాయకత్వ లక్షణాలు, సాధించిన విజయాలు దేశంలో గొప్ప మార్పు తీసుకురాగలదనే నమ్మకాన్ని కలిగించటం కోసం సర్వజన సత్తా ఒక వేదికను ఏర్పాటు చేసింది.

### సర్వజన సత్తా రాష్ట్ర బృందం

| | | |
|---|---|---|
| శ్రీ ఈద చెన్నయ్య | రంగారెడ్డి | యస్.సి |
| శ్రీ అనుమోలు రాఘవయ్య | హైదరాబాద్ | ఒ.సి |
| శ్రీ కె. ఓంకార్ | కర్నూల్ | బి.సి |
| శ్రీమతి ఆర్.ఝాన్సీలక్ష్మి | విశాఖపట్నం | బి.సి |
| శ్రీ యమ్. బాలన్నదొర | పాడేరు | యస్.టి |
| శ్రీ పి. హనుమంతరావు | హైదరాబాదు | యస్.సి |
| శ్రీ మహ్మద్ రఫీ అహ్మద్ | ప్రకాశం | మైనారిటీ |
| శ్రీమతి యల్. విజయలక్ష్మి | కడప | ఒ.సి |
| శ్రీమతి వై. రమాదేవి | హైదరాబాద్ | ఒ.సి |
| శ్రీ కె.వి కృష్ణయ్య | గూడూరు | యస్.సి |
| శ్రీ భరణి వెంకటేష్ | హైదరాబాద్ | యస్.సి |
| శ్రీ ఆరీఫ్‌ఖాన్ | ఏలూరు | మైనారిటీ |

ఫిబ్రవరి 7వ తేదీనుండి ఏప్రిల్ 1తేది వరకు జిల్లా అధ్యక్ష, కార్యదర్శులకు మరియు యువసత్తా, మహిళాసత్తా నాయకులకు, జిల్లా ఇంఛార్జిలకు ప్రోటోకాల్ పద్ధతి ప్రకారం వారం రోజులు ముందుగా ఒక సర్క్యులర్ జారీ చేయడం జరిగింది. జిల్లా సదస్సులకు వివిధ ప్రజా, కులసంఘాల నాయకులను ఆహ్వానించాలని కోరడమైనది. పత్రిక, మీడియా ప్రతినిధులను కూడా ఆహ్వానించాలని కోరాం, సభా ప్రాంగణం వరకు పార్టీ జెండాలతో ప్రధాన కూడళ్ళలో అంబేద్కర్, గాంధీ విగ్రహాలకు ఇరువైపులా తోరణాలతో అలంకరించి నగరమంతా నీలిమయం చేయాలని పార్టీ కార్యక్రమాలు ప్రజలలో ఒక చర్చ తీసుకురావడం కోసం అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ర్యాలీగా సభాస్థలికి చేరుకోవడం జరిగింది. జిల్లాలో రెండు ప్రాంతాలలో (జిల్లా కేంద్రం, నియోజకవర్గం స్థాయిలలో) వేరువేరుగా సదస్సులు ఏర్పాటు చేయడం తద్వారా విస్తృతస్థాయి రాజకీయ చర్చ జరగాలని భావించింది.

జిల్లాలో పార్టీ కొరకు సర్వజనసత్తాకు పాటుపడే మంచినాయకత్వాన్ని గుర్తించడం, పార్టీ పట్ల విశ్వాసం, మంచి నాయకత్వం ఎదుగుదల మొదలైనవి మా పర్యటనలో దోహదపడ్డాయని మేము భావిస్తున్నాం. జిల్లా సదస్సుల్లో 60 ఏళ్ళ రాజ్యాంగం బి.సి.,ఎస్.టి., యస్.సి., మైనారిటీ, మరియు ఇ.బి.సి., ల స్థితిగతులు అనే అంశంపై 60 ఏళ్ళలో వివిధ రాజకీయ పార్టీలు, పాలకుల పనితీరు, బడ్జెట్లు, హక్కులు, రక్షణ తదితర అంశాలపై స్వేచ్ఛగా మాట్లాడాలి. కుల సంఘాల నాయకులకు అవకాశం ఇవ్వడం జరిగింది. లోక్‌సత్తా పార్టీ యొక్క లక్ష్యం మాటల ద్వారా, ప్రసంగాల ద్వారా తెలియజేయడం జరిగింది.

ఈ సదస్సుల నిర్వహణ ద్వారా ముందుగా మన పార్టీ నాయకులకు సర్వజన సత్తా ఆవశ్యకతను, ప్రధాన ఉద్దేశ్యాన్ని అవగాహన కల్పించడం మరియు ఆయా సామాజిక వర్గాల ఏకీకరణ ద్వారా పార్టీ బలోపేతానికి దోహదపడే విధానాలను వివరించటం జరిగింది. సర్వజన సత్తా రాష్ట్ర వ్యాప్త కార్యక్రమాలకు నాయకత్వం వహించగల బలమైన నాయత్వాన్ని గుర్తించి రాష్ట్రవ్యాప్త ఉద్యమవ్యాప్తికి 1000 మంది త్యాగంతో కూడిన, సాహసోపేతమైన సుశిక్షితులైన రాజకీయ నాయకులను గుర్తించి భాగస్వాములను చేయాలన్న ఉద్దేశ్యంతో సదస్సులు నిర్వహించడమైనది. ఈ సదస్సుల నిర్వహణ వలన అనేక ప్రజా సంఘాల, కుల సంఘాల నాయకులకు, సదస్సుకు హాజరైన ప్రజలకు అవగాహన కలగడమే కాకుండా పత్రికలు, మీడియా ద్వారా విస్తృత చర్చలు నిర్వహించినట్లయింది.

### విజయవంతంగా కార్యక్రమాలను నిర్వహించిన జిల్లాలు

శ్రీకాకుళం, ఆముదాల వలస, విజయనగరం, విశాఖపట్నం, విశాఖరూరల్, అనంతపురం, సింగనమల, కడప, చిత్తూరు,

తిరుపతి, కాకినాడ, పెద్దాపురం, రాజమండ్రి, ఏలూరు, భీమవరం, విజయవాడ, గూడూరు, నెల్లూరు, ఒంగోలు, గుంటూరు సదస్సులకు బి.సి సంఘం, మాలమహానాడు, మాదిగదండోర, యనాధులు హక్కుల సంఘం, వాల్మీకి సంఘం, మానవహక్కుల సంఘం, ముస్లిం రిజర్వేషన్ల హక్కుల పోరాట సమితి, మహిళాసంఘాలు, ప్రొఫెసర్లు, పి.ఆర్.పి, టిడిపి, బి.యస్.పి, సి.పి.ఎం., ఉపాధ్యాయ సంఘం తదితర నాయకులు పాల్గొనడం జరిగింది. విస్తృతస్థాయి సదస్సులో బి.సి.,ఎస్.టి., యస్.సి., మైనారిటీ ల నాయకులు తమకు 60 ఏళ్ళ రాజ్యాంగంలో జరిగిన అభివృద్ధి, పాలకుల మోసాలు, సంప్రదాయ రాజకీయ పార్టీల వైఖరి తమ ప్రాధాన్యత పట్ల ఎంతో ఆవేదన చెంది ఈ పార్టీలతో విసిగివేసారిపోయి సామాజిక న్యాయం, పరివర్తన జరగదని అగ్రకులాల పెత్తనంలో, వారసత్వ, కుటుంబ రాజకీయాలలో న్యాయం జరగదని, మాగురించి, మా సమస్యల గురించి అన్ని పార్టీలు మోసపూరిత ధోరణి అవలంభించారని అందుకే ఒక రాజకీయ పరిష్కార వేదికగా ఏర్పాడకపోవడానికి గల కారణాలు వివరించారు. ముఖ్యంగా ఎం.బి.సి. కులాలు సుగాలి, యానాదులు, వాల్మీకి, ఆదివాసీలు దుర్భర జీవితాలను అనుభవిస్తూ విద్యకు, ఆరోగ్యానికి దూరంగా అనాగరిక జీవితాన్ని గడుపుతున్నామని, మాకు లోక్‌సత్తా పార్టీ సర్వజనసత్తా అండగా నిలవాలని డా॥ జేపీ పట్ల అపారమైన గౌరవమర్యాదలున్నాయని, వారి నేతృత్వంలో ముందుండి మమ్మల్ని నడిపించాలని ముక్తకంఠంతో నినదించారు.

చిత్తూరులో జరిగిన సమావేశంలో బి.సి నాయకుడు రమణారావు మరియు ఉపాధ్యాయ సంఘ నాయకులు పార్టీలో చేరడమైనది. సర్వజనసత్తా రాష్ట్రబృందం వారి వారి డిమాండ్లను, వాదనలను దృష్టిలో పెట్టుకుని ఖచ్చితమైన ప్రణాళికతో వెనుకబడిన సామాజిక వర్గాలను ఒక వేదికపైకి తీసుకురావడానికి సామాజిక, ఆర్థిక, రాజకీయ, సాంస్కృతిక పరంగా చైతన్యం తీసుకురావడానికి కృషి చేస్తోంది. లోక్‌సత్తా పార్టీలో సర్వజనసత్తా ఏర్పాటు అయ్యిందని ముమ్ముందు పోరాటాలకు, హక్కుల సాధనకు జరిగే ఉద్యమాలకు స్వస్తి చెప్పాలని ప్రజలను చైతన్యవంతులను చేసి భవిష్యత్ తరాలకు మన నాయకత్వం బాసటగా నిలవాలని దీనికి ఒక రాజకీయ పరిష్కార వేదిక అవసరమని అది లోక్‌సత్తా పార్టీతోనే సాధ్యమని చెప్పడంతో అందరూ హర్షధ్వానాల మధ్య స్వాగతించారు.

## భవిష్యత్ కార్యాచరణ

- లోక్‌సత్తా పార్టీ విధానం - సర్వజనసత్తా లక్ష్యాలతో విధాన పరమైన, ప్రణాళికాబద్ధమైన అంశాలతో ఒక విధానపత్రాన్ని తయారు చేసుకోవడం.
- స్థానిక సంస్థల, చట్టసభల ఎన్నికల క్యాలండర్‌ను రూపొందించుకోవడం, పోటీచేయు అభ్యర్థులను, క్యాడర్‌ను అభివృద్ధి చేసుకోవడం.
- రాష్ట్రవ్యాప్తంగా అన్ని మండల కేంద్రాలలో సదస్సులు సమావేశాలు, శక్తి ప్రదర్శనలు పెట్టి పార్టీ భావజాలాన్ని ప్రజల్లోకి తీసుకుపోవడం, ప్రాంతాల వారీగా బహిరంగసభలు నిర్వహించడం.
- రాష్ట్రవ్యాప్తంగా పార్లమెంటు, అసెంబ్లీ నియోజకవర్గాల కన్వీనర్లను నియమించుకోవడం. అలాగే వెయ్యిమంది ఏకాభిప్రాయం కలిగిన నాయకులను తయారుచేసుకోవడం.
- వాల్‌పోస్టర్లు, కరపత్రాలు, వాల్ రైటింగ్స్ ముద్రించుకోవడం, రాష్ట్ర, జిల్లాలలో ప్రధాన సమస్యలను గుర్తించి కార్యక్రమాలను రూపొందించటం.
- కులాంతర వివాహాలను ప్రోత్సహించడం, సహపంక్తి భోజనాలు ఏర్పాటుచేయడం, దేవాలయాల ప్రవేశం కల్పించుట, అస్పృశ్యత అంటరానితనాన్ని నిర్మూలించుటకు కృషిచేయడం.
- సర్వమత సమ్మేళనం నిర్వహించటం, మతసామరస్యాన్ని కాపాడటం లౌకికవాదానికి కట్టుబడి ఉండడం
- వృత్తికులాల సమ్మేళనాలు నిర్వహించడం
- సామాజిక పరివర్తన డా॥ బి.ఆర్. అంబేద్కర్ అమరజ్యోతి యాత్ర రాష్ట్రవ్యాప్తంగా ర్యాలీ నిర్వహించడం
- సాంస్కృతిక కళారూపాలు, ప్రదర్శనలు ఇవ్వడం

<u>తక్షణ కార్యక్రమం తెలంగాణ జిల్లాల పర్యటన తదనంతరం పల్లెవెలుగు రాష్ట్రవ్యాప్త మహాజన - సర్వజన యాత్రను ప్రారంభించడం.</u> ❑



"మన్నించండి సార్. అలా గొడవ జరుగుతుందనుకోలేదు. అసలా ఊళ్ళో నూటికి 99 మందికి చదువురాదు. చదువుకున్న ఆ ఒక్కడే మనపేరు ప్రతిష్ఠలు దిగజారటానికి కారణం!"

# సర్వజన సత్తా

## జిల్లాల సమాచారం




### అందరికి సమన్యాయం జరగాలి

**గూడూరు:** సమాజంలో అందరికీ సమన్యాయం జరగాలనే నినాదంతో లోక్‌సత్తా పార్టీ ముందుకు సాగుతోందని సర్వజన సత్తా రాష్ట్ర కన్వీనర్ ఈద చెన్నయ్య అన్నారు. స్థానిక లోక్‌సత్తా కార్యాలయంలో శనివారం నియోజకవర్గ స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర్య ఫలాలు అందరికీ అందుతున్నాయా... అభివృద్ధి జరుగుతుందా...అనే అంశాన్ని సర్వజన సత్తా పరిశీలన చేస్తోందన్నారు. మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలపై లోక్‌సత్తా ప్రత్యేక దృష్టి సారించిందని తెలిపారు. కుల, మతాలకు అతీతంగా సంఘటితంగా పోరాడి విజయం సాధించాల్సిన బాధ్యత కార్యకర్తలపై ఉందన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర కో-కన్వీనర్ అనుమోలు రాఘవయ్య, కన్వీనర్ కె.వి.కృష్ణయ్య, యువసత్తా కన్వీనర్ షబ్బీర్, ఎల్.కృష్ణారెడ్డి, చిరంజీవి, మున్నా, వి.రమేష్, ఎన్.వాసు తదితరులు పాల్గొన్నారు.

### ఓటుబ్యాంకు చెర నుంచి బయటపడాలి

**ఒంగోలు సంతపేట :** ఓటు బ్యాంకు చెర నుంచి ప్రజలు బయటకు రావాలని సర్వజన సత్తా రాష్ట్ర కన్వీనర్ ఈద చెన్నయ్య కోరారు. లోక్‌సత్తా పార్టీకి అనుబంధంగా రాష్ట్రవ్యాప్తంగా ఏర్పడిన సర్వజన సత్తా జిల్లా సమావేశం మంగళవారం ఐఎంఏ హాలు వద్ద గల పార్టీ కార్యాలయంలో నిర్వహించారు. రాష్ట్ర కో కన్వీనరు ఎండీ రఫీ అహ్మద్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశానికి ముఖ్య అతిథిగా ఈద చెన్నయ్య పాల్గొని ప్రసంగించారు. ఎస్సీ, ఎస్టీ, బీసి, మైనార్టీ సంక్షేమానికి గండి కొడుతూ పాలకులు వారి నిధులను దోచుకుంటున్నారని ఆరోపించారు. స్వాతంత్ర్యం వచ్చి 60 ఏళ్లు దాటినా బడుగు, బలహీన వర్గాల అభివృద్ధి శూన్యమేనన్నారు. బడ్జెట్‌లో వారికోసం కేటాయించిన నిధులను సైతం పక్కదారి పట్టిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సమసమాజం నెలకొల్పడమే లక్ష్యంగా తాము పనిచేస్తామని తెలిపారు. అంతకు ముందు కలెక్టరేట్ వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి కె. ఓంకార్, లోక్‌సత్తా పార్టీ జిల్లా అధ్యక్షులు అల్లు శివరమేష్ రెడ్డి, జిల్లా నేతలు పి.గోపాలస్వామి, రావుల పురుషోత్తం, రాష్ట్ర సమశిక్షణ సంఘం సభ్యులు ఎన్.రాధాదేవి, జిల్లా కార్యదర్శి సీహెచ్ రత్నకుమారి, నియోజకవర్గ ఇంఛార్జిలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### అధికారంతోనే అభివృద్ధి సాధ్యం : లోక్‌సత్తా రాష్ట్ర కో- కన్వీనర్ రాఘవయ్య

**గూడూరు రూరల్ :** హక్కుల సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని సర్వజన సత్తా రాష్ట్ర కన్వీనర్ ఈద చెన్నయ్య అన్నారు. సమాజంలో అన్ని కులాల వారికి అధికారం విభజిస్తేనే అభివృద్ధి సాధ్యమవుతుందని లోక్‌సత్తా రాష్ట్ర కో-కన్వీనర్ అనుమోలు రాఘవయ్య అన్నారు. గూడూరులోని అంబేద్కర్ భవనంలో శనివారం జరిగిన బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ, ఈబీసిల అవగాహన సదస్సులో ఆయన పాల్గొని రాజ్యాంగం వివిధ వర్గాలకు కల్పించిన హక్కులు వాటిని వారు ఎంత వరకు పొందారు, ఇంకా వారికి అందాల్సినవి ఏమిటి అన్న అంశాలపై పలువురి కుల సంఘాల నాయకులతో చర్చించారు. ఈ సందర్భంగా ప్రజా మైనారిటీ సంఘం డివిజన్ అధ్యక్షుడు మస్తాన్‌బాషా మాట్లాడుతూ అభివృద్ధికి ఎన్నికలు దోహద పడతాయని అందరూ గుర్తించాలన్నారు. ఎమ్మార్పీయస్ నాయకుడు మందా కృష్ణయ్య మాట్లాడుతూ అంబేద్కర్ పోరాట స్ఫూర్తితో రాజ్యాధికారం సాధ్యమవుతుందన్నారు. మాలమహానాడు కన్వీనర్ అరవ పార్వతయ్య మాట్లాడుతూ కుల మత బేధం లేకుండా మానవత్వమే ఆయుధంగా అందరూ సమస్యలపై స్పందించాలన్నారు. కార్యక్రమంలో వాల్మీకి సంక్షేమ సంఘం నాయకుడు రాజేష్, జేవీవీ నాయకుడు కేశవులు, కవి కోవెన, మాలమహానాడు కో- కన్వీనర్ గోనుశివకుమార్, గిరిజన సంఘం నాయకుడు వేగూరు రాజా, పౌరహక్కుల సంఘం నాయకుడు వెంకయ్య గౌడ సంఘం నాయకుడు నాశిన భాస్కర్‌గౌడ్, విశ్వ బ్రాహ్మణ సంఘం నాయకుడు శేఖరాచారి, కె.వి. కృష్ణయ్య, షబ్బీర్, కేవీపీఎస్ నాయకులు చంద్రయ్య, చిరంజీవి తదితరులు పాల్గొన్నారు. ❑

# మహిళాసత్తా



## గృహ హింస చట్టాన్ని సమగ్రంగా అమలు చేయాలి

**నల్లగొండజిల్లా, మిర్యాలగూడ రూరల్ :** గృహహింస చట్టాన్ని సమగ్రంగా అమలు చేయాలనీ లోక్‌సత్తా మహిళా విభాగం రాష్ట్ర అధ్యక్షురాలు ఎన్.సరోజాదేవి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జిల్లా మహిళా సత్తా ఆధ్వర్యంలో మార్చి 8వ తేదిన ఇక్కడ అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా లోక్‌సత్తా అధ్యక్షుడు మారేపల్లి శ్రీనివాసరెడ్డి, మద్ది వెంకటేశ్వర్లు, మహిళాసత్తా కన్వీనర్ అంతటి జ్యోతి, వెంకటేశ్వరి, రమణి, అరుణ, పద్మ, బేబి, కుమారి కుతుబుద్దీన్ పాల్గొన్నారు.

**నిజామాబాద్ జిల్లా, ఖలీల్‌వాడి**

బెల్టుషాపులు, నాటుసారా మద్యాన్ని నియంత్రణ చేయడంలో ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోందని వెంటనే నియంత్రణకు చర్యలు తీసుకోవాలని రాష్ట్ర మహిళాసత్తా అధ్యక్షురాలు ఎన్. సరోజా దేవి అన్నారు. దాదాపు 70 లక్షల కుటుంబాలు ఈ మద్యం ఉచ్చులో చిక్కుకున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మహిళాసత్తా నాయకులు రామసుభద్ర, శారద, ఎ.కె.లత, లోక్‌సత్తా జిల్లా అధికార ప్రతినిధి రమేష్, శేఖర్, వివిధ మండలాల మహిళలు పాల్గొన్నారు.

## మహిళల అభ్యున్నతికి ప్రభుత్వాలు కృషి

**నల్లగొండజిల్లా, మేళ్లచెరువు**

హుజుర్‌నగర్ ఎమ్మెల్యే ఉత్తమ్‌కుమార్ అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని మార్చి 7వ తేదీన మండల డ్వాక్రా ఉత్పత్తుల భవనంతో పాటు ప్రదర్శన స్టాళ్లను ప్రారంభించారు. మండల సమాఖ్య అధ్యక్షురాలు బోద లక్ష్మీ చక్రారెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఎంపీపీ పాలేటి రామారావు, లోక్‌సత్తా రాష్ట్ర మహిళ అధ్యక్షురాలు ఎన్.సరోజాదేవి, సుహాసిని, జ్యోతి, చావా కిరణ్మయి, బొప్పన పద్మ, సిహెచ్.సైదమ్మ, మండల సమాఖ్య నాయకురాలు బోడి, వి. లక్ష్మి, మల్లమ్మ, నాగమణి, పుల్లమ్మ అంగన్‌వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రభుత్వమే మద్యపానాన్ని ప్రోత్సహిస్తోంది

**కడప :** ఆదాయ వనరుల కోసం ప్రభుత్వమే మద్యపానాన్ని ప్రోత్సహిస్తోందని లోక్‌సత్తా పార్టీ అనుబంధ సంస్థ అయిన మహిళా సత్తా రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ సభ్యురాలు రమణి ఆరోపించారు. స్థానిక హౌసింగ్ బోర్డు కాలనీలోని పార్టీ కార్యాలయంలో మార్చి3వ తేదీన 'మహిళలపై వేధింపులు – పిల్లలపై దురాచారాలు మద్యపాన నియంత్రణ అనే అంశాలపై మహిళా సత్తా ఆధ్వర్యంలో చర్చావేదిక నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సరైన సమయంలో సరైన శిక్షలు లేవన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 1.5 లక్షల బెల్టుషాపులున్నాయని చెప్పారు. 60 శాతం మేరకు నివాస ప్రాంతాల్లో ఉండటం దారుణమని ఖండించారు. పురుషులను పూర్తిగా మద్యపాన మత్తులో ముంచి కాపురాలను నాశనం చేస్తున్నారని తెలిపారు. రాజ్యాంగ బద్ధంగా మహిళలకు సాధికారత ఇప్పటి వరకు లభించలేదని తెలిపారు. ప్రతిరోజు మహిళలు, పిల్లలపై దురాచారాలు ఎక్కువగా జరుగుతున్నాయని చెప్పారు. మహిళలు అక్షరాస్యులయితే సమస్యలు ఉత్పన్నం కావని పేర్కొన్నారు. ఈ సమావేశంలో మహిళా సత్తా నాయకురాలు ఉదయశ్రీ, మహిళా సంఘ నాయకురాలు బషిరున్నిసా, సుధారాణి, శ్రీహరి, శ్రీకృష్ణ శరత్‌బాబు, మోహన్‌లతో పాటు పలువురు పాల్గొన్నారు.



## మహిళాసత్తా న్యాయ పోరాటం

**నిజామాబాద్ (టౌన్) :** మాక్లూర్ మండలం కల్లెడ గ్రామంలో పనిచేస్తున్న ఉపాధ్యాయుడు కొండి రత్నాకర్ 1995లో గిరిజను వివాహం చేసుకున్నాడు. వీరికి ఇద్దరు కుమారులు. భర్త వదిలివేయడం వల్ల గిరిజ డ్వాక్రా సంఘంలో పిఆర్‌పిగా పనిచేస్తు పిల్లలను పోషిస్తున్నది. స్కూలు ఫీజు కట్టలేని పరిస్థితుల్లో పిల్లలు బడి మానేశారు. నాలుగు నెలల కిందట రత్నాకర్ రెండవపెళ్ళి చేసుకున్న విషయం తెలిసి పిల్లల భవిష్యత్‌పై ఆరాటంతో గిరిజ మహిళాసత్తా నాయకురాళ్ళు ఎ.కె. లత, మనెమ్మ, పార్వతి, కల్పన, పుష్పా తదితరుల సహకారంతో రత్నాకర్ ఇంటి ముందు మరియు స్కూలు ముందు ధర్నా చేసి డిఇఒ, ఎంఇఒ మరియు హెడ్‌మాస్టార్‌లకు ఫిర్యాదు చేయగా రత్నాకర్ జీతంలో నుండి సగం జీతం భార్యాపిల్లలకు అందేలా చూస్తానని డిఇఒ హామి ఇచ్చారు. ❑

# భారతదేశంలో వృత్తివిద్యా నిపుణులు

పెద్ద సంఖ్యలో పెరుగుతున్న వృత్తి విద్యా నిపుణులు భారతదేశ ఆర్థిక పురోభివృద్ధిలో ముఖ్యపాత్ర పోషిస్తున్నారు. ఉద్యోగావకాశాల అభివృద్ధికి ఈ కింద పేర్కొన్న రెడింటిని ప్రాధమిక కారాణాలుగా చెప్పుకోవచ్చు.

- favorable జనాభా నైసర్గిక స్వరూపం 15-59 వయస్సు మధ్య వున్న జనాభా 60% అందులో 50% మంది 25 ఏళ్ళ లోపు వాళ్ళే. కాని అమెరికా ఐరోపా, జపాన్ మరియు చైనా వంటి దేశాలలో సగటు వయసులు ఎక్కువగా వున్నాయి. రానున్న కాలంలో ఈ సంఖ్య మరింత పెరిగే అవకాశం తోపాటు ఆధారపడే వారి సంఖ్య కూడా పెరిగే అవకాశం వున్నది.
- విద్యా సదుపాయాలు - DSH విడుదల చేసిన వివరాల ప్రకారం.
  - మార్చి 2005 నాటికి 343 వున్నత విద్యా కళాశాలలు మరియు 16,000 కళాశాలలో 93 లక్షల మంది విద్యార్థులు మరియు 441,000 సాంకేతిక నిపుణులు తయారు అవుతున్నారు.
  - దాదాపు 23 లక్షల ఇతర graduates మరియు 300,000 లక్షల పోస్ట్ గ్రాడ్యుయేట్స్ ప్రతి సంవత్సరం తయారు అవుతున్నారు.
  - మరియు భారతీయ విద్యా విధానంలో ఆంగ్లం మాధ్యమంగా విద్యను అభ్యసించుట వలన ఆంగ్లభాష పై పట్టు సాధిస్తున్నారు.

NASSCOM అంచనా ప్రకారం, జూన్ 1, 2006 నాటికి-

- IT - ITES నిపుణుల సంఖ్య 2003-04లో వున్న 830,000 నుంచి 1000,000కి 2004-05 కల్లా పెరిగింది.
- పారిశ్రామిక ఉద్యోగాల సంఖ్యా 13 లక్షలు వుంటుంది అని అంచనా.
  - IT సేవ రంగాల్లో 13 లక్షలు.
  - IT - ITES రంగాల్లో ఒక లక్షదాక
    - మొత్తం IT - ITES రంగంలో వున్న ఉద్యోగాల సంఖ్య 1999-2000 సంవత్సరంలో వున్న 2.84 లక్షల నుంచి 2005-06 సంవత్సరం వచ్చే సరికి అది 12 లక్షల 93 వేలకి చేరింది.
  - పరోక్షంగా IT - ITES వలన ఒక 30 లక్షల వుద్యోగాలు వచ్చాయి.
    - IT - ITES వలన వచ్చిన ఒక లక్ష 30 వేల ఉద్యోగాలతో పాటు పరోక్షంగా 30 లక్షల ఉద్యోగాలు టెలికాం, విద్యుత్తు, నిర్మాణం, రవాణ, ఆహరం, పర్యాటకం, ఆరోగ్యం, విద్య, వైద్యం వంటి రంగాలలో సృష్టించబడ్డాయి.
  - off- shore రంగానికి కావలసిన నైపుణ్యంలో భారత దేశం అగ్రభాగాన వున్నది. ప్రపంచపు off- shore ఎగుమతుల రంగంలో 28% భారత దేశం నుంచే అవుతున్నాయి. రెండవ స్థానంలో వున్న దేశం చేసే ఎగుమతి మన కన్నా దాదాపు 2.5 రెట్లు తక్కువ వున్నది.
- ITES-BPO విభాగంలో సృష్టించబడ్డ ఉద్యోగాల సంఖ్య 2005-06 సంవత్సరంతో పోలిస్తే దాదాపు ఒక లక్ష ఎక్కువ. మొత్తంగా ఈ విభాగంలోని ఉద్యోగాలు సంఖ్య 415,000.
- ఈ కింది కారణాల వల్ల offshore (సుదీర తీరాల)లో ఉద్యోగాలు సృష్టించటం వల్ల ఖర్చు మిగల్చడంలో భారత దేశం అగ్రగామిగా నిలిచింది.
  - జీతాలు ప్రతి సంవత్సరం పెరిగినప్పటికి, offshore ఉద్యోగాల వల్ల కంపెనీలు 40% దాక ఆదా చేసే అవకాశం వుంది.
  - భారతీయ కంపెనీల సేవా విస్తరణ వల్ల వినియోగదారులు వాళ్ళoffshore (సుదీర తీరాల) వాణిజ్యాన్ని ఇంకా పెంచుకున్నారు. దానితో నిమ్నత విలువల ఆధారిత పరిశ్రమలు వున్నత విలువ ఆధారిత పరిశ్రమలుగా పరిణామం చెందాయి.
  - మూల వస్తువుల ధరల పెరిగినప్పటికి, భారతీయ సుదూర తీరాల (offshore) వాణిజ్యం వలన సుమారు ప్రతి సంవత్సరానికి 40-50% వరకు ఆదా జరుగుతుంది.
  - భారత దేశ కాల మానం లోని 12గం॥ల తేడా వలన కూడా సుదూర తీరాల (offshore) వాణిజ్యానికి బాగా ఉపయోగపడుతుంది.

- భారత దేశంలోని ప్రజలలో సుమారు 60% మంది 15-59 వయస్సు మధ్యలో వున్నారు మరియు 50% మంది 25 సంవత్సరాల వయస్సు వున్నవాళ్ళు వున్నారు. దీని వలన భారతదేశంలో వున్న జనాభాలో చాలా మంది ఉత్పాదన శక్తితోనూ కొద్ది మంది ఆధారపడే విధంగాను వుంటారు. ఇది దేశ ప్రయోగం. కాని చైనా, ఐరోపా మరియు ఇతర దేశాలలో ఈ నిష్పత్తి సరిగ్గా వ్యతిరేకం మరియు ఈ అధికృత భారత దేశానికి ఇంకా కొన్ని దశాబ్దాలు వుంటుంది. మరియు అదే సమయంలో ప్రపంచ దేశాలకి ఈ నిష్పత్తి ఇంకా తగ్గుతుంది. అందువల్లనే కెనడా, ఆస్ట్రేలియా దేశాలలో వలసలని బాగా ప్రోత్సాహం ఇస్తున్నారు.

NASSCOM - McKinsey వారి నివేదిక ప్రకారం 2005 సంవత్సరంలో భారతదేశం IT పరిశ్రమ వల్ల కోట్ల USD ఎగుమతులను చేసే అవకాశం వుంది. దీని వలన భవిష్యత్తులో 2010 నాటికి సుమారు 850,000 ఉద్యోగాలు మరియు 14 లక్షల ఉద్యోగాలు ITES-BPO లో వచ్చే అవకాశం వుంది. సుధీర తీరాల (offshore) వ్యాపకం ముందు ముందు 10% అయ్యే అవకాశం వుంది. కాబట్టి ముందు ముందు భారత దేశంలో ఇలాంటి సేవలు అభివృద్ధి పథంలో పయనిస్తాయి అని చెప్పవచ్చు.

NASSCOM వారి "total rewards study" (2005లో జీత భత్యాలు పెరుగుదల మీద) IT -ITES క్షేత్రం అనేది ఎక్కువ జీతం ఇవ్వగల క్షేత్రాలలో ఒకటి. ఇది ఎదుగుదలకి చాల అవకాశాలు కూడా కల్పిస్తుంది.

- IT క్షేత్ర స్థాయిలో పెరిగిన జీతాలు సగుటున 16% వరకూ ఉన్నాయి
- IT -ITES క్షేత్రంలో పెరిగిన జీతాలు సగటున 16-18% వరకు వున్నాయి.
- ప్రారంభ స్థాయి నుంచి మొదటి మూడు స్థాయి ఉద్యోగస్తుల జీతాల వృద్ధి రెండు అంకెల వరకు వున్నది. ఈ విధంగా ఉండటానికి ఒక కారణం ఆ ప్రత్యేక రంగాలలో గిరాకి వుండటం కూడా.

ఇలాగే ఈ ట్రెండ్స్ కొనసాగితే భారత దేశం ఈ IT సాఫ్ట్ వేర్ మరియు సేవ రంగంలో వృత్తి విద్యానిపుణులను అందించడంలో మంచి స్థాయిలో ఉంటుంది.

భారత దేశం యొక్క నాయకత్వం IT -ITES రంగాలలో ముందు ఉంచడానికి NASSCOM వారు ఈ విధమైన ప్రణాళికలను సిద్ధం చేసారు.

- UGC మరియు AICTE మధ్య అంగీకార పత్రం. NASSCOM వారు UGC (University grants Commission) మరియు AICTE (All India Counsil for Technical Education) వారిచే క్రితం సంవత్సరంలో ఒక అంగీకర పత్రం మీద సంతకాలు చేసారు. IT పరిశ్రమలలో అవసరాలకు తగినట్లుగా వృత్తివిద్యాలోని వివిధ అనుబంధాలలో (curricula, faculty, infrastructure, pedagogy improvements) మార్పులు.
- జాతీయ పాటవ సామర్థ్యం (National assessment of competence, NAC):NASSCOM వారు BPO లో వున్న సామర్థ్యం కలిగిన ఉద్యోగులచే "జాతీయ పాటవ సామర్థ్యం" అనే ఒక కార్యక్రమం చేపట్టారు. ఈ NAC చే పరిశ్రమ ప్రమాణ సామర్థ్యం మరియు యోగ్యతాపత్రం అనే కార్యక్రమం నిపుణులను ఉద్యోగస్తులుగా మార్చటం. మొదట ప్రయత్నంగా 3 నెలలు 3 నగరాలలో అనగా బెంగళూరు, ముంబై మరియు NCR అందు సుమారు 36 కీలకమైన ITES-BPO కంపనీలందు సుమారు 15,000 పట్టభద్రులతో ప్రయత్నిచారు.
- జాతీయ నైపుణ్యం?? (National Skills Registry): NASSCOM వారు పరిశ్రమ, ప్రస్తుతం పనిచేయుచున్న మరియు యోగ్యమైన BPO ఉద్యోగస్తుల మరియు HR (consultants) లను బయటకి పోనివ్వకుండా అవలంబించాల్సిన పద్దతుల గురించి పనిచేస్తున్నారు. NASSCOM వాళ్ళు NSDL వాళ్ళు సహకారాలతో జాతీయ నైపుణ్య Registry (National Skills Registry) అనే ఒక నూతన విభాగాన్ని ప్రారంభించారు. ఈ NSR విభాగం వాళ్ళు భారతీయ IT పరిరక్షణ కోసం IT ఉద్యోగుల వివరాలను మరియు resume లను ఒక Database లో పొందు పరిచి, ఆ వివరాలను వివిధ కంపెనీలకు అడిగిన వెంటనే ఇచ్చేందుకు అందుబాటులో ఉంచుతారు. NSR విభాగం వాళ్ళు ఆ వివరాలు సరిగ్గా ఉండేందుకు రకరకాల జాగ్రత్తలు తీసుకుంటారు.
- Certification Program for Frontline Management : NEDP, NASSCOM మరియు QAI, జాతీయ నాణ్యతా మండలి కలిసి "frontline" నిర్వహణ బాగా జరిగేలా ప్రయత్నాలు చేస్తున్నారు. ఈ కార్యక్రమాన్ని ఇప్పటి దాకా 5 మెట్రోలలో Delhi, Mumbai, Bangalore, Chennai మరియు హైదరాబాద్‌లలో ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని పూనా, కోల్కత్తా, Chandigarh మరియు జైపూర్‌లలో విస్తరించేలా ప్రయత్నాలు చేస్తున్నారు.
- Industry- Academia partnership : NASSCOM మరియు దాని ఇతర IT workforce Development (ITWD) విభాగాలు కలిసి IT పరిశ్రమ కి మరియు విద్యా సంస్థల మధ్య ఎక్కువ సంభందాలు పెరిగేలాగ ప్రయత్నిస్తున్నారు. ❑

(అనువాదం : నందం రవీంద్ర)

# సమాచార హక్కు

* * * * * * * * *

- వై.వి. రమణి

కాలిబాట మీద పడుకొన్నవాడు, వంతెన కింద గుడిసె వేసుకున్న బిచ్చగాడు ఇలా ఎవరైనా, రాష్ట్రపతి అయ్యే స్వతంత్రం ప్రతి పౌరుడికి ఉంది. ఇది రాజ్యాంగం ఇచ్చిన హక్కు. మన దేశంలో ఈ హక్కును వినియోగించటం ఎంత అసాధ్యమో, సమాచార హక్కు చట్టం క్రింద సమాచారాన్ని రాబట్టడం అంతే అసాధ్యమని అంటే అది వాస్తవానికి ఎంత మాత్రం దూరం కాదు. సమాచార హక్కును గ్యారంటీ చేస్తూ చట్టం వుంది. ఆ చట్టంలో లోటుపాట్లున్నాయని దానిని సవరించే బిల్లును రచించి చట్టంలో వున్న హక్కులను మరింత కుదించారు. ఇలా హక్కును నిరాకరించటం లేదా కుదించటం అంటే ప్రజాస్వామ్యాన్ని కుదించడమే. ఈ విషయాన్ని సిద్ధాంత స్థాయిలో కాకుండా దైనందిన జీవితంలో ఈ హక్కు లేకపోతే ఏం జరుగుతుందో పరిశీలిద్దాం.

సమగ్రమైన, సంపూర్ణమైన సమాచారం ఇవ్వాల్సిన బాధ్యత ప్రభుత్వానికి ఉంది. ఇలా ఇమ్మని డిమాండ్ చేసే హక్కు ప్రజలకు ఉంది. మనం బజారుకువెళ్ళి కూరగాయలు కొని తెచ్చుకొనేటప్పుడు చచ్చు, పుచ్చు లేకుండా చూసుకుంటాం. బేరం అడతాం. తాజా కూరగాయలు తెచ్చుకుంటాం. మన డబ్బుకు సరితూగే సరుకు తెచ్చుకుంటాం. అలాగే మనం పన్నులు చెల్లిస్తున్నాం. ప్రభుత్వానికి ఆదాయం సమకూరుస్తున్నాం. ఆ డబ్బును ఖర్చుచేసి మనకు చేయాల్సిన సేవలు చేయమంటున్నాం. ఆ డబ్బును పాలకులు సమంగా ఖర్చు చేస్తున్నారా లేదా అని చూసుకునే హక్కు మనకుంది. సమాచార హక్కు అంటే ఇదే. అంటే ఈ హక్కు కోసం మనం పోరాడాల్సిన పనిలేదు. అయినా ప్రభుత్వం ప్రజలను పోరాటంలోకి నెట్టుతోంది. విషయాన్ని తెలుసుకునే హక్కు మనకుంది. కాని తెలుసుకునే హక్కు లేదంటుంది. దానికో చట్టం తయారు చేస్తున్నానంటోంది. ఆ చట్టంలో సమాచారం ఎంత త్వరగా ఇవ్వాలని కాకుండా ప్రపంచ బ్యాంకులాగా సవాలక్ష షరతులు విధిస్తోంది. నెలరోజుల తరువాత ఇస్తాం అంటోంది. ఆ సమాచారం ఎందుకు కావాలో ముందు చెప్పమంటుంది. ఈ సమాచార హక్కు బిల్లులో ఈ అడ్డంకులన్నీ వున్నాయి. అన్నాళ్ళు ఆగినా వెళితే సమాచారం ఇవ్వకపోతే అది మీ కర్మ. ఆ అధికారి సమాచారం హక్కు చట్టానికి వ్యతిరేకంగా ప్రవర్తించినా శిక్షలేదు. సమాచారం ఇవ్వటానికి ప్రభుత్వానికి నయాపైసా ఖర్చుకాదు, అయినా ఇవ్వదు. ఇదెక్కడి ప్రభుత్వమండి బాబు దీన్ని ఏమి చేయాలో మీరే ఆలోచించండి.

> **ఒక దరఖాస్తును స్వీకరించేందుకు నిరాకరించినా తగిన కారణం లేకుండా సమాచారం అందించటంలో జాప్యం చేసినా, దురద్దేశ్యంతో సమాచారాన్ని నిరాకరించినా, కోరబడిన సమాచారం ధ్వంసం చేసినా క్రమశిక్షణా చర్యలు తీసుకోవల్సిందిగా సూచించే అధికారం కూడా కమీషన్‌కు వున్నది.**

సమాచార హక్కు చట్టంలో ప్రధాన పాత్ర నిర్వహించేది, కేంద్రంలోనైతే "సెంట్రల్ ఇన్‌ఫర్మేషన్ కమీషన్" రాష్ట్రంలోనైతే స్టేట్ ఇన్‌ఫర్మేషన్ కమీషన్ ఈ కమిషన్లలో ఒక చీఫ్ ఇన్‌పరేషన్ కమిషన్ (సిపిసి) మరో 10 మందికి మించకుండా సెంట్రల్ ఇన్‌ఫర్మేషన్ కమిషనర్లు (పిసి) వుంటారు. వీరిని ప్రధాన మంత్రి, లోక్‌సభతో ప్రతిపక్ష నాయకులు, ప్రధానమంత్రి ఎంపిక చేసిన కేంద్ర క్యాబినేటు మంత్రితో కూడిన త్రిసభ్య సంఘం సిఫారుసు, చేసిన వ్యక్తులను రాష్ట్రపతి నామినేట్ చేస్తారు. ఇదే పద్ధతిలో రాష్ట్రంలో రాష్ట్ర సమాచార కమీషన్‌ను గవర్నరు నియమిస్తారు.

ప్రజలు కోరిన ఏ సమాచారాన్ని అయినా 30 రోజుల్లోగా అధికారులు అందివ్వాల్సి వుంటుంది. సమాచారం వ్యక్తి ప్రాణం లేదా స్వేచ్ఛకు సంబంధించిన విషయమైతే కోరిన 48 గంటలలో సమాచారం అందివ్వడంతో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే జరిగిన ఆలస్యానికి రోజుకు రూ॥250 అపరాధ రుసుముగా రూ॥ 25,000/- వరకు విధించే అధికారం ఇన్‌ఫర్మేషన్ కమీషన్‌కు వుంటుంది. సర్వీసు నిబంధనల ప్రకారం క్రమశిక్షణ చర్యకు కూడా అర్హులు అవుతారు. సమాచారం అడిగే వ్యక్తి సమాచారం కొరకు దరఖాస్తులో కారణాలను చూపాల్సిన పనిలేదు. నిరక్షరాస్యులైతే వారికి అవసరమైన సమాచారం ఏమిటో తెలుసుకొని అధికారులే స్వయంగా దరఖాస్తును సిద్ధం చెయ్యాలి. నిరక్షరాస్యులకు లేదా అంగవికలురకు అధికారులు పూర్తి సహాయ సహకారాలు అందించాలి. సమాచార నిర్వచనం క్రింద రికార్డులను, డాక్యుమెంట్లను పనులను పరిశీలించటం, నోట్సు భాగాలను లేదా సర్టిఫైడ్ రికార్డులను డాక్యుమెంట్లను స్వీకరించటం, ఆమోదిత మెటీరియల్ నమూనాను స్వీకరించటం డిస్కెట్స్, ఫ్లాపీస్, టేప్స్, వీడియో క్యాసెట్టు రూపంలో లేదా మరే ఇతర ఎలక్ట్రానిక్ మార్గంలో లేదా ప్రింటు అవుట్స్ రూపంలో కంప్యూటర్‌లో నిల్వచేసిన విషయాలను స్వీకరించవచ్చు.

"పాలనలో గుట్టు - అవినీతికి మెట్టు
సమాచార హక్కు ప్రజలకు వరం - అవినీతి పరులకు శాపం.
సమాచారాన్ని దాచిపెట్టి-శిక్షలు కొని తెచ్చుకోకండి."

సమాచార హక్కు సాధనకోసం లోక్‌సత్తా సాగిస్తున్న చిరకాల పోరాటం ఎట్టకేలకు ఫలించింది. 2004 డిసెంబర్‌లో సమాచార హక్కు బిల్లును ప్రభుత్వం పార్లమెంటులో ప్రవేశపెట్టింది. 2005 మే నెలలో కొన్ని ముఖ్యమైన సవరణలలో పార్లమెంటు ఉభయసభలు బిల్లును ఆమోదించాయి. జూన్ 20వ తేదిన భారత రాష్ట్రపతి ఆమోదముద్ర వేయడంలో సమాచార హక్కు బిల్లు చట్టరూపం ధరించింది. సమాచార స్వేచ్ఛ చట్టం 2002 స్థానంలో ఈ కొత్త చట్టం చేయబడింది. లోక్‌సత్తావంటి అనేక పౌరసమాజ సంస్థలు అనేక ఉద్యమ సంస్థలు కార్యకర్తలు నిరంతరం సాగించిన ప్రచారాందోళన ఫలితంగా ఈ బిల్లు రూపొందింది. యుపిఏ ప్రభుత్వం సమాచార హక్కు చట్టాన్ని మరింత ప్రగతి శీలంగా ప్రజాభాగస్వామ్యానికి వీలు కల్పించేదిగా అర్థవంతంగా రూపొందిస్తానని వాగ్దానం చేసింది. "యుపిఏ" కనీస ఉమ్మడి కార్యక్రమం అమలును పర్యవేక్షించేందుకు ఏర్పాటు చేయబడిన జాతీయ సలహా మండలి సాగించిన ప్రయత్నాల ఫలితంగా కూడా సమాచార హక్కు చట్టం వాస్తవరూపం ధరించింది.

## సమాచారం అంటే ఏమిటి :

రికార్డులు డాక్యుమెంట్లు, మెమోలు, ఇ-మెయిల్ సమాచారాలు, అభిప్రాయాలు సలహాలు, పత్రికా ప్రకటనలు, సర్క్యులర్లు, ఉత్తర్వులు, లాంగ్ పుస్తకాలు, కాంట్రాక్టుల వివరాలు, రిపోర్టులు పత్రాలు, నమూనాలు, ఎలక్ట్రానిక్ రూపంలో వుంచబడిన అన్ని రకాల డాటా మెటిరియల్స్ వంటివన్నీ సమాచారంగా పరిగణించబడతాయి. పనులను డాక్యుమెంట్లను, రికార్డులను తనిఖీ చేసే అధికారం. నోట్స్ తీసుకోవటానికి, పత్రాలలోని కొన్ని భాగాలను గాని, సర్టిఫైడ్ కాఫీలను తీసుకోవడానికి హక్కు, శాంపిళ్ళను తీయడానికి అధికారం.

ఎలక్ట్రానిక్ రూపంలో వున్న సమాచారం పొందటానికి హక్కు ప్రభుత్వమే స్వచ్ఛందంగా వెల్లడించాల్సిన సమాచారాన్ని ప్రజలందరికి అందించే హక్కు.

చట్టానికి సంబంధించిన అనేక అంశాలు చట్టం ఆమోదం పొందిన తేది తర్వాత 120వ రోజునుండి అమలులోకి వస్తాయి. స్వచ్ఛందంగా సమాచారాన్ని వెల్లడించటం కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వాల స్థాయిలో ప్రభుత్వ సమాచార అధికారులను సమాచార సహాయ అధికారులను సమాచార కమిషనర్లను నియమించటం వంటి అంశాలు తక్షణం అమలులోకి వస్తాయి.

## సమాచార హక్కు పబ్లిక్ సంస్థల బాధ్యతలు

దరఖాస్తును లిఖిత పూర్వకంగా గాని ఎలక్ట్రానిక్ రూపంలోగాని, ఇంగ్లీషు లేదా దరఖాస్తు చేయబడిన ప్రాంతంలోని స్థానిక అధికార బాషల్లోగాని చేయవచ్చు.

దారిద్ర్యరేఖకు దిగువన వున్నవారు ఎటువంటి ఫీజు చెల్లించనవసరం లేదు. మిగిలిన వారు సంబంధిత అధికారి నిర్ణయించిన మేరకు ఫీజు చెల్లించాలి దరఖాస్తు చేసిన 30 రోజులలోగా సమాచారం ఇవ్వాలి.

30 రోజుల్లోగా దరఖాస్తులపై ఎటువంటి చర్య తీసుకోని పక్షంలో దరఖాస్తు తిరస్కరించినట్లు పరిగణించబడుతుంది."

"ఒక దరఖాస్తును స్వీకరించేందుకు నిరాకరించినా తగిన కారణం లేకుండా సమాచారం అందించటంలో జాప్యంచేసినా, దురద్దేశ్యంతో సమాచారాన్ని నిరాకరించినా, కోరబడిన సమాచారం ధ్వంసం చేసినా క్రమశిక్షణా చర్యలు తీసుకోవల్సిందిగా సూచించే అధికారం కూడా కమిషన్‌కు వున్నది.

చట్టం ఆమోదం పొందిన తర్వాత, దాని అమలుకు సంబంధించిన నియమావళిని రూపొందించే అధికారం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు అధికారిక వ్యవస్థల బాధ్యులకు ఇవ్వబడింది.

పార్లమెంట్ చేసిన అత్యుత్తమ చట్టం సమాచార హక్కు చట్టమేనని డా॥ జయప్రకాష్ నారాయణ అభివర్ణించారు. ప్రజలను సర్వశక్తివంతుల్ని చేసేందుకు సమాచార హక్కువినియోగ పడుతుందని పేర్కొన్నారు. వచ్చిన చట్టాన్ని అమలు జరిపించుకోవటం పెద్ద సవాలుగా పౌర సమాచారం ముందున్న బాధ్యతగా ఆయన పేర్కొన్నారు. ప్రజాస్వామ్యానికి పరిజ్ఞానం గల పౌరులుండాలి. ఇందుకు భావప్రకటనా స్వేచ్ఛ మాత్రమే సరిపోదు. సమాచార హక్కు తప్పనిసరి. ఇది ఇంతకాలానికి నెరవేరింది. ఇది ప్రశ్నించే పౌరుల్ని నిస్సందేహంగా పెంపొందిస్తుంది. ప్రజాస్వామ్యాన్ని సజీవం చేస్తుంది. నిన్నటి వరకూ పాలనా సంస్థల దయాదక్షిణ్యాల మీద పౌరులు సమాచారం పొందేవారు. పాలనా సమాచారం దాచిపెట్టటం నియమంగాను ప్రజలకు అందించటం మినహాయింపుగాను సాగిపోయింది. ఈ చట్టం దీనిని తిరగ రాసింది. ఇప్పుడు సమాచారం పొందటం ప్రజల హక్కు అయింది. దాచిపెట్టటం నేరం అయింది, శిక్షార్హమైంది.

ప్రజలకు సమాచారం అందించటం కోసమే పత్రికా స్వేచ్ఛ అవసరమని మనం భావించినట్టయితే సమాచార హక్కు అనేది అత్యంత కీలకమైన హక్కుగా మనం గుర్తుంచాల్సిన అవసరం వుంటుంది. అదేవిధంగా ప్రజలే సార్వభౌములు అయినందున పరిపాలనకు సంబంధించిన సమాచారమంతా, వారికి తప్పనిసరిగా తెలియపర్చాల్సిన బాధ్యత అధికారుల పై వున్నది. సమాచార హక్కు చట్టం ఫలితాలు మాత్రం చాలా అపారమైనవి.

"ఈ సమాచార హక్కుపై అధికారులకు ప్రజలకు అవగాహన కల్పించాలి". ప్రభుత్వం జవాబుదారి తనంతో వుండాలి.

"దీనివల్ల పౌరుల్లో ఆలోచన, విచక్షణ పెంపొందుతాయి. ❑

# బాల కార్మికులు



***షంషద్‌ఖాన్ ఔట్‌లుక్ మ్యాగజైన్ ఉత్తమ సంఘసేవకుడు అవార్డు గ్రహీత మరియు క్రెడ (ద సెంటర్ ఫర్ రూరల్ ఎడ్యుకేషన్ అండ్ డెవలప్‌మెంట్ యాక్షన్) డైరక్టర్, ఉత్తరప్రదేశ్‌లోని మిర్జాపూర్ భదోహి తివాచీ తయారు చేయు ప్రాంతంలోని చిన్న పిల్లలను రక్షించి వారికి పునరావాసం కల్పించటం ఆయన లక్ష్యం.***

క్రెడ : 1982లో ఒక చిన్న ప్రాథమిక స్థాయి బాలురకు చెట్టుక్రింద చదువు నేర్పించే సంస్థగా అలహాబాద్ దగ్గర గల ఒక హరిజన ప్రాంతంలో స్థాపించబడింది. అది ఒక వ్యక్తి దూరదృష్టితో మొదలుపెట్టబడింది. షంషద్‌ఖాన్, ఆ రోజులలో పశువులు కాసే పిల్లలకు మరియు ఇతర పనులు చేసుకునే పిల్లలకు రాత్రి వేళలలో చదువు చెప్పేవారు.

ఖాన్ తరువాత కైలాష్ తదితరులతో కలిసి తన తరగతులను మిర్జాపూర్ – భదోహి ప్రాంతంకు విస్తరించటమైనది. అతను ఈ ప్రదేశంలోని చిన్న పిల్లలను కార్మిక వ్యవస్థ నుంచి విడుదల చేసి పునరావాసం కల్పించిన వాళ్ళలో మొట్టమొదటి వ్యక్తి. అతను తరువాత కొన్ని రెసిడెన్షియల్ పాఠశాలలను స్థాపించటం జరిగినది. అక్కడ పిల్లలను కొంతకాలం ఉంచిన తరువాత వారి తల్లిదండ్రులకు అప్పగిస్తారు. ఖాన్ గారి యొక్క సేవలకు గుర్తింపుగా ఔట్‌లుక్ మ్యాగజైన్ వారు ఉత్తమ సంఘసేవకుడు అవార్డుతో గౌరవించటమైనది. ఖాన్ గారితో సంభాషణ ఇలా జరిగింది.

■ **మీరు బాలకార్మిక వ్యవస్థ నిర్మూలనకై గత 30 సంవత్సరాలుగా పనిచేస్తున్నారు కదా! బాలకార్మిక వ్యవస్థ ఈ ప్రాంతంలో ఇంత ఎక్కువగా ఉండటానికి గల కారణం ఏమి అని అనుకుంటున్నారు.**

నేను 30 సంవత్సరాల క్రితం దీన్ని ప్రారంభించినప్పుడు ఇక్కడ బాలకార్మిక వ్యవస్థ ఇంత తీవ్రంగా ఉండేది కాదు. బీహర్, బుందేల్‌ఖండ్ మరియు చుట్టుప్రక్కల ప్రదేశాల నుండి పెద్ద ఎత్తులో ఇక్కడకు వచ్చేవారు. బీహర్‌లోని 9 జిల్లాలు, సహర్సా, సుపోల్, దర్భాంగా, మధుబాణి, ఖగాడియా, కటిహర్, యతిహరి, పలమా మరియు రాంచి, కార్మికులకు మంచి అవకాశాలు ఉండే ప్రదేశాలు తివాచీ పరిశ్రమ 1980లలో ఇక్కడ బాగా విస్తరించనప్పుడు కార్మికులు ఇక్కడకు రావటం బాగా ఎక్కువ అయింది. 1978లో మా సంస్థ, బంధుయ ముక్తి మోర్చా, బాలకార్మిక వ్యవస్థను నిర్మూలించటకు నడుం బిగించింది. దురదృష్టవశాత్తు, ఇప్పుడు ఢిల్లీలో ఉన్నటువంటి కొన్ని సంస్థలు పిల్లలను బాలకార్మిక వ్యవస్థ నుంచి బయటకు వంపించిన కీర్తిని వాళ్ళు తీసుకుంటున్నారు.

■ **మీరు ఉద్యమాన్ని కావలసినంత స్థాయిలో తీసుకెళ్ళలేదేమి?**

లేదు మాది చాలా పెద్ద ఉద్యమం. నేను పాదయాత్రలను మారుమూల గ్రామాలకు తీసుకెళ్ళగలను. 1980లలో పరిస్థితి ఎంత దారుణంగా ఉండేది అంటే పిల్లలు రూ|| 4 /– లు రోజువారీ కూలీకి పనిచేస్తుండేవారు.

మేము చట్టప్రకారం మరియు సంఘంలో ఉన్నటువంటి కొంత మంది పెద్దవాళ్ళను కలిసి దాదాపు 72,000 మంది పిల్లలను విడుదల చేయటం జరిగింది. చాలామంది మా కమ్యూనిటీ పాఠశాలలో చదువుకొని తరువాత ఇంజనీర్ మరియు ఉన్నత విద్య అభ్యసించారు. అది నాకు చాలా గర్వంగా ఉంటుంది.

■ **కానీ బాలకార్మిక వ్యవస్థ ఇంకా ఉంది. గత 2 సంవత్సరాల నుంచి బాలకార్మిక వ్యవస్థ ఈ ప్రాంతానికి మళ్ళీ విస్తరించినట్టు ఉంది?**

పిల్లలు చాలా పెద్ద సంఖ్యలో వస్తున్నారు. కానీ వాళ్ళని దాచిపెట్టి మిర్జాపూర్ భదోహి ప్రాంతంలో కాకుండా వేరేచోట పనిచేయించుకుంటున్నారు. అటువంటి సందర్భాలలో వారు కనపడకుండా ఉంటున్నారు. చాలా సందర్భాలలో పరిశ్రమ అధినేతలు వాళ్ళను తమ సొంత పిల్లలు అని చెప్పేవారు 1986 బాల కార్మికుల చట్టం ప్రకారం తల్లిదండ్రులతో పనిచేసే వారు బాలకార్మికుల క్రిందకు రారు. అందుకనే మేము పాఠశాలకు వెళ్ళని పిల్లలు అందరిని బాలకార్మికుల క్రిందకు చేర్చాలని అంటాము. ఇది చెప్పటం సులువు కానీ చెయ్యటం కష్టం ఇక్కడ కాంట్రాక్టర్‌లు తివాచీ తయారుచేసే వాళ్ళతో పిల్లలను

గుంపులుగుంపులుగా తీసుకొస్తారు. మేము వారిని గట్టిగా అడిగినపుడు వాళ్ళ మా మీద తిరగబడతారు.

■ **మీరు ఏమి చెప్పదలచుకున్నారు?**

ఎప్పుడైతే ఒకరు అభివృద్ధి నుంచి ఉద్యమం వైపునకు వెళ్ళి భూమి లేనివారి కోసం భూమి పోరాటం, వెనుకబడిన వాళ్ళ కోసం బానిసత్వం వ్యతిరేక పోరాటాలు చేస్తారో వారు ఇతరులకు ఇబ్బందిగా మారుతారు. మీరు ఇక్కడ ఒకటి మర్చిపోకూడదు. మేము ఢిల్లీలో కూర్చొని ఇది చేయటం లేదు. భారతదేశంలోని ఒకానొక బాగా వెనుకబడిన ప్రాంతం నుండి ఇది చేస్తున్నాము. స్థానిక ప్రభుత్వాలు మాకు సహాయం చేయవు. దీనివలన ఏమి అవుతుంది. అంటే కొన్ని తప్పుడు కేసులలో మమ్మల్ని ఇరికిస్తారు. నేను ఒక్కడినే దీనికి బాధితుడిని కాదు. మెగాసెసె అవార్డు గ్రహీత రాజేంద్రసింగ్, గుజరాత్‌లోని రాజ్‌పురకు చెందిన హరివల్లభ్ పరేక్, చిత్రకూట్‌కు చెందిన గోపాల్‌భాయ్ మొదలైన వారు వారి ప్రాంతాలలో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మేము నేరస్థులము కాదు. కొన్ని చట్టాలు చేసి మేము చేస్తున్న పనులను ఇంకా ముందుకు తీసుకువెళ్ళేందుకు అనువైన వాతావరణం కల్పించాలి. కానీ, మా పనిని అడ్డుకునేవిగా ఉండకూడదు.

■ **ఎందుకని బాలకార్మికులు మరియు ఇతర కార్మికులు వేరే ప్రాంతాల నుంచి ఇంకా ఈ తివాచీ పరిశ్రమ వైపు వస్తున్నారు. ఈ ప్రాంత నేత కార్మికులకు ఇది ఇబ్బంది కాదా?**

ఈ ప్రశ్న గిరాకీ మరియు సరఫరాలకు సంబంధించినది. కొన్ని సంవత్సరాల క్రితం వరకు చేతితో వేసిన పర్షియన్ డిజైన్ వాటికి అంతర్జాతీయ మార్కెట్‌లో గిరాకీ ఎక్కువగా ఉండేది. కానీ ఇవి తయారు చేయటానికి చాలా ఖర్చు అవుతుంది. మరియు ప్రపంచ వ్యాప్తంగా ఆర్థిక వ్యవస్థ మందగించటం వలన తక్కువ ఖర్చు అయ్యేటటువంటి తివాచీలకు గిరాకీ పెరిగింది. అందువలన మిర్జాపూర్ భదోహి ప్రాంతంలో సాంప్రదాయంగా తివాచీలు చేసేవారు. నిరుద్యోగులుగా మారారు. అదే సమయంలో షాజహాన్‌పూర్ మరియు అమ్రహి ప్రాంతం వారు రోజంతా తివాచీలు తయారుచేస్తున్నారు. మా ప్రాంతంలో తివాచీ పరిశ్రమలో బాగా నేర్పరి అయినటువంటి వారు వారియొక్క పనిముట్లను అమ్ముకోవటం చూసి మేము చాలా బాధపడుతున్నాము. రాష్ట్ర ప్రభుత్వం ఇలాంటి వారిని ఆదుకోవటానికి ఏమి ఆలోచన చేయటం లేదు.

■ **మీరు రక్షించిన పిల్లలకు ఎటువంటి పునరావాస సౌకర్యాలు కలుగజేస్తున్నారు?**

రాష్ట్ర ప్రభుత్వం ఒక ప్యాకేజి తయారు చేయటం జరిగింది. ఇక్కడ స్థానిక ప్రభుత్వాలు ఇలాంటి పిల్లలను గుర్తించలేకపోవటం వలన వారి సమాచారం కోసం స్థానిక సంస్థల మీద ఆధారపడవలసి వస్తుంది.



మేము కమ్యూనిటీ కాటేజ్‌లను నడుపుతున్నాము. ఇక్కడ పిల్లలు వారి తల్లిదండ్రుల వద్దకు పంపేంత వరకు ఉండవచ్చు. తరచుగా వారి తల్లిదండ్రులు పిల్లలు తిరిగి వారి వద్దకు రాకూడదు అని అనుకుంటారు. లేక వారి చదువులకు ఖర్చు చేయదలచుకోరు.

■ **ఆడపిల్లలు కూడా ఎక్కువగా ఇందులో పనిచేస్తుంటారా?**

ఆడపిల్లలను కూడా ఎక్కువ సంఖ్యలో ఇక్కడకు తీసుకొస్తుంటారు. ఆడపిల్లలు బందులు తయారుచేయటం, ఉండలు చుట్టటం వంటి పనులు చేస్తుంటారు. ఈ పనులు తివాచీ నెయ్యటం క్రిందకు రావు. అందువలన బాలకార్మిక వ్యవస్థ చట్టాలు వీరికి వర్తించవు. కానీ మేము ఏమి అనుకుంటాం అంటే వీరిని కూడా ఆ చట్టంలోకి తీసుకురావాలి. ఎందుకంటే వీరిని చాలా గంటల తరబడి చాలా అనారోగ్యకరమైన పరిస్థితులలో పని చేయించుకుంటున్నారు.

■ **మీరు ఇంతకు ముందు చెప్పారు. మీరు రక్షించిన చాలా మంది పిల్లలు తరువాత చదుకుంటున్నారని.. కానీ బీహార్ మరియు జార్ఖండ్ తిరిగి వెళ్ళిపోతున్న పిల్లల సంగతి ఏమిటి? వారిని మీరు వేరే ఇతర మార్గాల నుండి ఎలా కాపాడుతారు?**

ఇది చాలా పెద్ద సమస్య. ప్రభుత్వం పిల్లలకు ఒక రిలీఫ్ ప్యాకేజీ ఇవ్వవలసి ఉంది. దీనిని జిల్లా అధికారులు వారి జిల్లాలలోని ఇతర ప్యాకేజిలతో సరిచూడవలసి ఉంటుంది. మేము పిల్లలకు ఇది అందుతుందో లేదో కనుక్కోవటం సాధ్యం కాదు. మేము ఏప్రిల్ 1999 నుండి మార్చి 2005 మధ్య విడుదలైనటువంటి పిల్లల పరిస్థితిని అధ్యయనం చేయదలచుకున్నాము. ఒకసారి మేము అన్ని విషయాలు కనుక్కున్న తరువాత అందులో మాకు ఏమన్నా తప్పులు కనబడితే మేము సుప్రీంకోర్టులో పిల్ వేయవచ్చు. లేక ఈ విషయాన్ని జాతీయ మానవహక్కుల చట్టం దగ్గరకు తీసుకెళ్తాము.

మేము మా ప్రాంతంలోని నేత కార్మికుల నిరుద్యోగ సమస్య గురించి చూడమని కార్మిక మంత్రిత్వశాఖను అభ్యర్థించాము. వారికి పని ఉండాలి. వారికి పనిలేనట్టయితే వారి పనితనాన్ని కోల్పోవలసి ఉంటుంది. దానిని తిరిగి ఎప్పటికీ తీసుకురాలేము. ❑

(ఔట్‌లుక్ సౌజన్యంతో..) (అనువాదం : చంద్ర ఇందుకూరి)

# జేపీ స్పీచ్



## పోలీసులకు స్వతంత్ర ప్రతిపత్తి : జేపీ

**హైదరాబాద్ :** దీర్ఘకాలికంగా పోలీస్ యంత్రాంగాన్ని బలపరిచే దిశగా ప్రభుత్వం ఆలోచించడం లేదని లోక్‌సత్తా సభ్యుడు డా॥ జయప్రకాష్ నారాయణ్ విమర్శించారు. రాష్ట్ర వ్యాప్తంగా వివిధ పోలీసు స్టేషన్లలో 4లక్షల పై చిలుకు క్రిమినల్ కేసులు పెండింగ్‌లో ఉన్నాయని, కోర్టులలో 1.30 లక్షల కేసులు ఉండగా, వాటిలో 40 శాతం మాత్రమే పరిష్కారం అయ్యాయని ఆయన తెలిపారు. నూటికి 38 కేసుల్లో మాత్రమే ముద్దాయిలకు శిక్షపడుతోందన్నారు. మన దేశంలో చాల వరకు కేసులు నమోదు జరగడం లేదని. దీనికి కారణం ఒక్కటేనని ఆయన వివరిస్తూ.. "పోలీస్ వ్యవస్థ అనేక ఒత్తిళ్ళు ఎదుర్కొనడం" వల్లే ఇలా జరుగుతోందన్నారు. రాష్ట్రంలో నేరాల అదుపుకోసం... స్వతంత్ర ప్రతిపత్తి గల పోలీస్ యంత్రాంగం ఉంటే నేరాలు అరికట్టవచ్చని, ప్రతి జిల్లాలో నేరపరిశోధన పరీక్షాకేంద్రం (ఫోరెన్సిక్ ల్యాబ్) ఏర్పాటు, స్వతంత్ర, సమర్ధవంతమైన ప్రాసిక్యూషన్, మండలాని కొక కోర్టు ఏర్పాటు చేయడం వంటి సూచనలను ప్రభుత్వానికి ఆయన చేశారు.

## పోలీసులు నిర్ధాక్షిణ్యంగా వ్యవహరించాలి

**హైదరాబాద్ :** హైదరాబాద్ పాతబస్తీలో జరుగుతున్న మతఘర్షణలను తక్షణం ఉక్కుపాదంతో అణచివేయాలని లోక్‌సత్తా పార్టీ అధ్యక్షుడు జయప్రకాష్ నారాయణ్ పోలీసులకు విజ్ఞప్తి చేశారు. నగరంలో విద్యార్థులు వివిధ పరీక్షలకు హాజరవుతున్నారని వారంతా మానసిక వత్తిడులకు లోనుకాకుండా శాంతియుత వాతావరణం నెలకొనేలా చర్యలు తీసుకోవాలని, మరోవైపు వేసవి తాపం, నీటిఎద్దడి, విద్యుత్తు కోతలతో సతమతమవుతూ రోజువారీ వేతనాలతో జీవించే పేదలను ఈ ఉద్రిక్త పరిస్థితులు మరింత కల్లోలానికి గురిచేస్తాయి కాబట్టి తాజా పరిస్థితుల తీవ్రతను గుర్తించి పోలీసులు నిష్పక్షపాతంగా వ్యవహరించాలని ఆయన కోరారు.

పోలీసులకు రాజకీయ వర్గాల నుంచి సంకేతాలు స్పష్టంగా వెళితే... వారు స్వేచ్ఛగా పని చేయగలుగుతారు. రెండు వర్గాల వారి ఆలోచనల్లో చాలా మార్పులొచ్చాయి. తమ పిల్లలు బాగా చదువుకోవాలని, స్థిరపడాలన్న ఆలోచనలో అందరూ ఉన్నారు. ఎవరూ గొడవలకు సుముఖంగా లేరన్న విషయాన్ని గుర్తించాలి. కొంతమంది పనిగట్టుకుని గొడవలకు ఆజ్యం పోస్తున్నారు. ఈ సున్నిత సమయంలో ఒకరిపై ఒకరు విమర్శలకు దిగకుండా సమన్వయంతో వ్యవహరించాలని ఆయన కోరారు. శాంతియుత వాతావరణం నెలకొనడానికి అందరూ సహకరించాలన్నారు. ఆయన ప్రభుత్వానికి, పోలీసు అధికారులకు విజ్ఞప్తి చేశారు.

## రైతుకు సమాచార వ్యవస్థను అందుబాటులో ఉంచాలి : జేపీ

రైతులకు గిట్టుబాటు ధర, వినియోగదారులకు తక్కువ ధరలకు వస్తువులు అందడం అనేది ఏకకాలంలో జరిగే ప్రక్రియగా ఉండాలని లోక్‌సత్తా నేత జయప్రకాష్ నారాయణ్ చెప్పారు. రాష్ట్రంలో 2.04 కోట్ల తెల్లకార్డులు ఉన్నాయన్నారు. కేంద్రం ఇవ్వనున్న గుర్తింపు కార్డులు ఉన్నాయన్నారు. కేంద్రం ఇవ్వనున్న గుర్తింపు కార్డులను (యూనిక్ ఐడీ కార్డులు) – ఉపాధిహామీ పథకం కార్డులు – రేషన్ కార్డులకు తీసిన ఐరిష్‌లను సమన్వయం చేస్తే అర్హులైన పేదలకు న్యాయం జరుగుతుందని వివరించారు. ఉత్పత్తి మార్కెట్లో, పోటీని పెంచి స్వేచ్ఛా వాణిజ్యం తీసుకువస్తే ధరలు తగ్గుముఖం పడతాయని సూచించారు. తాను తినే భోజనంలో 90% రాగి, జొన్న, ముతక బియ్యం తీసుకుంటున్నానని చెప్పారు. పంట వేసే ముందుగానే ఆ ఏడాది ఏ పంట ఎంత విస్తీర్ణంలో వేస్తున్నారో తెలుసుకునే సమాచార వ్యవస్థను ప్రభుత్వం రైతులకు అందుబాటులో ఉంచాలన్నారు. దీనికి రూ॥50–60 కోట్లు పెడితే సరిపోతుందని చెప్పారు.

## పరిశ్రమలకు కోతా? : జేపీ

రాష్ట్రంలో పరిశ్రమలకు వారానికి మూడు రోజుల కరెంట్ కోత విధించడమా? ఎంత సిగ్గుచేటు అంటూ లోక్‌సత్తా అధినేత జయప్రకాష్ నారాయణ ప్రభుత్వంపై మండిపడ్డారు. 'వ్యవసాయానికి ఉచిత విద్యుత్ పేరుతో భూగర్భ జలాలను ఎండగట్టి, పరిశ్రమలకు కోతపేరుతో పట్టణాలను నాశనం చేసి పాలకులు చివరకు స్మశానాలను ఏలుతారా? అని ప్రశ్నించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై తాము చాలా రోజుల నుంచీ చెబుతున్న విషయాలనే ప్రణాళికా సంఘం ఇప్పుడు ప్రస్తావించి విమర్శించిందని అన్నారు. పథకాలపై ఓట్ల కోసం పార్టీలు 'సంక్షేమం' అనే మాటకే వికృత అర్థం చెబుతూ ప్రజలను బిచ్చగాళ్లుగా మారుస్తున్నాయని దుయ్యబట్టారు. ❑

# లోక్‌సత్తా పార్టీ జిల్లాల సమాచారం

## రైతులను ఆదుకోండి - జెట్టి రవికుమార్, లోక్‌సత్తా

**వరంగల్ జిల్లా, హన్మకొండ**: ఎకరాకు లక్షా 40వేల రూపాయలకు పైగా రావలసిన నష్ట పరిహారాన్ని కేవలం ఎడేనిమిది వేల రూపాయలు చెల్లించడం ద్వారానే సరిపెట్టి దాదాపు రూ. 4 కోట్లను అప్పనంగా భోంచేసారు. తమకు ముడుపులు ముట్టడంతో రాజకీయ పార్టీల నాయకులు, అధికారులు కూడా పట్టించుకోవడం లేదు. భూమి పోయి, నష్ట పరిహారం రాక ఆ దళిత రైతులు గోడు గోడున విలపిస్తున్నారు. పర్వతగిరి మండలంలోని పెద్దచెరువు కింద భూములు కోల్పోయిన నిరుపేద రైతుల కన్నీటి గాథ ఇది. పర్వతగిరి మండలం పరిధిలోని పది గ్రామాల ప్రజలకు తాగునీటి సౌకర్యాలను కల్పించేందుకు పెద్దచెరువును వేసవి జలాశయంగా చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఇందుకోసం 1995లో రూ॥9 కోట్లను మంజూరు చేసారు. రిజర్వాయర్ నిర్మాణానికి సర్వే చేశారు. ఈ చెరువు కింద ఉన్న దాదాపు 400 ఎకరాల భూమి ముంపునకు గురయ్యే పరిస్థితి ఏర్పడింది. తాగునీటి కోసం రిజర్వాయర్ నిర్మిస్తున్నందు వల్ల రైతులు కూడా తమ భూములను ఇవ్వడానికి ముందుకు వచ్చారు. ఆ విధంగా దాదాపు రెండు వందల మంది రైతులు తమ భూములను కోల్పోయారు. అసలు కథ మొదలైంది. అక్రమాలకు తెర లేచింది. ఇదే అవకాశంగా తీసుకొని గ్రామంలో రాజకీయ పలుకుబడి కలిగిన కొందరు నాయకులు మధ్య దళారీలుగా అవతారం ఎత్తారు. ఆరు నెలల క్రితం మరో కోటి 7లక్షల రూపాయలు విడులయ్యాయి. భూములు కోల్పోయిన రైతులకు నష్టపరిహారంగా ప్రభుత్వం ఎకరానికి రూ॥లక్షా 20 వేల చొప్పున నిర్ణయించింది. ఆ మేరకు డబ్బును చెల్లించింది. ఈ డబ్బు రైతులకు నేరుగా అందకుండా మధ్యలోనే దళారీలు హస్తగతం చేసుకున్నారు. ఎకరాకు రూ॥6 నుంచి 8వేల వరకే చెల్లించారు. ఇదేమిటంటే ప్రభుత్వం అంతే ఇచ్చిందనీ ఒకసారి, మరికొంత డబ్బును తర్వాత ఇస్తామని మరోసారి చెప్పి మభ్యపెట్టారు. పెద్దచెరువు కింద భూములు కోల్పోయిన రైతులకు మంజూరు అయిన నష్టపరిహారం చెల్లించడంలో మధ్య దళారీలు నిలువునా ముంచారు. వారి అమాయకత్వాన్ని ఆసరా చేసుకొని అన్యాయం చేశారు. ప్రభుత్వం చెల్లించిన నష్టపరిహారంలో పదోవంతు కూడా వారికి ఇవ్వకుండా సొమ్మంతా అప్పన్నంగా కాజేశారు. ఈ మొత్తం వ్యవహారంపై విచారణ జరిపి దళిత రైతులకు న్యాయం చేయాల్సిన అవసరం ఉంది.

## యువతను ప్రభావితం చేసే వ్యక్తి జేపీ

**విజయనగరం (రూరల్)** దేశరాజకీయాల మార్పు కోసం ఉన్నత స్థానంలో ఉన్న అధికారాన్ని వదులుకొని ప్రజా సంక్షేమం కోసం పనిచేస్తున్న జయప్రకాష్ నారాయణ్‌ను యువత ఆదర్శంగా తీసుకోవాలని లోక్‌సత్తా పార్టీ యువసత్తా రాష్ట్ర ప్రతినిధి పంచాది రాంబాబు అన్నారు. బుధవారం జిల్లా పార్టీ కార్యాలయంలో జరిగిన యువసత్తా కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ రాజకీయాలను ప్రభావితం చేయగల శక్తి యువతకు మాత్రమే ఉందని ప్రభుత్వం పథకాలలో జరుగుతున్న అవినీతిని ఆరికట్టేందుకు యువత నడుం బిగించాలని ఆయన కోరారు. పార్టీ జిల్లా అధ్యక్షులు బీశెట్టి బాబ్జీ మాట్లాడుతూ జిల్లాలో 60వేల మందికి పైగా యువత ఉపాధి కోసం ఉపాధి కార్యాలయాల్లో పేర్లు నమోదు చేసుకున్నారని, వారికి ఎటువంటి ఉపాధి లేక ఎదురుచూస్తున్నారన్నారు. యువత కదిలి లోక్‌సత్తా పార్టీలో నాయకత్వం తీసుకోవాలని గ్రామస్థాయి నుంచి ప్రతి సమస్యపై యువత పోరాటం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. అనంతరం పార్టీ కార్యాలయంలో యువసత్తా నూతన కార్యవర్గం ఎంపిక జరిగింది. యువసత్తా జిల్లా అధ్యక్షుడిగా పాండ్రంకి వెంకటరమణ. కార్యదర్శిగా కె. దయానంద్, ఉపాధ్యక్షులుగా ఎం.లక్ష్మి నారాయణ, దాలినాయుడు సహయ కార్యదర్శిగా పి. నాగరాజు, కోశాధికారిగా పికెవిఎస్ఎస్ వర్మ, సభ్యులుగా కె. గంగరాజు, మృత్యంజయరావు, హరిచంద్ర, అప్పలనాయుడు, కె.సూరిబాబులు ఎన్నికయ్యారు.



## పతంజలి పేరిట గ్రంథాలయాన్ని ఏర్పాటు చేయాలి

**విజయనగరం జిల్లా, జామి** : ప్రముఖ రచయిత కె.ఎన్.వై.పతంజలి పేరిట జిల్లాలో శాఖా గ్రంథాలయాన్ని

ప్రభుత్వం ఏర్పాటు చేయాలని లోక్‌సత్తా పార్టీ జిల్లా అధ్యక్షుడు బీశెట్టి బాబ్జి కోరారు. మండల కేంద్రంలో గురువారం విలేకరులతో ఆయన మాట్లాడారు. తనదైన శైలితో జర్నలిస్టుగా, రచయితగా రాష్ట్ర స్థాయిలో ఆయన గుర్తింపు పొందారన్నారు. ఖాకీవనం, వీరబొబ్బిలి, గోపాత్రుడు, పిలకతిరుగుడు పువ్వు వంటి రచనలు ఎంతో ప్రాచుర్యాన్ని పొందాయన్నారు. జామి మండలానికి చెందిన పతంజలి భౌతికంగా లేకపోయినప్పటికీ ఆయన కలం నుంచి జాలు వారిన రచనలు, నవలలు, కథల్లో పాత్రలు మన చుట్టూ ఉన్నాయన్నారు.

## సహచట్టం అమలులో మున్సిపల్ నిర్లక్ష్యం

**సంగారెడ్డి టౌన్ :** సమాచార హక్కు చట్టం ప్రజల చేతిలో వజ్రాయుధంలాంటిది. ఈ చట్టాన్ని ఉపయోగించి అవసరమైన సమాచారాన్ని నామమాత్రపు రుసుంతో నిర్ణీత సమయంలో పొందవచ్చు. అధికారుల నిర్లక్ష్యం వల్ల చట్టం అమలుకు నోచుకోవడం లేదు. ప్రజలనుండి వసూలు చేసిన పన్నులతో చేపడుతున్న పనులు. నిధుల వ్యయం తదితర సమాచారం ప్రజలకు అందటం లేదు. నిధుల వివరాలు గుట్టుగా ఉంచుతున్నారు. జిల్లా కేంద్రమైన సంగారెడ్డి, జహీరాబాద్ మున్సిపాలిటీలలో సమాచార హక్కు చట్టం అమలుకు నోచడం లేదు. దరఖాస్తుచేసి నెలలు గడుస్తున్నా దరఖాస్తుదారులకు సమాచారం ఇవ్వక సమాచార చట్టం అమలులో నిర్లక్ష్యం వహిస్తున్న అధికారులపై చర్యలు తీసుకోవాలని లోక్‌సత్తా యువజన విభాగం అధ్యక్షుడు శ్రీధర్ డిమాండ్ చేశారు. సమాచారం కోసం వస్తున్న దరఖాస్తులే తక్కువ, వాటికి కూడా అధికారుల నుంచి స్పందన కొరవడుతోందని ఆరోపించారు. సమాచార హక్కు చట్టంపై ప్రజలను చైతన్యం చేసే కార్యక్రమాలు చేపడతామన్నారు.

## ఉపాధి హామీలో రాజకీయ చొరబాట్లు సబబేనా...?

**సంగారెడ్డి :**ఉపాధి హామీ పథకంలో ప్రజాప్రతినిధులు, రాజకీయ నాయకుల జోక్యం ఉండరాదు. ఈ పథకం మంచిది. ఇలాంటి పథకం భ్రష్టు పట్టకుండా చూడాలి. పేద కూలీలకు ఉపాధి కలిగించే ఈ పథకం పక్కదారి పట్టకుండా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది అని యువసత్తా జిల్లా అధ్యక్షుడు ఎం.శ్రీధర్ సూచించారు.

## చలివేంద్రం ప్రారంభం

**విజయనగరం (కలెక్టరేట్) :** స్థానిక ఆర్.అండ్ బి అతిథి గృహం వద్ద గవర్నమెంటు హైర్ వెహికల్స్ ఓనర్స్ అండ్ డ్రైవర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ప్రారంభించి అవకాశం ఉన్నప్పుడల్లా ప్రజలకు సేవచేస్తూ సమాజానికి ఉపయోగపడాలని విజయనగరం రెవెన్యూ డివిజన్ అధికారి ఢిల్లీరావు అన్నారు. వేసవి ప్రారంభంలో ఎండలు భయానికి గురిచేస్తున్నాయని ఈ క్రమంలో రాబోయే రోజుల్లో మరింత ఎండవేడిమి ఉండవచ్చన్నారు. పట్టణంలో ఇతర ప్రాంతాల్లో కూడా ఇటువంటి చలివేంద్రాలు ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షుడు బీశెట్టి బాబ్జీ, ఉపాధ్యక్షుడు చిరంజీవి, కార్యదర్శి ఎ.రమేష్, సహాయ కార్యదర్శి జి. లక్ష్మణరావు, సి.హెచ్.చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారానికి పౌర సహాయ కేంద్రాన్ని సంప్రదించండి

**హైదరాబాద్ జిల్లా, గడ్డి అన్నారం :** సరూర్‌నగర్ డివిజన్, మండల పరిధిలోని ప్రజలు తమ సమస్యలను తామే పరిష్కరించుకునేందుకు కావాల్సిన సూచనలు, సలహాలు సరూర్‌నగర్ పౌర సహాయ కేంద్రం (సీహెచ్‌సి) నుంచి పొందవచ్చని సీహెచ్‌సి కమిటీ సభ్యులు శ్రీనివాస్‌రావు, అజీజ్, ప్రదీప్, కిశోర్, కిరణ్‌లు తెలిపారు. శనివారం సీహెచ్‌సీ సభ్యుల అధ్వర్యంలో సరూర్‌నగర్ సీహెచ్‌సీ నుంచి చైతన్యపురి వరకు (రాష్ట్ర అల్లోపతిక్ ప్రైవేటు మెడికల్ కేర్ ఎస్టాబ్లిష్‌మెంట్స్ (రిజిస్ట్రేషన్ అండ్ రెగ్యులేషన్) నింబంధనలు 2007) నర్సింగ్‌హోంలు, క్లినిక్‌లు, డయాగ్నస్టిక్ సెంటర్‌లలో ప్రతి ఒక్కరికి అర్ధమయ్యే రీతిలో అధికార భాష తెలుగులో ధరల పట్టిక ఏర్పాటు చేయాలని, ఎపీఏపీఎంసీఈ రిజిస్ట్రేషన్ సర్టిఫికేట్లు రోగులకు కనపడేలా రిసెప్షన్‌లో పెట్టాలన్న నియమాలపై సర్వే చేశారు. ఈ సందర్భంగా 23 సంస్థలలో తెలుగులో ధరల పట్టిక బోర్డులు, రిజిస్ట్రేషన్ సర్టిఫికేట్‌లు ఉన్నాయా, లేదా? అన్న సర్వే జరిపారు. ఈ నియమాల వలన రోగులు తమ అర్థిక పరిమితులకు తగ్గ ఆసుపత్రికి వెళ్లే వీలుంటుందన్నారు. నియమాలను ఖచ్చితంగా అమలు చేయాల్సిన జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని ఆరోపించారు. దీని మూలంగా పేద, మధ్య తరగతి వారికి వైద్యం అందని ద్రాక్షగా మారిందన్నారు.

## ధరల అదుపులో ప్రభుత్వ విఫలం : లోక్‌సత్తా

**నల్గొండ:** రోజు రోజుకు ఆకాశాన్నంటుతున్న ధరలను నియంత్రించటంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఘోరంగా విఫలమయ్యాయని నల్లగొండ జిల్లా సర్వసభ్య సమావేశంలో లోక్‌సత్తా రాష్ట్ర కార్యదర్శి భాస్కర్‌రావు ఆరోపించారు. ధరల పరుగులు, కరువు కాటకాలతో ప్రజలు ఇబ్బందులు పడుతుంటే ప్రభుత్వం మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు కూర్చుందన్నారు. ఎన్నికల ముందు ప్రజలకిచ్చిన హామీలను నిలబెట్టుకోవాలన్నారు. సమావేశానంతరం జిల్లా మహిళా అధ్యక్షురాలిగా అంతటి జ్యోతిని, ప్రధాన కార్యదర్శిగా రేణుక, ఉపాధ్యక్షురాలిగా నోగూరి సంధ్య, సహాయ కార్యదర్శిగా దుబ్బాక వనజను నియమించారు. సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి విజయేందర్‌రెడ్డి, జిల్లా అధ్యక్షుడు మారుపల్లి శ్రీనివాస్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి కర్పూరం రాజేందర్, కార్యదర్శి వంటెపాక యాదగిరి, సుతారపు కృష్ణయ్య, మద్ది వెంకటేశ్వర్లు, ఎ.లక్ష్మణ్, శ్రీనివాస్, కమలమ్మ తదితరులు పాల్గొన్నారు. ❑



# గోపాల కృష్ణ గోఖలే

మే 9,1866 - ఫిబ్రవరి 19, 1915

విద్యాహక్కు భారత బాలలకు కల్పించాలని
వందేళ్ళ క్రితమే ఇంపీరియల్ లెజిస్లేటివ్ కౌన్సిల్‌లో వాదించిన
గోపాలకృష్ణ గోఖలే
చదువులమ్మ ముద్దుబిడ్డ, భరతమాత కన్నబిడ్డ,
రణడే గురుదేవుని అనుంగుశిష్యుడు, గాంధీ, జిన్నాల రాజకీయ గురువు
అలనాటి తిలక్ "మరాఠా" పత్రికలో రచనల ద్వారా
ప్రజల్లో అణగి వున్న దేశభక్తిని మేల్కొల్పిన ధీరుడు
క్రమబద్ధమైన సంస్కరణల అమలే స్వరాజ్యసాధనకు మెట్లుగా
నమ్మిన అతులిత దేశభక్తుడు
విద్యాభారతమే స్వతంత్రభారతంగా రూపుదిద్దుకుంటుందని నమ్మిన మేధోశాలి
ఇటువంటి దేశభక్తులు ధారబోసిన జీవితాలు
తెచ్చిన స్వరాజ్యంలో నిరక్ష్యరాస్యత నిలువెల్లా తాండవిస్తోంది

## రండి

విద్యాదీపాల్ని వెలిగిద్దాం... నిరక్షరాస్యతను నిర్మూలిద్దాం
చదువులమ్మ నిండుగా నవ్వే
రెండో గణతంత్ర భారతం వైపు అడుగులు వేద్దాం

అందుకే....

మనచేత.... మనకోసం...

లోకసత్తా పార్టీ

RNI.Ref. No. Nil-1/10/2009, Verification Date: 27/11/2009



వసతుల కొరత
బోధనలో తేడా
తల్లిదండ్రుల అశ్రద్ధ
ప్రత్యేక శిక్షణ లేదు

మంచి వసతులు
ఉత్తమ బోధన
తల్లిదండ్రుల శ్రద్ధ
ప్రైవేటు ట్యూషన్లు



పట్టణ నగర పేదల పిల్లలు - గ్రామాల పిల్లలు

సంపన్నుల పిల్లలు

# ఈ తేడాలున్నా.... పోటీ పడేలా చెయ్యొచ్చు

## పట్టణ, నగరాలలో పేదల పిల్లలు, గ్రామాలలో చదివిన పిల్లలు

| పోటీపరీక్షలలో... | | | |
|---|---|---|---|
| పేర్లు | 1000కి వచ్చిన మార్కులు | 10శాతం బోనస్ మార్కులు | మొత్తం మార్కులు |
| రమేష్ | 870 | 87 | 957 |
| సరస్వతి | 880 | 88 | 968 |
| వెంకట్రావు | 890 | 89 | 979 |
| లక్ష్మి | 900 | 90 | 990 |

**పట్టణ, నగర పేదల పిల్లలకు**
**గ్రామాల పిల్లలకు**
**పోటీ పరీక్షలలో**
**10 శాతం**
**బోనస్ మార్కులు**

## సంపన్నుల పిల్లలు

| పోటీపరీక్షలలో... | | | |
|---|---|---|---|
| పేర్లు | 1000కి వచ్చిన మార్కులు | బోనస్ మార్కులు వుండవు | మొత్తం మార్కులు |
| స్నేహ | 995 | 0 | 995 |
| శృతి | 989 | 0 | 989 |
| అభిషేక్ | 975 | 0 | 975 |
| రాకేష్ | 970 | 0 | 970 |

# రిజర్వేషన్లలోను, రిజర్వేషన్ల బయట, పేదలకు పోటీ పడే అవకాశం

Edited, Printed & Published at Hyderabad by Dr. Jayaprakash Narayan, for and on behalf of Foundation for Democratic Reforms, Flat No. B. 504, Pasha Court, Somajiguda, Hyderabad - 500 0082, and printed at Kala Jyohti Pvt., Ltd., 1-1-60/5, RTC"X" Roads, Hyderabad